www.jagritiweekly.com
సంపుటి : 77 సంచిక : 49 పుటలు : 52

జాగృతి

కలి 5127-శ్రీ విశ్వావసు ఆశ్వీయుజ శుద్ధ సప్తమి
29 సెప్టెంబర్ -05 అక్టోబర్ 2025
వెల : ₹20/-

జాతికి జీఎస్‌టీ ఉత్సవ్!

జన్-జడ్ చేతిలో గేమింగ్ యాప్ నేపాల్..!

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

జాగృత 'సంఘ శతాబ్ది'

- ఆత్మ విస్మృతి అంటే ఏమిటి?
- ఒక జాతి ఉనికిని ప్రకటించే అన్ని అంశాలను గాలికి వదిలిపెట్టడం.
- ఆత్మగౌరవాన్ని పూచిక పుల్లలా పరిగణించడం.
- ఆ జాతి జ్ఞానసంపదను కొల్లగొట్టి, అట్టలు మార్చి మళ్లీ తీసుకొచ్చి అంటగడుతుంటే మహా ప్రసాదంలా తీసుకోవడం.
- ఆ జ్ఞానం నీ పూర్వికులదే అని ప్రపంచం గుర్తు చేసినా, రుజువులు చూపించినా నమ్మకపోవడం.
- తప్పని స్థితిలో ఏదో విదేశీ సంస్థ ముద్ర వేస్తే, ఇది మాది అని అప్పుడు ఆ జ్ఞానం వెంటపడడం. ఆఖరికి ఆ జాతి స్వాతంత్ర్య సాధనకు కూడా పరదేశీ సిద్ధాంతాలను ఎరువు తెచ్చుకోవడం.
- ఏదీ ఆ జాతి?
- మన భారతజాతే!
- ఇలాంటి దుస్థితి నుంచి బయటపడవేయడానికి మహా సాంస్కృతిక ఉద్యమాన్ని, పునరుజ్జీవనోద్యమాన్ని నిర్మించిన సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్.
- ఇది ఆ మహా సంస్థ శతాబ్ది.
- ఆ వందేళ్ల ప్రయాణం ఎలా సాగిందో అక్షరరూపంలో మీ ముందుకు తెస్తుంది ఈ దీపావళి ప్రత్యేక సంచిక.

సంచిక తేదీ : అక్టోబర్ 20, 2025

త్వరపడండి!

అదనపు కాపీల కోసం పాఠకులు, ఏజెంట్లు అక్టోబర్ 06లోగా జాగృతి కార్యాలయానికి 9959997013 నంబరుకు ఫోన్ చేసి లేదా వాట్సప్‌లో సంప్రదించవచ్చు.

పేజీలు: 300
వెల: 200/-

- ➡ 25 నుంచి 50 కాపీలు ఆర్డరు చేసిన వారికి 30 శాతం
- ➡ 51 నుంచి 99 కాపీలు ఆర్డరు పెట్టుకున్న వారికి 35 శాతం
- ➡ 100, ఆ పైన కాపీలకు 40 శాతం డిస్కౌంట్ లభిస్తుంది.
- పార్శిల్ ఖర్చులు అదనం

jagritiweekly.com | facebook.com Jagriti Telugu Weekly | youtube.com/@Jagrititv | 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ
తెలంగాణ ఆడబిడ్డలందరికీ
బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు
దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ
హిందూ బంధువులందరికీ..
దసరా శుభాకాంక్షలు...
అర్వింద్ ధర్మపురి
(పార్లమెంట్ సభ్యులు, నిజామాబాద్)

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - **9959991304**

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 **సంవత్సర చందా రూ.850**

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

ఈ తరం భారతీయులకి విశ్వావసు విజయదశమి ఓ అపురూప జ్ఞాపకం. మిగిలిన మన జీవితకాలాన్ని మాత్రమే కాదు, జాతి భవిష్యత్తును సైతం ప్రభావితం చేయగల చారిత్రక సందర్భం కూడా. విజయం అంటే హిందువుల దృష్టిలో ఏమిటో, అందులోని సానుకూల దృక్పథాన్ని వారు ఏ విధంగా దర్శిస్తారో చెబుతుంది ఈ పండుగ. ఇంత తాత్త్వికత కలిగిన విజయదశమి అనే పండుగను ఏటా జరుపుకునే భారతజాతి వేయేళ్లు అపజయం అనే తిమిరంతో రాజీపడి, దానికే అలవాటు పడి జీవించడమే చరిత్రలో పెద్ద వైచిత్రి. పెను విషాదం. అది గుర్తించేటట్టు చేసిన సంస్థ, తిమిరంతో సమరం చేయడం నేర్పి, విజయం సాధించేటట్టు చేసిన సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్). ఆ మహోన్నత సంస్థ శతాబ్ది పండుగను ఈ విజయదశమి తనతో తెచ్చింది. అందుకే ఈ విజయదశమి సాధారణ పండుగ కాదు. జాతిని రోమాంచితం చేసే, ప్రతి భారతీయుడి గుండెను జ్వలింపచేసే సందర్భం.

విజయదశమి కావచ్చు, మరొక హిందూ పండుగ కావచ్చు. చెడు మీద మంచి సాధించిన విజయాన్ని సూచిస్తాయి. కానీ చెడు ప్రభావం ఎంతవరకు తగ్గింది? భారతీయ సమాజం మొత్తంగా చరిత్ర నుంచి ఏం నేర్చుకున్నది? ఈ ప్రశ్నల ఆధారంగానే ఆత్మవిస్మృతి నుంచి భారతీయుడిని విముక్తం చేసే గొప్ప ప్రయత్నం చేపట్టిన ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్. సంఘసేవ, దేశం పట్ల అచంచలమైన భక్తి ఆ సంస్థకు అనితర సాధ్యమైన స్థానాన్ని సంతరించిపెట్టాయి. ఇది కొన్ని లక్షల మంది త్యాగం, కొన్ని కోట్ల మంది మరొకసారి ఐక్యతా మంత్రాన్ని నమ్మిన ఫలితం.

పశుత్వంపై మానవత్వం, అసురత్వంపై దైవత్వం, చెడు మీద మంచి సాధించిన విజయ సందేశమే విజయదశమి. ప్రతియుగంలో ప్రత్యేకతను సంతరించుకున్న పుణ్యదినం. ఆధునిక భారతదేశంలో హిందూధర్మ పరిరక్షణ కోసం, జాతిని జాగృత పరచేందుకు సరిగ్గా నూరేళ్ల క్రితం విజయదశమి నాడు ఆవిర్భవించిన ఆర్ఎస్ఎస్ శాఖోపశాఖలుగా పరిఢవిల్లుతూ లక్ష్యసాధనలో అప్రతిహతంగా సాగుతోంది. హిందూ సమాజ పునరుజ్జీవానికి, హిందూధర్మ పరిరక్షణకు మూలస్కంధంగా నిలిచింది. శ్రీమహాకాళి స్వస్వరూపంగా అహరహం కృషిచేస్తోంది. ఆ ప్రస్థానంలో సమాజంతో కలిసి ఎన్నో విజయాలు లిఖించుకొంది. 'అయోధ్య' భవ్యమందిరం నిర్మాణం మూడేళ్ల క్రితం సాకారం కావడం అందుకు తిరుగులేని నిదర్శనం.

మరోవంక వర్తమాన సమాజంలోనూ 'మానవ' అసురగణం పేట్రేగి పోతోంది. సృష్టిలోని దానవత్వమంతా తమలోనే మూర్తీభవింప చేసుకొన్నట్లు మహిషుని వారసులు పుట్టుకొస్తున్నారు. వారిలోని రాక్షస లక్షణాలు సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతాయి, చూపుతున్నాయి. విధాన నిర్ణేతలు భారీ అవినీతి ఆరోపణల ఊబిలో కూరుకు

శాలివాహన 1947 శ్రీ విశ్వావసు ఆశ్వీయుజ శుద్ధ సప్తమి

లోపలి పేజీలలో...

8లో

ముఖపత్ర కథనం

జాతికి జీఎస్టీ ఉత్సవ్!

మార్పిజం-శ్రీరామరాజ్యం-5 - 18
గణపతిదేవుడు - (ధారావాహిక నవల) - 20
మణిపూర్ దశ, దిశ మారబోతున్నాయా? (జాతీయం) - 24
కశ్మీర్ మహాయోగిని లల్లేశ్వరీమాత (ప్రత్యేక వ్యాసం) - 26
విజయోస్తు దసరా.... (ప్రత్యేక వ్యాసం) - 27
జయజయ స్త్రీశక్తి (మహిళ) - 28
ఫకీర్ మోహన్ సేనాపతి - గురజాడ.. (గళమెత్తిన గతం) - 30
అంపశయ్యపై మావోయిజం..! (వేదిక) - 32
భారత ప్రపంచ కప్ కల నెరవేరేనా? (క్రీడ) - 35
కులగణన పేరుతో మత మార్పిడులకు ప్రోత్సాహం - 36

జాగృతి

సంపాదకీయం

పోతున్నారు. కటకటాల వెనుక నుంచే ఏలాలనుకుంటున్నారు. వాక్ స్వాతంత్ర్యం దుర్వినియోగం తారస్థాయిలో ఉంది. వ్యక్తిగత జీవితాల్లోకి జొరబడి, ముఖ్యంగా రాజకీయంగా ఏ మాత్రం ప్రమేయం లేనివారిని కించపరచిన రచ్చకీడ్చడం హక్కుగా చలామణి అవుతోంది. అలాంటి వారి దృష్టిలో దేశ ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులైనా, వీధి బిచ్చగాడైనా ఒక్కటే. చట్టసభల్లో అభ్యంతకర వ్యాఖ్యలు, చేష్టలు విస్తుగొలిపే పరిణామాలు.

మనిషి ఒకవంక భూమ్యాకాశాలను ఏకం చేసేలా అనన్య విజయాలు సాధిస్తున్నా, మరోపక్క అనుచిత చర్యలు నిరాటంకంగా సాగుతూనే ఉన్నాయి.

పునరంకితమవుదాం!

ప్రకృతి వనరులను చెరబడుతున్నాడు. చెరువులు మాయమవుతున్నాయి. ఫలితంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోంది. కాలుష్యం కాటేస్తోంది. స్వయం కృతాపరాధాలు, మానవ తప్పిదాలతో నగరాలు, పుణ్యక్షేత్రాలూ చిన్నపాటి వానకే నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిలో తానూ ఒక భాగమని, శరీరంలోని ఒక అవయవానికి కలిగే హాని ప్రభావం ఇతర ఈ అవయవాల మీద పడుతుందనే స్పృహ కోల్పోతున్నాడు. కన్నవారే కాదు, వావివరుసలు పట్టడంలేదు. శిక్షల నుంచి తప్పించుకునేందుకు చట్టాలలోని లొసుగులు, లోపాలు, వెసులుబాట్లు చుట్టాలవుతున్నాయి. కరోనా మహమ్మారి లోకాన్ని మోకాళ్లపై కూర్చోపెట్టినా,ప్రకృతి వైపరీత్యాలు అతలాకుతలం చేస్తున్నా మనిషి తీరు మారడం లేదు.

ఒకనాడు జాతీయ జీవనంలో శ్రద్ధా కేంద్రాలుగా విలసిల్లిన గుడి,బడి భజన మండపాలు, ప్రార్థనా మందిరాల లక్ష్యం దెబ్బతింటోది. అవి వ్యాపార వనరులై విలువలు కరిగి పోతున్నాయి. నాగరికత పేరుతో ఆహార విహారాదుల్లో ఎంతో మార్పు. వృద్ధాశ్రమాల ఉనికి పెరిగిపోతోంది. 'జననీ జన్మభూమిశ్చ....' అనే శ్రీరామ ప్రబోధం మసకబారుతోంది. స్వదేశీయులుగా చెప్పుకుంటున్న వారే విదేశీగడ్డపై మాతృభూమిని, భారతమాతను చులకన చేస్తున్నారు. ఏ కొద్ది శాతమో ఉన్న దైవీయ గుణసంపన్నులు, సాధుజీవులు కూడా దానవ గుంపుల మధ్య సహజీవనం చేయవలసిన దుస్థితి.

పంచభూతాలు, చెట్లు, పశుపక్ష్యాదుల్లోనూ దైవత్వాన్ని దర్శించడం హిందూ జీవన విధానం. సృష్టి (ప్రకృతి) నుంచి ఏదైనా ప్రతిఫలం పొందినప్పుడు కృతజ్ఞతగా పూజలు నిర్వహించడం మన మౌలిక దృష్టికోణం. ప్రకృతి అస్తిత్వమే ప్రశ్నార్థక మవుతున్న వేళ పూజాదికాలకు ఆస్కారం ఎక్కడ? సమాజాన్ని నిలబెట్టేది ధర్మం. దానికి హాని ప్రయత్నాలూ సత్యం. పరులకు హాని కలిగించ యినా పబ్బం గడుపుకోవాలనుకోవడం పాపకార్యమనే హితవు మసకబారింది. తమ రాజ్యాన్ని తాను ఏలుకోవాలనే స్పృహ మొద్దుబారి సర్వం సహా చక్రవర్తులుగా మెలగాలన్న దుర్యోధనాది ఏలికల దుగ్ధ ఈ యుగంలోని నేటి అగ్రరాజ్యాలకు సోకుతోంది. దేవయుగంలో విజృంభించిన మహిషాసుర, శుంభనిశుంభుల మనస్తత్వాలను మించినవారు, ధార్తరాష్ట్రులను మించిన దౌర్జన్య పథగాములు స్వైరవిహారం చేస్తున్నారు. వీరిని జయించగల అనుపమశక్తి, శ్రీరాముని మించిన పరాక్రమం, విజయుడిని మించిన వీరత్వం, చారిత్రక పురుషులను మించిన శౌర్య సాహసాలు అత్యంత అవసరం అనిపిస్తోంది. ధర్మానికి హాని కలిగినప్పుడు ధర్మరక్షణకు తనను తానే సృష్టించుకుంటానని శ్రీకృష్ణభగవానుడు (భగవద్గీత 4:7), దానవజాతి విజృంభణతో వివిధ అవతారాలతో తుదముట్టిస్తానని దేవీభగవతి (దుర్గాసప్తశతి–11:55) అభయమిచ్చారు. అన్నట్లే చేశారు. ఈ ఆధునిక భారతంలో అసుర మనస్తత్వాల అణచివేతకు వారు ఏయే రూపాలలో ఉదయించారో.! ఉదయిస్తారో..! అంతకు ముందుగా, నాడు మహిషాసుర మర్దన కోసం దేవీయ శక్తులన్నీ మహాకాళిగా ఏకరూపం దాల్చినట్లు నేటి దానవగుణ నిర్మూలనకు సమాజ హితైషులు ఒక్కటి కావలసిన తరుణమిది.

అందుకోసమే దేశం ఆర్ఎస్ఎస్ వైపు చూస్తున్నది. స్వయంసేవకులూ అకుంఠిత దీక్షతో సాగడానికి సిద్ధంగానూ ఉన్నారు. జాతీయ స్పృహ, స్వదేశీ, పంచ పరివర్త నలతో ఇక ముందూ సంఘం ముందుకు సాగుతూనే ఉండాలని జాతి ఆకాంక్షిస్తు న్నది. వాటిలోనే చరిత్ర ఇచ్చి వెళ్లిన సమస్యలకు పరిష్కారాలనే కాదు, భవిష్యత్తును భవ్యంగా నిర్మించే మార్గదర్శకత్వాన్ని కూడా జాతి వీక్షిస్తున్నది. విజయదశమి వంటి పండుగలోని పరమార్థమే ఆర్ఎస్ఎస్ స్ఫూర్తి. మన చరిత్ర పాఠాలే చోదకశక్తి. భారత్‌ను విశ్వగురు స్థానంలో నిలబెట్టాలన్నదే భవిష్యత్తుకు ఆదర్శం. యావన్మందికి సంఘ శతాబ్ది శుభాకాంక్షలు.

భారత్ మాతాజీ జై! ★

29 సెప్టెంబర్ 2025, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్

అందరికీ
దసరా
శుభాకాంక్షలు



ఆర్‌ఎస్‌.

ప.పూ. డాక్టర్‌జీ
1925-1940



ప.పూ. గురూజీ
1940-1973

పూజనీయ దేవరస్
1973-1994

పూజనీయ
రాజేంద్ర సింహ
1994-2000



పూజనీయ సుదర్శన్
2000-2009



పూజనీయ భాగవత్
2009 - .

ఎస్ @ 100

(1925-2025)

హిందూ ఐక్యతామంత్రంలోని ప్రచండ శక్తిని ప్రపంచానికి తిరుగులేకుండా చాటుకున్నాం!
నీవు ధర్మాన్ని రక్షిస్తే ధర్మం నిన్ను రక్షిస్తుందన్న స్మృతివాక్యాన్ని నమ్ముకుంటూ నడిచాం!
ఇది నా మాతృభూమి అన్న పవిత్రభావనను గుడిలో దీపం వలె ప్రతి భారతీయుడి గుండెలోను నిలిపాం!
దేశభక్తి ప్రపూరితులైన సాటి భారతీయులతో కలసి జన్మభూమిలో ఆవిష్కృతమైన విజయాలలో భాగస్వాముల మయ్యాం!
సేవా తత్పరతతో, ధర్మ స్థాపన, దేశ రక్షణా ధ్యేయాలతో శత వసంతాల ప్రస్థానాన్ని చరిత్రాత్మకం చేసుకున్నాం!
ఆత్మ విస్మృతి నుంచి విముక్తమవుతూ మనదైన చరిత్రకు, వారసత్వ సంపదకు, సాంస్కృతిక వైభవానికి, మట్టి వాసన వేసే విలువలకు చేరువవుతున్నాం!

సంఘం వందేళ్ల పాటు అప్రతిహతంగా సాగడానికి తమ జీవితాలనే అంకితం చేసి శక్తిని కూర్చిన నిన్నటి తరం వారందరికీ అంజలి ఘటిద్దాం!
విశ్వగురు స్థానంలో భారత్‌ను నిలపాలన్న అకుంఠిత దీక్షకు పునరంకితమవుతున్న సంఘ శతాబ్ది వేళ... లక్షలాది మంది స్వయంసేవకులకూ, యావన్మంది హిందూ బంధువులకూ, భూగోళమంతటా ఉన్న భారతీయ సోదరసోదరీమణులకూ జాగృతి శుభాభినందనలు.
సంఘ పోరాటాలు, విజయాలు, అనుభవాలు, చారిత్రక సన్నివేశాలు, ఈ దీపావళి ప్రత్యేక సంచికలోను, ఆపై ఏడాది పాటు సాధారణ సంచికల ద్వారాను తెలుసుకుందాం.

భారత్‌మాతాకీ జై!

సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చిన సెంట్రల్ జీఎస్టీ (సీజీఎస్టీ) రేట్లను కేంద్ర ఆర్థిక శాఖ నోటిఫై చేసింది. ఇక రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్‌జీఎస్టీ రేట్లను నోటిఫై చేయాల్సి ఉంది. కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడానికి కొన్ని ప్రధాన కారణాలున్నాయి. సెప్టెంబర్ 3వ తేదీన జరిగిన 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జీఎస్టీ పన్ను రేట్ల సవరణలపై కొన్ని కీలక సిఫారసులు చేసింది. ముఖ్యంగా సామాన్యులు, మధ్యతరగతి వారికి వెసులుబాటు కలిగించే రీతిలో, మరింత సులువుగా వాణిజ్య కార్యకలాపాల నిర్వహణకు వీలుగా ఈ మార్పులు అవసరమని పేర్కొంది. దీంతో పాటు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ యంత్రాంగం మనదేశ దిగుమతులపై 50శాతం సుంకాలు విధించడానికి నిర్ణయించడం కూడా ఈ జీఎస్టీ పన్ను తగ్గింపునకు మరో కారణం. కాగా నోటిఫికేషన్ జారీచేయడం ద్వారా కేంద్రం వివిధ ఉత్పత్తులకు వర్తించే రేట్లపై ఒక స్పష్టత ఇచ్చినట్లయింది.

జాతికి జీఎస్టీ

ప్రస్తుతం నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ రేట్లు 22వ తేదీ నుంచి రెండు శ్లాబులుగా ఉన్నాయి. నిత్యావసర వస్తువులు, సేవలకు 5%, ప్రామాణిక రేటు 18%తో పాటు విలాసవంత మైన వస్తువులపై 40% వరకు జీఎస్టీ విధిస్తారు. అంటే ఇప్పటివరకు అమల్లో ఉన్న జీఎస్టీ పన్నులో 12%, 18% స్లాబులను కేంద్రం తొలగించింది. నోటిఫి కేషన్‌లో చాలా మటుకు ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లు తగ్గుతున్నందువల్ల ఈ ప్రయోజనాలను ఉత్పత్తిదారులు వినియోగదార్లకు బదలాయించాల్సి ఉంది.

వినియోగదారులకు ప్రత్యక్ష ప్రయోజనం

దాదాపు 90శాతం ఉత్పత్తులపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించడం వల్ల వినియోగదారులకు ధరల పరంగా ప్రత్యక్ష ప్రయోజనం కలుగనుంది. దాదాపు అన్ని ఆహార ఉత్పత్తుల ధరలు తగ్గడంతో, సామాన్యులకు కొంత ఊరట లభించనుంది. ధరలు తగ్గడంవల్ల ఆహార ఉత్పత్తులకు డిమాండ్ పెరిగి ఈ రంగంలో పెట్టుబడులు మరింతగా పెరిగే అవకాశముందని అంచనా. ఫలితంగా ఉపాధి అవకాశాలు కూడా విస్తరిస్తాయి. దేశీయ ఉత్పత్తులకు మరింత విలువ చేకూరి, ఎగుమతులకు ప్రోత్సాహం లభిస్తుంది. తయారీరంగానికి ప్రధానంగా జరిగే మేలు ఇది. ధరలు అన్ని వర్గాలకు ముఖ్యంగా సామాన్యులకు అందుబాటులోకి రావడంవల్ల ఆదాయం పెరుగుతుంది. ఒకేరకమైన వస్తువులను ఒకే స్లాబు పరిధిలోకి తీసుకురావడంవల్ల వివాదాలు, లిటిగేషన్ల సమస్యలు ఉత్పన్నం కావు. తేలిగ్గా అమలుపరచడానికి, లిటిగేషన్లకు తక్కువ ఆస్కారం, ఈజ్ డూయింగ్ బిజినెస్‌కు ఈ సంస్కరణలు వీలుగా ఉండటంవల్ల మరింత సమర్థవంతమైన రీతిలో మైత్రీపూర్వక పన్ను వాతావరణం ఏర్పడుతుందని ప్రభుత్వ అంచనా. ముఖ్యంగా డిమాండ్ పరంగా ఉన్న సవాళ్లను పరిష్కరించడంలో ఈ పన్ను సంస్కరణలు దోహద పడతాయని ఆర్థిక నిపుణుల అభిప్రాయం. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడంవల్ల, సామాన్యుల ఖర్చు తగ్గి, వినియోగపరంగా మరింత ఖర్చుచేసే సామర్థ్యం పెరుగుతుంది. ఇది ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే ప్రక్రియ. ముఖ్యంగా ఆహార పదార్థాలు, వ్యక్తిగత సంరక్షణకు సంబంధించిన వస్తువుల ధరలు తగ్గడం వల్ల దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి ప్రజలకు కొనుగోళ్ల విషయంలో మరింత వెసులుబాటు కలుగుతుంది. ఇది ఈ వర్గం ప్రజల్లో వినియోగం పెరగడానికి దోహదం చేస్తుంది. అదీకాకుండా ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న అస్థిర పరిస్థితుల నేపథ్యంలో, ఈ విధంగా వినియోగం పెరగడం దేశానికి ఆర్థిక దన్నుగా నిలవగలదు. ముఖ్యంగా అమెరికా మన ఉత్పత్తులపై విధించిన టారిఫ్‌ల కారణంగా కలిగే ఆర్థిక లోటును ఇది భర్తీ చేస్తుంది కూడా! అంతేకాదు దీర్ఘకాలంలో ఆర్థిక సామర్థ్య నిర్మాణానికి, స్వయంసమృద్ధికి దోహదం చేయగలదు. మరో 12–15 నెలల కాలంలో వినియోగ మార్కెట్ తేరుకుంటుందని కూడా ఆర్థిక నిపుణుల అంచనా.

జీఎస్టీ తగ్గింపు నేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరం రెండో అర్థభాగంలో వినియోగం 40–50 బేస్ పాయింట్లు పెరిగి, విదేశాలనుంచి ముఖ్యంగా అమెరికా నుంచి ఎదురవుతున్న ఆర్థిక ఒత్తిళ్లనుంచి ఉపశమనం కలిగే అవకాశముందని కూడా భావిస్తున్నారు. ఇక వివిధ కంపెనీలు తమ ఉత్పత్తులకు గిరాకీ పెరిగి తమ లాభాలు పెరుగుతాయని అంచనా వేస్తున్నాయి. ఈవిధంగా వినియోగం పెరగడం కార్పొరేట్ రంగానికి 2024–25 ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన లాభాల కంటే 1%–1.5% వరకు వృద్ధి నమోదు చేసే అవకాశముందని కొందరు ఆర్థిక నిపుణుల విశ్లేషణ. అంతేకాదు ఇటువంటి ప్రోత్సాహకర వాతావరణంలో ప్రైవేటు సంస్థలు మరింత అధికంగా మూలధన పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే అవకాశాలు మెరుగు పడతాయి. ఇదే సమయంలో ఎగుమతుల విషయంలో భయాందోళనలు కొనసాగే అవకాశాలు లేకపోలేదు. ఇక జీఎస్టీ తగ్గింపు వల్ల వచ్చే 4–6 త్రైమాసికాల్లో జీడీపీ వృద్ధికి అదనంగా 100–120 బేసిక్ పాయింట్లు కలిసే అవకాశముందన్న అంచనాలున్నాయి. దీనివల్ల యు.ఎస్. విధిస్తున్న టారిఫ్‌ల వల్ల కలిగే ప్రతికూల ప్రభావం నుంచి చాలావరకు బయటపడవచ్చు.

ఉత్సవ్!

విత్తలోటుపై ప్రభావం

ఆహారం, కూరగాయల విషయానికి వస్తే వీటి ద్రవ్యోల్బణ వృద్ధి రేటు మందగించే అవకాశా లున్నాయి. 2025-26 వినియోగ ద్రవ్యోల్బణం 30 బేసిక్ పాయింట్ల వరకు వెసులుబాటు కలగవొచ్చు. ఫలితంగా సంవత్సరం మొత్తం మీద సగటు వినియోగదారు ధరల సూచీ- సీపీఐ 22.7% నమోదయ్యే అవకాశముంది. జీఎస్టీ తగ్గింపువల్ల రూ.48వేల కోట్ల వరకు ఆదాయాన్ని కోల్పోవచ్చని కేంద్ర ప్రభుత్వం అంచనా వేస్తోంది. అయితే ఇది విత్తలోటుపై ప్రభావం చూపుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్న మాట! ముఖ్యంగా ఈ జీఎస్టీ తగ్గింపు వల్ల 2025-26 ఆర్థిక సంవత్సరంలో విత్తలోటు లక్ష్యం 4.4శాతాన్ని మించిపోవచ్చని అంచనా. అయితే అధిక ఆర్బీఐ డివిడెండ్, చమురు మార్కెటింగ్ కంపెనీలపై ఎక్సైజ్ డ్యూటీ పెంపు, పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా లభించే ఆదాయం వంటివి జీఎస్టీ ఆదాయ నష్టాన్ని పూడ్చుడానికి దోహద పడగలవు.

జీఎస్టీ తగ్గే రంగాలు

జీఎస్టీ తగ్గే రంగాలీవిధంగా ఉన్నాయి. ఫాస్ట్ మూవింగ్ కన్జూమర్ గూడ్స్‌పై 18% నుంచి 5 శాతానికి, రూమ్ ఎయిర్ కండిషనర్లు, 32 అంగుళాల కంటే ఎక్కువ సైజు టీవీలు, డిష్‌వాషర్స్ వంటి దీర్ఘకాలం మన్నే వినియోగ వస్తువులకు 28% నుంచి 18శాతానికి, ఆటోమొబైల్స్ ముఖ్యంగా వాణిజ్య వాహనాలు, ద్విచక్ర వాహనాలు (350సిసి సామర్థ్యం కంటే తక్కువ), త్రిచక్ర వాహనాలపై 28% నుంచి 18శాతానికి, ట్రాక్టర్లపై 12% నుంచి 5శాతానికి, చిన్నకార్లపై 28-31% నుంచి 18 శాతానికి, సిమెంట్‌పై 28% నుంచి 18శాతానికి, పునరుత్పాదక పరికరాలు (సౌర, పవన ఇంధన సెల్స్)పై 12% నుంచి 5శాతానికి జీఎస్టీని కేంద్రం తగ్గించింది. బీమారంగం (జీవిత, రిటైల్)పై 18% నుంచి 0శాతానికి, ఫ్యాబ్రిక్స్, హోమ్ టెక్స్‌టైల్స్, చేతితో తయారీ దారంపై 12% నుంచి 5 శాతానికి తగ్గించగా, రూ.2500 కంటే ఎక్కువ ధర గల రెడిమేడ్ దుస్తులు, క్లాతింగ్ యాక్సిసరీస్‌లపై 12% నుంచి 18శాతానికి, చమురు అన్వేషణ (ఆఫ్ షోర్ అన్వేషణ)పై 12% నుంచి 18శాతానికి జీఎస్టీని ప్రభుత్వం పెంచింది. సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులపై జీఎస్టీని 18% నుంచి 40%కు కేంద్రం పెంచింది.

ఆహారశుద్ధి రంగానికి ప్రయోజనం

జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రధానంగా లాభపడేది ఆహార శుద్ధి (ఫుడ్ ప్రాసెసింగ్) రంగం. ఎందుకంటే ఈ రంగంలోని దాదాపు 90శాతం ఉత్పత్తుల జీఎస్టీ పన్ను 5శాతానికి తగ్గించడమే. ముఖ్యంగా ఎఫ్ఎంసీజీ (ఫాస్ట్ మూవింగ్ కన్జూమర్ గూడ్స్) ప్యాక్ చేసిన ఆహార పదార్థాల అమ్మకాలు జోరందుకుంటాయని అంచనా. ఈ రంగంలో అంత్య ఉత్పత్తులకంటే, ఉత్పాదకాలపై ఎక్కువ పన్ను విధింపువల్ల విలువల శృంఖలాలు (వ్యాల్యూ ఛైన్) మరింత బలోపేతం కాగలవు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు)లకు లిక్విడిటీ పెరగడం వల్ల, నిర్వహణ మూలధన (వర్కింగ్ కేపిటల్) సమస్యల నుంచి బయటపడడమే కాదు, దేశీయ విలువ జోడింపు (డీవీఏ-ఒక ఉత్పత్తి సేవయొక్క తుది ధరలో భాగం)ను ప్రోత్సహిస్తుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి దోహదం చేస్తుంది. పన్ను రేటు కోతతో పాటు, విధానపరమైన సంస్కరణలకు కూడా జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం తెలపడంతో రిజిస్ట్రేషన్, రిటర్న్‌ల ఫైలింగ్, తిరిగి చెల్లింపు యంత్రాంగం వంటివి లిటిగేషన్లను చాలావరకు నిరోధిస్తాయి. మొత్తంమీద చెప్పాలంటే తయారీ రంగానికి ఈ జీఎస్టీ రేట్ల సవరణ అత్యధిక ప్రోత్సాహాన్ని కల్పిస్తుంది.

జీఎస్టీ కథా కమామీషూ...

వస్తు సేవల పన్ను (గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్-జీఎస్టీ) అనేది పరోక్ష పన్ను. 2017 జూలై 1కి ముందు దేశంలో అమల్లో ఉన్న వ్యాట్, సేవల పన్ను, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, వినోదపు పన్ను, ఆక్ట్రాయ్ వంటి వివిధ రకాల పరోక్ష పన్నుల స్థానంలో కేంద్రం దీన్ని అమల్లోకి తెచ్చింది. కొన్ని రాష్ట్ర పన్నులను మినహాయిస్తే దాదాపు అన్ని పన్నులు ఇందులో సమ్మిళితమై ఉన్నాయి. వివిధ ఉత్పత్తి దశల్లో దీన్ని విధించినప్పటికీ, అన్ని దశల్లో వివిధ పార్టీలకు తిరిగి చెల్లించే విధానం ఇందులో అమల్లో ఉంది. ఉత్పత్తి దశలో కాకుండా, వినియోగ స్థాయిలో విధించడం ఈ పన్ను ప్రత్యేకత. అంతకుముందు పన్నుల విధింపు ఉత్పత్తి దశలో కొనసాగేది. ఇప్పటివరకు జీఎస్టీని ఐదు స్లాబుల్లో అంటే 0%, 5%, 12%, 18%, 40% ప్రభుత్వం వసూలు చేస్తోంది. అయితే పెట్రోలియం ఉత్పత్తులు, ఆల్కాహాలిక్ బేవరేజెస్, విద్యుత్ వంటి వాటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకు రాలేదు. వీటిపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సొంతంగా పన్నులు విధిస్తున్నాయి. అదేవిధంగా ముడి విలువ రాళ్లు, పాక్షిక విలువైన రాళ్లపై 0.25%, బంగారంపై 3% పన్ను విడిగా రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేస్తున్నాయి. ఇవి కాకుండా సోడాజలం, విలాసవంతమైన కార్లు, పొగాకు ఉత్పత్తులపై 22 శాతం అదనపు సెస్ లేదా 28% జీఎస్టీ విధింపు అమల్లో ఉంది. జీఎస్టీకి ముందు చాలా వస్తువులపై సగటున 26.5% పన్ను విధింపు ఉండగా, జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత చాలా వస్తువులు 18% పన్ను పరిధిలోకి వచ్చినట్లు అంచనా. 101వ రాజ్యాంగ సవరణ ద్వారా జీఎస్టీ పన్ను విధింపు అమల్లోకి వచ్చింది. 2017 జూలై 1న ఈ పన్ను అమల్లోకి రావడంతో, ఏటా జూలై 1వ తేదీని ''జీఎస్టీ డే''గా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ఆ విధంగా కేంద్రం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు విధించే వేర్వేరు రకాల పన్నుల స్థానంలో జీఎస్టీ రూపంలో ఒకే పన్ను విధానం అమల్లోకి వచ్చింది. దేశంలో జీఎస్టీ బిల్లింగ్‌ను ప్రోత్సహించేందుకు కేంద్రం, "ఇన్‌వాయిస్ ఇన్సెంటివ్ స్కీమ్" (మేరా బిల్ మేరా అధికార్)ను ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమల్లోకి తెచ్చింది. వినియోగదార్లు తాము కొనుగోలు చేసిన వస్తువులపై బిల్లును అడిగే హక్కును ఈ పథకం ప్రోత్సహించింది. జీఎస్టీ రేట్లు, విధివిధానాలను జీఎస్టీ కౌన్సిల్ నియంత్రిస్తుంది. ఈ కౌన్సిల్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి, వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు. దేశ ఆర్థిక ప్రగతిని మరింత వేగవంతం చేసి 3.8 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంగా ఈ జీఎస్టీని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. అయితే దీని అమలులో కొన్ని సానుకూలతలతో పాటు

దుర్గామాత ఆశీస్సులతో అందరూ
సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ...
మీకు, మీ కుటుంబ సభ్యులకు
విజయ దశమి
శుభాకాంక్షలు
SVS
SVS FOOD PROCESSORS PVT.LTD.
WWW.SVSFOODS.IN
SVS PRODUCTS PVT.LTD.
WWW.SVSPIPES.COM
SVS Arcade, Tarbund, Secunderabad-09, 9848051672, 9848622981/982.

ఓం
అత్యుత్తమ వస్త్రశ్రేణి
THE Raymond SHOP
Exclusive Showroom
SREE RAJARAJESHWARA TEXTILES
Hastinapuram, BN Reddy Nagar, Near Vishalmart, Hyderabad
Mobile : 8977780601
హిందూ బంధువులందరికి...
విజయదశమి
శుభాకాంక్షలు
బండారి భరద్వాజ్
Scan for the location
అభినందనలతో...
బండారి రమేశ్
విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సేవా ప్రముఖ్
శ్రీ వాసవి చిట్‌ఫండ్ & ఫైనాన్స్, షాద్‌నగర్

మరికొన్ని విమర్శలు కూడా ఎదుర్కొనాల్సి వచ్చింది. సానుకూల పరిణామాల్లో ప్రధానంగా చెప్పుకో వాల్సింది, అంతర్ రాష్ట్ర ప్రయాణం కాలం 20% వరకు పడిపోవడం. వివిధ రాష్ట్రాల సరిహద్దుల్లో చెక్‌పోస్ట్‌ల వద్ద పడిగాపులు పడే అవసరం లేకపోవడంతో వాణిజ్య వాహనాల ప్రయాణకాలం తగ్గి జీడీపీ వృద్ధికి ఎంతో దోహదం చేసింది.

పన్నుసంస్కరణలు ప్రారంభం

1986లో అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా పనిచేసిన వి.పి.సింగ్ మొట్టమొదటిసారి మాడిఫైడ్ వ్యాల్యూ యాడెడ్ ట్యాక్స్ (ఎంఓవీడీఏటీ) ప్రవేశపెట్టడంతో దేశంలో పన్ను సంస్కరణల శకం ప్రారంభమైంది. తర్వాత పి.వి.నరసింహారావు ప్రధానిగా ఉన్న కాలంలో, ఆర్థిక మంత్రి మన్మోహన్‌సింగ్‌తో కలిసి రాష్ట్ర స్థాయిలో వ్యాల్యూ యాడెడ్ ట్యాక్స్ (వీఏటీ) అమలు విషయంలో వివిధ రాష్ట్రాలతో చర్చలు మొదలుపెట్టారు. ఆ తర్వాత 1999లో ప్రధాని అటల్ బిహారీ వాజపేయి తన ఆర్థిక సలహా సంఘ సభ్యులతో (ఈ ఆర్థిక సలహాసంఘంలో ముగ్గురు మాజీ ఆర్బీఐ గవర్నర్లు ఐ.జి. పటేల్, బిమల్ జలాన్, సి. రంగరాజన్ సభ్యులు) చర్చలు జరిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమల్లో ఉండాలన్న లక్ష్యంతో "వస్తు సేవల పన్ను" (గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్) విధింపునకు ఆమోదించారు. ఇందులో భాగంగా ఆయన పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రి అసీమ్ దాస్‌గుప్తా నేతృత్వంలో ఒక కమిటీని నియమించి జీఎస్‌టీ నమూనాకు రూపకల్పన చేయాలని ఆదేశించారు. తర్వాత ఈ కమిటీ దేశవ్యాప్తంగా పన్ను విధింపు నమూనాకు సంబంధించి నివేదికను సమర్పించింది. 2002లో అప్పటి ప్రధాని వాజపేయి పన్నుల సంస్కరణల కోసం విజయ్ కేల్కర్ నేతృత్వంలో ఒక కమిటీని నియ మించారు. 2005లో ఈ కమిటీ తన నివేదికను సమర్పించింది. 12వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు జీఎస్టీని దేశవ్యాప్తంగా అమలు చేయవచ్చునని సిఫారసు చేసింది. 2004 సాధారణ ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఓటమి పాలై, యూపీఏ కూటమి అధికారంలోకి వచ్చింది. ఇందులో ఆర్థిక మంత్రిగా పనిచేసిన పి.చిదంబరం 2006 ఫిబ్రవరి నుంచి జీఎస్టీపై ముందుకెళ్లడానికి నిర్ణయించి, 2010, ఏప్రిల్ నాటికి అమల్లోకి తేవాలని ప్రతిపాదించారు. 2011లో పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష ప్రభుత్వం ఓటమిపాలై, మమతా బెనర్జీ నాయకత్వం లోని తృణమూల్ కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో, అప్పటి వరకు జీఎస్టీ కమిటీకి నాయకత్వం వహిస్తున్న అసీమ్ దాస్‌గుప్తా రాజీనామా చేశారు. అప్పటికి జీఎస్టీకి సంబంధించి 80% పని పూర్తయిందని ఆయన ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వెల్లడించారు. 2011 మార్చి 11న యూపీఏ ప్రభుత్వం జీఎస్టీకి సంబంధించి 115వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. తీవ్ర వాగ్వాదాల మధ్య ఈ బిల్లును యశ్వంత్ సిన్హా నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. 2013 ఆగస్టులో ఈ కమిటీ తన నివేదికను సమర్పించింది. అయితే అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్రమోదీ ఈ బిల్లుపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ఈ బిల్లు ప్రతిపాదన నిరవధికంగా వాయిదాపడింది. కేవలం నరేంద్రమోదీ కారణంగానే ఈ బిల్లు అమల్లోకి రాకుండా పోయిందని అప్పటి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జైరామ్ రమేష్ విమర్శించారు.



ఎట్టకేలకు పార్లమెంట్ ఆమోదం

2014 సాధారణ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది. 15వ లోక్‌సభ రద్దు కావడంతో, ఈ బిల్లును తిరిగి ప్రవేశ పెట్టాలని స్టాండింగ్ కమిటీ చేసిన సిఫారసు కూడా రద్దయింది. నరేంద్రమోదీ నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ జీఎస్టీ బిల్లును మళ్లీ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. 2017 ఏప్రిల్ 1 నాటికి జీఎస్టీని అమల్లోకి తేవాలని ఆయన మరో గడువును ప్రతిపాదించారు. 2016 మే నెలలో జీఎస్టీకి సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. అయితే బిల్లులో పేర్కొన్న కొన్ని అంశాలపై విభేదించిన కాంగ్రెస్ ఈ బిల్లును రాజ్యసభ సెలక్ట్ కమిటీ పరిశీలనకు పంపాలని డిమాండ్ చేసింది. ఎట్టకేలకు 2016 ఆగస్టులో ఈ బిల్లు రాజ్యసభ ఆమోదం పొందడంతో "101 రాజ్యాంగ సవరణ చట్టం–2016" పేరుతో అమల్లోకి వచ్చింది. తర్వాత 15 నుంచి 20 రోజుల్లోగా 18 రాష్ట్రాలు ఈ బిల్లును ఆమోదించడంతో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఈ బిల్లుపై సంతకం చేశారు.

తర్వాత ప్రతిపాదిత జీఎస్టీ చట్టాలను పరిశీ లించేందుకు 21 మంది సభ్యులతో కూడిన ఒక సెలక్ట్ కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ జీఎస్టీ కౌన్సిల్ "కేంద్ర వస్తుసేవల పన్ను చట్టం–2017"కు (సీజీఎస్టీ బిల్లు) ఆమోదం తెలిపిన తర్వాత "ఇంటి గ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ బిల్–2017" (ఐజీఎస్టీ బిల్లు), ది యూనియన్ టెరిటరీ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ బిల్–2017 (యూటీజీఎస్టీ–2017), గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ (కాంపెన్సేషన్ టు ది స్టేట్స్) బిల్లు–2017లను 2017 మార్చి 29న లోక్‌సభ ఆమోదించింది. 2017, ఏప్రిల్ 6న ఈ బిల్లులు రాజ్యసభ ఆమోదం పొందాయి. 2017 ఏప్రిల్ 12న చట్టరూపం దాల్చాయి. ఆ తర్వాత వివిధ రాష్ట్రాలు, వాటికి సంబంధించిన స్టేట్ గూడ్స్ అండ్ సర్వీస్ బిల్లులను (సీజీఎస్టీ)లను ఆమోదిం చాయి. ఈ విధివిధానాలన్నీ పూర్తయ్యాక ఎట్టకేలకు 2017, జూలై 1 నుంచి జీఎస్టీ అమల్లోకి వచ్చింది. ఇక జమ్ము–కశ్మీర్‌కు సంబంధించిన జీఎస్టీ బిల్లు 2017, జూలై 7న ఆమోదం పొందింది. దీంతో దేశవ్యాప్తంగా ఒకే రకమైన పరోక్ష పన్ను చట్టం జీఎస్టీ అమల్లోకి వచ్చింది. అయితే సెక్యూరిటీల కొనుగోళ్లు, అమ్మకాలపై జీఎస్టీని విధించలేదు. వీటిపై "సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్‌టీటీ)" కొనసాగుతోంది.

సీజీఎస్టీ కేంద్ర ప్రభుత్వ పన్నును ఒక రాష్ట్రంలో జరిపే అమ్మకాలు, కొనుగోళ్లపై వసూలు చేస్తారు. ఎస్‌జీఎస్టీ దీన్ని రాష్ట్ర ప్రభుత్వాల పన్ను. ఒక రాష్ట్రంలో జరిగే అమ్మకాలు, కొనుగోళ్లపై వసూలు చేస్తారు. ఐజీఎస్‌టీని ఒక రాష్ట్రంలో ఉత్పత్తి అయిన వస్తువు మరొక రాష్ట్రం వారు కొనుగోలు చేసినప్పుడు విధిస్తారు. దీని చెల్లింపు ద్వారా ఆయా రాష్ట్రాల సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం ఉండదు. యూజీఎస్టీ కేంద్రపాలిత

ప్రాంతాలకు సంబంధించింది. ఒక కేంద్రపాలిత ప్రాంతంలో జరిపే అమ్మకాలు, కొనుగోళ్లపై విధించే పరోక్ష పన్ను ఇది. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత కేంద్రం చాలాసార్లు ఇందులో సవరణలు చేసింది. 2023, మే 10న చేసిన సవరణ ప్రకారం ప్రస్తుతం జీఎస్టీ అమలు చేస్తున్నారు.

హెచ్ఎన్ఎస్ కోడ్

హార్మొనైజ్డ్ సిస్టమ్ ఆఫ్ నామిన్‌క్లేచర్ (హెచ్ఎన్ఎస్) కోడ్‌ను మనదేశంలో జీఎస్టీ కింద వస్తువులను వర్గీకరించడానికి ఉపయోగిస్తారు. వరల్డ్ కస్టమ్స్ ఆర్గనైజేషన్ (డబ్ల్యుసీఓ)లో భారత్ 1971 నుంచి సభ్యురాలిగా కొనసాగుతోంది. కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ కోసం వస్తువుల వర్గీకరణ నిమిత్తం ఆరు అంకెలతో కూడిన హెచ్ఎన్ఎస్ కోడ్‌ను ఉపయోగిస్తారు. తర్వాత సెంట్రల్ ఎక్సైజ్ దీనికి మరో రెండు అంకెలు కలిపి మొతం ఎనిమిది అంకెలతో కూడిన వర్గీకరణగా మార్చింది. జీఎస్టీని క్రమబద్ధీకరించడం, ప్రపంచవ్యాప్తంగా ఆమోదించేందుకు ఈ చర్య తీసుకున్నారు.

విమర్శలు

అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, పరిశ్రమలు, మీడియాలోని ఒక వర్గం, విపక్షపార్టీలు జీఎస్టీని విమర్శించాయి. ముఖ్యంగా జీఎస్టీ అత్యంత సంక్లిష్టంగా ఉన్నదని, ఇతరదేశాల్లో అమల్లో ఉన్న జీఎస్టీతో పోలిస్తే ఇది లోపభూయిష్టంగా ఉన్నదనేది వీరి విమర్శల్లో ప్రధానాంశం. ముఖ్యంగా 115 దేశాలతో పోల్చినప్పుడు 28% పన్ను రెండో అత్యధిక స్థానంలో ఉండటం గమనార్హం. ట్యాక్స్ రిఫండ్‌లో కొనసాగుతున్న విపరీత జాప్యం, డాక్యుమెంటేషన్‌లో నెలకొన్న సంక్లిష్టతపై వాణిజ్యవర్గాలు విమర్శిస్తున్నాయి. ఇక విపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అయితే దీన్ని "గబ్బర్‌సింగ్" చట్టం అంటూ ఎద్దేవా చేయడం గమనార్హం. జీఎస్టీలో నెలకొన్న సంక్లిష్టతల కారణంగా దేశంలో 2,30,000 చిన్న వ్యాపారాలు మూతపడ్డాయన్నది ఒక అంచనా! "సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్" సంస్థ, సర్క్యులర్ ఎకానమీ కంటే వినియోగాన్ని ప్రోత్సహించేదిగా ఉన్నదంటూ జీఎస్టీని విమర్శించింది. ముఖ్యంగా ఈ వ్యవస్థలో ఉన్న సంక్లిష్టత వ్యాపారాభివృద్ధికి, సర్క్యులారిటీకి దోహదం చేసేదిగా లేదన్నది ఈ సంస్థ చేస్తున్న ప్రధాన విమర్శ!

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

ఒకవైపు నిరసనకారులు అంటించిన మంటల నుంచి తేరుకున్న సుప్రీంకోర్టు పొగచూరి ఉండగా.. మరోవైపు వేల సంఖ్యలో పారిపోయిన ఖైదీల్లో కొందరు సరిహద్దులు దాటి బిహార్‌లో పట్టుబడగా.. కేవలం 27 గంటల్లో నాయకత్వ మార్పునకు నాంది పలికారంటూ హడావిడిగా రాత్రి 9.30 గంటలకు అర్ధ గంట ఆలస్యంగా రాష్ట్రపతి భవన్‌లో నేపాల్ తాత్కాలిక ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సుశీల కర్కీ అక్కడి జన్-జడ్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. అధికారాన్ని అంటిపెట్టుకొని కూర్చునేది లేదని తేల్చి చెప్పారు. ఆరునెలల్లో ఎన్నికలు నిర్వహించి, అధికార దండాన్ని కొత్తగా కొలువుదీరే పార్లమెంట్‌కు అప్పగిస్తామని ప్రకటించారు. ఈలోగా దేశంలో ఆత్యయిక పరిస్థితిని విధించాలనే ఆలోచన పూర్వ చీఫ్ జస్టిస్‌కు వచ్చినప్పటికీ అలా చేస్తే జన్-జడ్ మరోసారి వీధులకు ఎక్కుతారనే అనుమానంతో ఆ ఆలోచనను విరమించుకున్నారు. నిరసనకారుల ఆగ్రహానికి దెబ్బతిన్న రాష్ట్రపతి భవన్ శకలాల మీద తన మంత్రివర్గ సహచరులతో రాష్ట్రపతి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. నిరసనాగ్నిలో చనిపోయినవారిని అమరవీరులుగా ప్రకటించారు. మృతుల ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల నేపాల్ రూపాయలు పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. హింస వెనుక కుట్రకోణం ఉందన్నారు. దర్యాప్తు జరిపిస్తామన్నారు. దోషులను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.

జన్-జడ్ చేతిలో.. గేమింగ్ యాప్

ప్రపంచ దేశాలన్నీ నేపాల్‌లో అధికార మార్పును స్వాగతించాయి. అందుకు కారణమైన అక్కడి యువతను అభినందనలతో ముంచెత్తాయి. సోషల్ మీడియా సాకుగా, సాక్షిగా కదం తొక్కిన జన్-జడ్ చరిత్ర పుటల్లోకి ఎక్కుతుందో లేదో తెలియదు కానీ ఒక గేమింగ్ యాప్‌లో వచ్చిన మెజార్టీ అభిప్రాయంతోనే సుశీల కర్కీకి అధికార పీఠం దక్కిందన్న వాస్తవం ప్రజాసామ్యంతో యువత పాచికలాట ఆడుతున్న వైనాన్ని స్పష్టం చేస్తోంది.

నేపాల్‌కు రాజకీయ సంక్షోభాలు కొత్తేమీ కాదు. అక్కడ రెండు దశాబ్దాల కంటే తక్కువ కాలంలోనే గణతంత్ర ప్రజాస్వామ్యంలో, దేశంలో ఒక డజను ప్రభుత్వాలు కూలిపోవడం, సంకీర్ణ పొత్తులు రాత్రికి రాత్రే ఏర్పడి విచ్ఛిన్నం కావడం, వర్గ ప్రయోజనాలకు మించి ఆలోచించలేని నాయకులతో పౌరులు విసిగిపోవడం వంటివి సర్వసాధారణమైపోయింది.

నేపాల్ యువతకు ప్రభుత్వ అవినీతిపై అసంతృప్తి పెరిగిపోయిన నేపథ్యంలో, "ప్రజా క్రమం"-పబ్లిక్ ఆర్డర్ పేరుతో సెప్టెంబర్ ప్రారంభంలో ప్రధాన మంత్రి కె.పి. శర్మ ఓలి టిక్‌టాక్ నుంచి ఇన్‌స్టాగ్రామ్ వరకు 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై పూర్తి నిషేధాన్ని ప్రకటించడంతో తాజా సంక్షోభం ప్రారంభమైంది. ఈ చర్య అసమ్మతిని శాంతింపజేయడానికి బదులుగా నేపాల్ ఇటీవలి జ్ఞాపకాలలో అతిపెద్ద యువత నేతృత్వంలోని తిరుగుబాట్లలో ఒకదానికి దారితీసింది.

కఠ్మాండు ఇతర నగరాల్లో రహదారులు రోజుల తరబడి, నిరసనకారులతో అత్యధికంగా విద్యార్థులు,

నేపాల్..!

గిగ్ వర్కర్లు, యువ ఐటీ నిపుణులతో నిండి పోయాయి. వారంతా ప్లకార్డులు ఊపుతూ నిషేధాన్ని వ్యతిరేకించారు. వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్ – వీపీఎన్‌లో నిరసనలు తెలియజేశారు. వైరల్ మీమ్‌లతో నిషేధాన్ని అపహాస్యం చేశారు. త్వరలో ప్రదర్శనలు ఊపందుకున్నాయి. వీధులకెక్కిన జనాగ్రహం పతాకస్థాయికి చేరుకోవడంతో ఓలి ప్రధాని పదవికి రాజీనామా చేశారు.

భారత ఉపఖండంలో తరచుగా జరిగే విధంగా నేపాల్‌లో కూడా ఈ ఘటనలపై భిన్నాభిప్రాయాలు పుట్టుకొచ్చాయి. వ్యాఖ్యాతలు దీనిని దేశాన్ని అస్థిర పరిచేందుకు బయటి నుంచి “డీప్ స్టేట్ ప్రాయోజిత వర్ణ విప్లవం” అని పిలిచారు. ఈ పదబంధం సుపరిచితమైన అర్థాలంకారాలతో అంటే అరబ్ వసంతంలో పశ్చిమ దేశాల హస్తం లేదా హాంకాంగ్ ప్రజాస్వామ్య ఉద్యమంపట్ల బీజింగ్ చిత్తచాంచల్యాన్ని ప్రతిధ్వనిస్తుంది.

అయినప్పటికీ, నేపాల్ తిరుగుబాటును విదేశీ కుట్ర స్థాయికి తగ్గించడం అంటే తిరుగుబాటు వెనుక మూలాలకు దూరం జరగడమే అవుతుంది. కఠ్మాండులో జరిగినది కుట్ర కంటే ప్రజాస్వామ్య దిద్దుబాటు, పాతుకుపోయిన అవినీతి, చెవిటి పాలనకు తరతరాల మందలింపు.

ఉద్యమానికి నాంది ఏమిటి?

తిరుగుబాటుకు మూలాలు నేపాల్ దీర్ఘకాలికంగా పాలనాపరంగా ఉన్న లోటులో ఉన్నాయి. అవినీతి, బంధుప్రీతి గణతంత్రం విశ్వసనీయతను దెబ్బ తీశాయి. మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థలు రాజకీయ నాయకుల బంధువులతో నిండిపోయాయి. పార్టీ స్నేహితులకు కాంట్రాక్టులు దక్కుతాయి. అవినీతి నిరోధక దర్యాప్తులు అరుదుగా అధికార ఉన్నత స్థాయిని తాకుతాయి.

సగటు నేపాలీ యువతకు సంబంధించినంత వరకు రాజకీయాలు అనేవి కొన్ని రాజకీయ కుటుంబ పార్టీలకు మాత్రమే పరిమితమైన ప్రత్యేక హక్కు.

ఆర్థిక స్తబ్దత ఈ ఆగ్రహాన్ని మరింత పెంచుతుంది. యువత నిరుద్యోగం 20 శాతం వరకు ఉంది. వలసలు ఒక తప్పించుకునే మార్గంగా మారాయి. ప్రతిరోజూ దాదాపు 1,700 మంది నేపాలీలు గల్ఫ్, మలేషియా లేదా భారతదేశంలో పని కోసం బయలుదేరుతున్నారు.

“మనం నరకంలో బతుకులీడుస్తుండగా వాళ్ల పిల్లలు విదేశాల్లో పార్టీలు చేసుకుంటున్నారు” అని ఒక యువ ఇన్‌ఫ్లుయెన్సర్ నిషేధానికి ముందు టిక్‌టాక్‌లో ప్రకటించాడు. ఉన్నత వర్గాల జీవనశైలి యువతరం చేస్తున్న త్యాగాలను వెక్కిరిస్తుండటం పట్ల యువతరం మానసిక స్థితిని సంగ్రహంగా చెప్పాడు.

సంస్థాగత వైఫల్యాలు మరింతగా పాతుకుపోయాయి. చిందిన రక్తంతో, ఆదర్శవాదంతో ప్రజాస్వామ్యం గెలిచింది. కానీ ఆచరణలో అది రాజకీయ బేరసారాలు–హార్స్ ట్రేడింగ్, అవినీతి, అంతులేని అస్థిరతకు పర్యాయపదంగా మారింది. సంకీర్ణ ప్రభుత్వాలు ఏ వాగ్దానాన్ని నెరవేర్చకముందే కూలిపోతుంటాయి. ప్రజా సేవలు క్షీణిస్తుంటాయి. రాచరికం తర్వాత జన్మించి, రిపబ్లికన్ సమానత్వం వాక్చాతుర్యంలో పెరిగిన జన్–జడ్‌కు, వాగ్దానానికి, ఆచరణ మధ్య వ్యత్యాసం దారుణమనిపిస్తోంది.

ఈ ఆగ్రహం ఒక ఉద్యమంగా మారడానికి సోషల్ మీడియా వేదికగా మారింది. విదేశాల్లో సంపదను చాటుకుంటున్న రాజకీయ నాయకుల కుమారులు, కుమార్తెలను “నెపో బేబీస్”, “నెపో కిడ్స్” అని విమర్శిస్తూ ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, టిక్‌టాక్ వీడియోలు వైరల్ అయ్యాయి. ఉన్నత వర్గాల కపటత్వాన్ని ఎగతాళి చేసే హ్యాష్‌ట్యాగ్‌లు మిలియన్ల వీక్షణలను పొందాయి, ద్వేషాన్ని సామూహిక కోపంగా మార్చాయి.

దీనికి ప్రభుత్వ స్పందన కఠినంగానూ, రాజకీయంగా ఆత్మహత్యా సదృశ్యంగానూ ఉంది. ఓలి ప్రభుత్వం విమర్శలను ఎదుర్కోవడానికి బదులుగా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను పూర్తిగా నిషేధించింది. యువ నేపాలీలు తమ నిరాశను వెళ్లగక్కుతున్న సాధనాన్ని చట్టవిరుద్ధమని ప్రకటించింది. ఈ నిషేధం అసమ్మతి అగ్గిని చల్లార్చడానికి బదులుగా మరింతగా ఎగదోసింది. ఎన్‌క్రిప్టెడ్ గ్రూపులు కొన్ని గంటల్లోనే నిరసన

పిలుపులను విస్తరింపచేశాయి. వేలాది మంది కత్మాండు వీధుల్లోకి వచ్చారు. చెల్లాచెదురుగా ఉన్న అసంతృప్తిని దేశవ్యాప్త తిరుగుబాటుగా మార్చారు.

గళమెత్తిన జన్-జెడ్

నేపాల్ రాజకీయ సంక్షోభాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపించింది జుట్టు నెరిసిన పార్టీల అధినేతలు లేదా హోటళ్లలో గుమిగూడిన సంకీర్ణ సంధానకర్తలు కాదు. వివిధ రంగాలకు చెందిన వేలాది మంది యువకులు ప్లకార్డులు, వీపీఎన్ ఆధారిత ఫోన్లు, తాము కోల్పోయేది ఏమీ లేదనే దృఢ నిశ్చయంతో కత్మాండు వీధుల్లోకి వచ్చారు. తరతరాల అల్లిక మార్పులతో కూడుకున్న నేపాల్ సుదీర్ఘ పాలనా చరిత్ర నుండి ఈ క్షణాన్ని వేరు చేసింది.

2008లో రాచరికం పడిపోయింది. కానీ నిరసనకారులలో ఎక్కువ మంది అప్పటికి పిల్లలే, లేదా అప్పటికి పుట్టి ఉండరు. వారు మావోయిస్టు తిరుగుబాటు సైద్ధాంతిక సామాగ్రిని మోసుకుంటూ ముందుకు నడవరు. ముసలి కంపు కొట్టే పార్టీల వారసత్వాలకు విధేయులుగా వంగివంగి దండాలు పెట్టరు. వారు ప్రజాస్వామ్య యుగంలో పుట్టారు. ఆన్‌లైన్‌లో పెరిగారు. ఒక్క మాటలో చెప్పాలంటే.. వారిది అధికారానికి వ్యతిరేకంగా నిర్మొహమాటంగా మాట్లాడటానికి భయపడని మొదటి నిజమైన రిపబ్లికన్ తరం.



పుల్చౌక్ క్యాంపస్‌లో 20 ఏళ్ల ఇంజనీరింగ్ విద్యార్థి ప్లాస్టిక్ స్టూల్‌పై నిలబడి నినాదాలు చేస్తున్నాడు. “యాప్‌లను నిషేధించే నాయకులు మనకు అవసరం లేదు. భవిష్యత్తును నిర్మించే నాయకులు మనకు అవసరం.” అని రెండు ముక్కల్లో తేల్చి చెప్పాడు. అతని మాటలను స్నేహితులు తమ ఫోన్లలో చిత్రీకరించారు. అవి కొన్ని గంటల్లోనే ఎన్‌క్రిప్ట్ చేసిన టెలిగ్రామ్ ఛానెల్‌లు, ఇన్‌స్టాగ్రామ్ కథనాల్లో ప్రతిధ్వనించాయి. జన్-జెడ్ నిషేధంలో కూడా తమ నిరసన గళాన్ని ప్రపంచానికి వినిపించ డానికి ఒక మార్గాన్ని కనుగొన్నాయి.

“టిక్‌టాక్‌ను నిషేధించాను, కానీ అవినీతిని నిషేధించలేను” అనే క్యాప్షన్‌తో ఓలిని సన్ గ్లాసెస్ ధరించి చూపిస్తున్న మీమ్స్ సర్క్యులేట్ అయ్యాయి. మరికొందరు పార్లమెంటేరియన్ల విదేశీ విద్యనభ్యసించిన పిల్లలను ఎగతాళి చేశారు. ఇది నెపోకిడ్స్, నెపోబేబీస్ వంటి హ్యాష్‌ట్యాగ్‌ల కింద ట్రెండ్ అయిన రీల్స్‌గా మారింది

ఈ ట్యాగ్‌లు ఎందుకు ప్రతిధ్వనిస్తున్నాయో ఒక యువ నిరసనకారుడు వివరిస్తూ “ఇది వారి పిల్లలు విదేశాలలో చదువుకోవడం గురించి మాత్రమే కాదు. ఒకవైపు మాకు బతుకుదెరువు కోసం మా తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ మమ్మల్ని మలేషియా లేదా గల్ఫ్‌కు పంపిస్తుంటే మరోవైపు వారు తమ సంపదను ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రదర్శిస్తుంటారు. ఈ నయవంచనే మమ్మల్నినాశనం చేస్తోంది” అని వాపోయాడు.

నిన్న మొన్నటి దాకా నేపాల్‌లో వీధి రాజకీయాలను కార్మిక సంఘాల నాయకులు లేదా మావోయిస్టు కార్యకర్తలు నడిపించేవారు. నేడు టిక్‌టాకర్లు, ఇన్‌స్టాగ్రామర్లు ఆ బాధ్యతను తమదిగా చేసుకున్నారు.

రెండు లక్షల కంటే ఎక్కువ మంది అనుచరులు ఉన్న ఒక యువ ఇన్‌ఫ్లుయెన్సర్ నిషేధానికి కొన్ని రోజుల ముందు రీల్ రూపంలో ఒక వీడియో క్లిప్‌ను పోస్ట్ చేసింది. అందులో నేపాలీ వలస కార్మికులు విమానాశ్రయ క్యూలలో వేచి ఉన్న ఫుటేజీలతో, మంత్రుల పిల్లలు ఐరోపాలో సెలవులు గడుపుతున్న దృశ్యాలను జోడించింది. రీల్‌కు “వారి పిల్లలు విదేశాలలో పార్టీ చేసుకుంటుండగా మేము నరకంలో బతుకుతున్నాం” అనే క్యాప్షన్‌ను జోడించింది.

ఆ రీల్ 48 గంటల్లోపే 10 లక్షల వ్యూస్ సాధించింది. ప్రభుత్వం టిక్‌టాక్ తదితర 25 ప్లాట్‌ఫామ్‌లపై నిషేధానికి రంగం సిద్ధం చేసుకుంటున్న తరుణంలో ఆమె రీల్ అణచివేతకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వంపై ఆగ్రహానికి ప్రతీకగా మారింది.

నిరసనలకు ఇది అంతం కాదు ఆరంభం అని ఐటీ గ్రాడ్యుయేట్, పార్ట్-టైమ్ కోడర్ యుసాన్ మైనాలి తెలిపారు. “ఈ నిరసన మూడురోజుల్లో ముగియవచ్చు, కానీ ఈ సమూహ శక్తి మున్ముందు మహాశక్తిగా అవతరిస్తుంది. మహాశక్తి తోడుగా వచ్చే ఎన్నికలలో సమర్థులైన నాయకులను ఎన్నుకుంటాము. నిరసన నిజమైన ఫలితం అప్పుడే కనిపిస్తుంది” అనే ఆశాభావాన్ని మైనాలి వ్యక్తం చేశారు.

కొన్ని స్వరాలు రాజీపడనివిగా ఉన్నాయి. మొదటిసారి ఓటు వేసిన పద్దెనిమిదేళ్ల సౌరవ్ నిరసనలను కవర్ చేస్తున్న ఒక బ్రిటిష్ విలేకరితో మాట్లాడుతూ “ఇది మా విప్లవం. ఇప్పుడు మా వంతు వచ్చింది. వారు (అధికారంలో ఉన్నవారు) మా తల్లిదండ్రుల సుస్థిరతను దోచుకున్నారు, కానీ మా భవిష్యత్తును దోచుకోలేరు” అని అన్నాడు.

అతని వెనుక, చేతితో గీసిన బోర్డు మీద “మీరు టిక్‌టాక్‌ను నిషేధించారు. కానీ మా ఆగ్రహాన్ని నిషేధించలేరు” అని రాసి ఉంది.

చాలామంది యువ నేపాలీలు ఈ నిరసనలను సోషల్ మీడియాను కాపాడుకోవడం గురించి కాకుండా తమ గౌరవాన్ని తిరిగి పొందడానికి ఉపయోగపడేవిగా భావించారు. వారి దృష్టిలో సోషల్ మీడియా వేదికలు గౌరవాన్ని తిరిగి పొందడంలో వినియోగించే ఉపకరణాలు మాత్రమే. వారి దృష్టిలో పాత తరం నాయకులు గణతంత్రాన్ని సొంత ప్రైవేట్ క్లబ్‌గా భావించేవారు. అలాంటి నాయకులు తమను విస్మరించడం యువనేపాలీల ఆగ్రహానికి దారి తీసింది.

జర్నలిజం విద్యార్థిని ఆయుషా థాపా మాటల్లో ఆశ, నిరాశ రెండూ వినిపించాయి. “మా ప్రధాన అజెండా అవినీతికి వ్యతిరేకంగా ఉంది. కానీ మా అజెండాను ఆషామాషీగా తీసుకున్న కొన్ని సమూహాలు మమ్మల్ని పక్కదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నాయి.

రాజీవ్ అహానికి

అది 1988 డిసెంబర్ నెల. అప్పటి భారత ప్రధాని రాజీవ్ గాంధీ భార్య సోనియాగాంధీతో కలిసి అధికార పర్యటనలో నేపాల్ వెళ్లారు. అక్కడ కత్మాండు లోని పశుపతినాథ మందిర దర్శనానికి వెళ్లాలనే కోరికను వెలిబుచ్చారు. “హిందువైన మీరు నిరభ్యంతరంగా దర్శనం చేసుకోవచ్చు. కానీ క్రైస్తవురాలైన మీ భార్యకు ఆలయ ప్రవేశం కుదరదు” అని ఆలయ అధికారులు స్పష్టం చేశారు.రాజీవ్ అప్పటి నేపాల్ రాజు బీరేంద్రను అడిగారు. రాజు బీరేంద్ర ఆలయ నియమాలను తాను కూడా అతిక్రమించ లేనని తనను క్షమించమని అన్నారు. భారత్ ప్రధాని నేపాల్ మీద పగబట్టారు. సర్వనాశనం చెయ్యాలని నిర్ణయించు కున్నారు.

ఈ రోజు అంచనాలకు, వాస్తవికతకు మధ్య పెనుగులాట జరుగుతున్నట్టు నాకు అనిపించింది. ఒక స్పష్టమైన నాయకత్వం ఉన్న పక్షంలో(నిరసనలకు) అది మరింత బలంగా ఉండేది. అయినప్పటికీ, మా శక్తిని ఎవరూ కొనలేరు.. నియంత్రించలేరు" అని తెలిపింది.

ఆమె వ్యాఖ్యలు ఒక వైరుధ్యాన్ని నొక్కి చెబుతున్నాయి. ఎలాంటి నాయకత్వం లేకుండా సహజసిద్ధంగా పుట్టుకొచ్చిన ఈ ఉద్యమాన్ని మరొకరు(ముఖ్యంగా రాజకీయనాయకులు) వారి చేతుల్లోకి తీసుకోవడం, తమదిగా చెప్పుకోవడం చాలా కష్టమైన పని. అదే సమయంలో ఈ ఉద్యమం తీరుతెన్నులు చూస్తుంటే దీన్ని తునాతునకలు చేయడం చాలా సులభం అనిపిస్తుంది. అందుకనే ఏ రాజకీయ పార్టీ కూడా జన్-జడ్ ఆగ్రహాన్ని సొంతం చేసుకున్న దాఖలాలు కనిపించలేదు.

నిరసనలు రాజధానికే పరిమితం కాలేదు. పోఖారాలో, యువకులు "మీపై విశ్వాసం వీగిపోక మునుపే అవినీతిని అంతం చేయండి" అని రాసిన ప్లకార్డులను ప్రదర్శించారు. ధరణ్‌లో ప్రదర్శనకారులు నిషేధం గాలిసోకని పెద్ద పేరు లేని యాప్‌లలో తమ నిరసనల కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం చేశారు. ప్రభుత్వ సెన్సార్‌షిప్‌ను అపహాస్యం చేశారు.

వీపీఎన్ డౌన్‌లోడ్‌లు రాత్రికి రాత్రే పెరిగాయి. గ్రూపులు టెలిగ్రామ్, సిగ్నల్, డిస్కార్డ్ వంటి గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లకు కూడా మారాయి. వాటి ద్వారానే దేశానికి తదుపరి తాత్కాలిక ప్రధానమంత్రి ఎంపిక కావడం గమనార్హం. ఒక విద్యార్థి లైవ్ స్ట్రీమ్‌లో మాట్లాడుతూ "వారు(ప్రభుత్వం) మా యాప్‌లను నిషేధించారు, కానీ మేము వీపీఎన్‌లతో పుట్టి పెరిగామనే విషయాన్ని వారు మర్చిపోయారు. మేము వారి కంటే తెలివైనవాళ్లం" అని అన్నాడు.

డిజిటల్ మీడియాతో పాటుగా ఉద్భవించిన జన్-జడ్‌ను అడ్డుకోవడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నం వారి దృఢ సంకల్పాన్ని మరింత కఠినతరం చేసింది. వారి నిరసన నిశ్శబ్దంలోకి అదృశ్యమయ్యే బదులు, హ్యాష్‌ట్యాగ్‌లు గ్రాఫిటీ, పోస్టర్లు, వీధి నినాదాల రూపం దాల్చింది. ఈ యువ గళాల స్వరాల నుంచి పుట్టుకొచ్చేది ఒకే మ్యానిఫెస్టో కాదు, కొత్త రాజకీయ వ్యాకరణం. ఇది మీమ్ సంస్కృతిని వీధి నిరసనతో, వ్యంగ్యంతో, ఆవేశంతో, ఆకాంక్షను ద్వేషంతో కలుపుతుంది. ఇది గత సిద్ధాంతాల పట్ల అసహనాన్ని ప్రదర్శిస్తుంది. అయినప్పటికీ జవాబుదారీ తనం కోసం గట్టిగా పట్టుబడుతోంది.

ఈ యువ నేపాలీలు తమను తాము పెద్ద భౌగోళిక రాజకీయ క్రీడలో పావులుగా లేదా పాత పార్టీల సైనికులుగా భావించరు. వారు తమను తాము మోసం చేసిన ప్రజాస్వామ్యానికి నిజమైన వారసులుగా భావిస్తారు. దానిని తిరిగి పొందాలని వారు దృఢంగా నిశ్చయించుకున్నారు.

ఆ కోణంలో, ఓలి పతనం కేవలం పాలన మార్పు కాదు. 21వ శతాబ్దంలో, యువ పౌరులను పట్టించుకోని ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాగించలేదని ఇది గుర్తు చేస్తుంది.

జన సమీకరణలో సరికొత్త ధోరణి

ప్రభుత్వం 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను నిషేధిస్తున్నట్లు ప్రకటించిన రెండు లేదా మూడు రోజుల్లోనే, కఠ్మాండు, పోఖారా, ధరణ్, బిరాట్‌నగర్ లలో ప్రదర్శనలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి.

నోటి మాట, వీపీఎన్-ఆధారిత సందేశాలు, ప్రభుత్వాన్ని ఎగతాళి చేసే వైరల్ రీల్‌ల ద్వారా జన సమూహం ఏర్పడింది. నిరసనలకు దారితీసిన ఫిర్యాదులు స్థానికంగానే ఉన్నాయనడంలో సందేహం లేదు. అవినీతి కుంభకోణాలు, నియామకాల్లో బంధుప్రీతి, అవకాశాల కొరత, ఆర్థిక అసమానత, దీర్ఘకాలిక నిరుద్యోగం నేపాల్‌ను సంవత్సరాలుగా వెంటాడుతున్నాయి.

కఠ్మాండులోని ఒక యువ నిరసనకారుడు ది కఠ్మాండు పోస్ట్‌తో మాట్లాడుతూ "మేము అమెరికా లేదా చైనా కోసం వీధుల్లోకి రాలేదు. ప్రతీ రాజకీయ

నేపాల్ నాశనం!

రాజీవ్ ఢిల్లీకి వచ్చిన వెంటనే మన గూఢచారి సంస్థ రీసెర్చ్ అండ్ ఎనాలసిస్ వింగ్-ఆర్ఏడబ్ల్యూ ద్వారా నేపాల్‌లో రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 1989లో జన ఆందోళన్ జరిగేట్లు చేశారు. కోల్‌కతా ద్వారా నేపాల్‌కు సరకుల రవాణాను ఆపేశారు. అక్కడి ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీశారు. దేశ రాచరికాన్ని కూల్చేందుకు మావోయిస్టు నాయకుడు ప్రచండకు (అసలు పేరు పుష్ప కమల్ దహల్) మద్దతు ఇచ్చారు. 1991లో దుర్మరణం చెందారు.సోనియా గాంధీ తన ఇటలీ మాఫియా పద్ధతిలో ఆట మొదలు పెట్టారు. ఆర్ఏడబ్ల్యూ ద్వారా ప్రచండకు సహాయం చేశారు. ప్రచండను ఢిల్లీలో తమ రక్షణలో ఉంచుకున్నారు. ఆయన దేశ రాజధానిలో జరిగే సమావేశాలకు మారువేషంలో సైకిల్ మీద వచ్చేవారు.

జూన్ 1, 2001న యావత్ రాజ కుటుంబం అనుమానాస్పదంగా దుర్మరణం చెందింది. యువ రాజు దీపేంద్ర రాజు బీరేంద్ర, రాణి ఐశ్వర్య, ఇంకా ఏడు మంది రాజ కుటుంబీకులను కాల్చి చంపి తాను కూడా కాల్చుకొని మరణించారనే కథనం విశ్వవ్యాప్తమైంది. స్కాట్లండ్ యార్డు విచారణలో ఆ హత్యలను చూసిన ప్రత్యక్ష సాక్షుల ప్రకారం, ఆరోజున కొంత మంది ముసుగు వ్యక్తులు రాజ ప్రాసాదంలో కాల్పులు జరిపారు. రాజకుటుంబీకులతో పాటు వందలాదిగా సిబ్బంది కూడా దుర్మరణం చెందారు. మృతదేహాలను తరలించేందుకు వీలుగా మరుసటి రోజు కర్ఫ్యూ విధించారు.

రాజీవ్ గాంధీ, సోనియాల అహంకారానికి ఒక రాజ్యం పతనమైంది. కమ్యూనిస్టుల వశమై అధికారం

చైనా తొత్తుల చేతుల్లోకి వెళ్లిపోయింది. నేపాల్ చైనాకు బానిసగా మిగిలిపోయింది.

ఇప్పుడు నేపాల్ ప్రజలు తమ దేశం మళ్లీ హిందూ రాజ్యం కావాలని ఉద్యమం చేస్తున్నారు. దాని ఫలితమే ఇటీవలి విధ్వంసం. కనపడని చెయ్యేదో నడుపుతోంది నాటకం..

చైనా చేతి

జెన్-జడ్ తరహాలో యువతరం చెలరేగి భారతదేశంలో ఓట్ చోరీని అరికడతారని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు ప్రకటించడం అంటే అరాచకత్వానికి స్వాగతం పలకడమే. ఈ పరిణామాన్ని రాహుల్ గాంధీ ఆశిస్తున్నారు. ఈయనకి తోడు సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ కూడా అలాంటి అరాచకం కోసం ఎదురు చూస్తున్నారు. ఇదో యుగళగీతం. పెట్టుబడిదారీ ఆర్థిక విధానానికి ప్రతిక్రియగా సామ్యవాదం వచ్చింది. ఈ రెండు ఇజాలు ప్రజాస్వామ్యాన్ని కాకుండా అంతర్జాతీయ వలసవాదాన్ని నమ్ముకున్నాయి. జిహాదీల వలెనే ఆయుధ విజయాన్ని నమ్ముకున్నాయి. ఇందుకు ఇటీవలి ఉదాహరణలు చైనా, టిబెట్, ఉక్రెయిన్, బాంగ్లాదేశ్‌లు. ఆసియాలో సీఐఏ తన ఆధిపత్యాన్ని చాటుకుంటున్నది. మొన్న కొలంబో, నిన్న బాంగ్లా, ఇవ్వాళ నేపాల్, రేపు ఇండియా... ఇదీ అమెరికా ప్రణాళిక. ఈ భయంకర వ్యూహంలో భారత ప్రతిపక్ష నాయకుడు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణా వంటి దక్షిణ భారత రాష్ట్రాలను అమెరికా కబళించింది. ఏపీలో ఎవాంజలిజం తీవ్రస్థాయికి చేరింది.

నేపాల్ మొన్నటి వరకూ హిందూదేశం. ప్రచండ, ఓలీ వంటి చైనా ప్రేరేపిత ఉగ్రవాదులు ఆ దేశాన్ని ఆక్రమించుకున్నారు. ఇక భవిష్యత్తు ఏమిటి? చట్టబద్ధంగా ఎన్నికైన నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని కూల్చివేయాలని రాహుల్ గాంధీ రాత్రింబవళ్లు ప్రయత్నిస్తున్నారు. దేశభక్తులలో నైరాశ్యం, నిర్లిప్తత పెరిగేటట్టు చేయడానికి ఇవి చాలు.

సమాజవాద పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ ఓట్ చోరీ కొనసాగిన పక్షంలో నేపాల్ అల్లర్లు భారత్‌లో పునరావృత్తం కావాలి అని ఒక ఉన్మాదిలా మాట్లాడారు. అంటే ఏమిటి? అమెరికా గూఢచారి సంస్థ సీఐఏ సంకల్పం భారత దేశానికి కూడా నిప్పు పెట్టడం. అల్లర్లలో నేపాల్ మాజీ ప్రధాని దేవబా భార్య రాజ్యలక్ష్మికి, పార్లమెంటుకు, సుప్రీంకోర్టుకు నిప్పు పెట్టారు. ఈ పనిచేసింది విద్యార్థులేనా? బాలేందుషా అనే 34 సంవత్సరాల యువకుడు చేయించాడు. ఇతడు అర్బన్ టెర్రరిస్టు. 'ఓట్ చోర్' పేరుతో భారత ప్రధానిని అక్రమ మార్గాల్లో పదవి నుంచి తొలగించాలనే కుట్ర మొదలయింది. కాబట్టి రాహుల్, అఖిలేశ్ ఇలాంటి అరాచకత్వాన్ని ఆహ్వానిస్తున్నారా?

ఇక్కడ ఒక తర్కం ఉంది. 15 సంవత్సరాల క్రితం చైనా ప్రచండ అలియాస్ భట్టారాయ్ అనే పేరు గల ఒక ఉగ్రవాదిని కీలుబొమ్మగా వాడుకొని నేపాల్‌లోని రాజరికాన్ని కూలదోసింది. ఆనాటి నుంచి నేటి ఓలీ శర్మ వరకు వీరంతా చైనా తొత్తులే. ఇప్పుడు అమెరికా చైనా మీద ఈ విధంగా ప్రతీకారం తీర్చుకున్నది. 'మాకీ బూటకపు ప్రజాస్వామ్యం వద్దు. నాయకుడు తన మేనల్లుడిని నియమించుకుంటాడు కాబట్టి, మాకు ఉద్యోగాలు దొరకవు కాబట్టి, మా గొంతును ఎవరూ వినరు కాబట్టి మేము వీధుల్లోకి వచ్చాము"అని అన్నాడు.

నేపాల్ నిరసనలు ఎన్నికల దొంగతనం లేదా ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందనే ఆరోపణల చుట్టూ రూపొందించుకోలేదు. దొంగిలించిన బ్యాలెట్ నుండి ప్రజాస్వామ్యాన్ని కాపాడటం డిమాండ్ కాదు, కానీ ఇప్పటికే ఉనికిలో ఉన్నప్పటికీ దానిని అందించడంలో విఫలమైన ప్రజాస్వామ్యం నుండి జవాబుదారీతనం కోరడం నుంచి పుట్టుకొచ్చాయి.

ఈ ఉద్యమానికి మూలం సోషల్ మీడియాపై పూర్తి నిషేధం. అది ఒక్క అగ్గిపుల్లలా పనిచేసింది. సంవత్సరాల తరబడి అసమానత, నిరుద్యోగం, రాజకీయ స్తబ్ధతపై జన్-జడ్‌లో పేరుకుపోయిన అసంతృప్తిని, ఆగ్రహాన్ని నిరసనల రూపంలో రగిలించింది.

నిరసనకారులు పాత రాజకీయ పార్టీలను లేదా తెలిసిన అధికార దళారులను అదేపనిగా తిరస్కరించారు. ది కఠ్మాండు పోస్ట్‌లో వచ్చిన నివేదిక ప్రకారం, యువ ప్రదర్శనకారులు ప్రతిపక్ష నాయకులు తమ ర్యాలీలకు సహకరించడానికి చేసిన ప్రయత్నాలను తోసిరాజన్నారు. వారి నినాదాలు ఒక వర్గానికి వ్యతిరేకంగా కాకుండా, మొత్తం రాజకీయ వ్యవస్థకు వ్యతిరేకంగా ఉన్నాయి.

టిక్‌టాక్ లైవ్‌లో 21 ఏళ్ల ఇంజనీరింగ్ విద్యార్థి మాట్లాడుతూ "మాకు కాంగ్రెస్ లేదా యుఎంఎల్ లేదా మావోయిస్టులు అవసరం లేదు. దశాబ్దాలుగా అధికారంలో ఉన్నవారు పూర్తిగా విఫలమయ్యారు. మేము వారి కాపలా సైనికులుగా ఉండము" అని అన్నాడు.

అన్ని పాలన మార్పులు కుట్రలు కావు. నాయకులు తమ పౌరుల నిరాశలను పట్టించుకోనప్పుడు కొన్ని సహజంగా పరిణామం చెందుతాయి. నేపాల్ జన్-జడ్ పూర్తిగా తరువాతి వర్గానికి చెందినవి.

లలిత్‌పూర్‌లోని ఒక విద్యార్థి నిరసనకారుడు స్థానిక విలేకరితో మాట్లాడుతూ, "మేం మా భవిష్యత్తు కోసం రోడ్ల మీదకు వచ్చామే తప్ప అమెరికా లేదా చైనా కోసం రాలేదు. మా దేశం విచ్ఛిన్నమైందని మాకు మరెవరూ చెప్పాల్సిన అవసరం లేదు" అని నిర్మొహమాటంగా చెప్పాడు.

ఇతర చోట్ల అశాంతి సృష్టించిన తీరులా కాకుండా నేపాల్ నిరసన పదజాలం స్పష్టంగా దేశీయంగా ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగాలలో బంధుప్రీతి, అంతులేని విద్యుత్ కోతలు, రోడ్డు కాంట్రాక్టులు సంవత్సరాల తరబడి ఆలస్యం కావడం, రాజకీయ నాయకులు పార్లమెంటును ప్రైవేట్ క్లబ్ లాగా చూడటం వంటి ఫిర్యాదులకు అది వేదికగా మారింది.

నాయకుడు లేని ఉద్యమం నిజంగా అస్పష్టంగా మారవచ్చు. కానీ నేపాల్ విషయంలో నాయకత్వం లేకపోవడం కచ్చితంగా ముఖ్య విషయం. ఇది 1990ల నుండి తమలో తాము అధికారాన్ని తిరిగి పొందుతున్న కాంగ్రెస్, యుఎంఎల్ , మావోయిస్టుల వంటి పాత ముఖాలపై తరతరాలుగా జరుగుతున్న తిరుగుబాటును ప్రతిబింబిస్తుంది. నిరసనకారులు కొత్త నాయకులు ఉద్భవించే వరకు వేచి ఉండటం లేదు. తమ ముందు ఉన్న సమస్య రాజకీయ వర్గమే అని స్పష్టం చేశారు.

50,000 మంది టిక్‌టాక్ అనుచరులతో ఉన్న

నుంచి అమెరికా పిడికిలికి..!

రాజరికం ముద్దు' అంటున్నారు రాజా జ్ఞానేంద్ర. అమెరికా ఆసియాకు, మధ్య ప్రాచ్యానికి నిప్పు పెట్టి చోద్యం చూస్తున్నది. ఇక డొనాల్డ్ ట్రంపు కంపు రాజకీయాలను ఎదిరించే వీరుడే ప్రపంచంలో లేడా? ఇరాక్, హైతీ, ఖతార్, ఇరాన్ పాలకులు హతమై పోయారు. ఉక్రెయిన్‌ను రావణకాష్టంగా మార్చారు. ఇంత జరిగినా కూడా ఇంకా మేం సమ్మాలా విశ్వశాంతి వస్తుందని?

అమెరికా గూఢచారి సంస్థ సీఐఏ పన్నిన వ్యూహాల ముందు ప్రపంచం చిత్తు అవుతున్నది. రష్యాకు కేజీబీ అనే సంస్థ ఉంది. మరి భారత్ 'రా' మాటేమిటి? పాకిస్తాన్, నేపాల్, బాంగ్లాదేశ్, కొలంబో, మణిపూర్–ఇట్లా పంచాగ్నిమధ్యంలో భారత్‌ను పడవేసింది సీఐఏ. ఇండియాలో షహీన్ బాగ్, విద్యార్థులు, ఓట్ చోర్ ఆందోళనలను సృష్టిం చింది. సంజయ్ ఝా, మణిశంకర్ అయ్యర్, కపిల్ సిబాల్, డిఎంకె స్టాలిన్ వంటి వారిని పావులుగా వాడుకుంటున్నది.

నేపాల్‌లో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, మాదక ద్రవ్యాల విక్రయం వాడకం, చైనా జోక్యం పెరిగిన మాట వాస్తవమే. సీఐఏ విద్యార్థులను ఇంధనంగా తాజా మారణహోమంలో వాడుకుంది. బాంగ్లా దేశ్‌లో యూనస్ పాత్రను నేపాల్‌లో బాలేందు పోషిస్తున్నాడు. అమెరికా, చైనా ప్రపంచ ఆధిపత్యం కోసం సాగిస్తున్న విషక్రీడలో నేపాల్, ఖతార్, బాంగ్లా, బెలూచీ, సింహళం వంటివి ఇప్పటికే నలిగిపోయాయి. ఇప్పుడు మోడీ, అమిత్ షా ఏం చేయనున్నారు?

ఇక్కడ ప్రపంచం గుర్తించని మరొక ముఖ్యమైన అంశం ఉంది. చైనా నేపాల్ మాజీ ప్రధాని శర్మను కీలుబొమ్మగా వాడుకుంది. భారత్‌కు వ్యతిరేకంగా రెచ్చ గొట్టింది. కరోనా సృష్టించింది చైనా. కాని ఓలీ మాత్రం 'భారత్ నేపాల్‌లోకి కరోనాను తెచ్చి పెట్టింది' అని ప్రచారం చేశారు. అలాగే చైనా 'రిజర్వేషన్ల' పేరుతో బాంగ్లాదేశ్‌లో అల్లర్లు రేపి హసీనాను గద్దె దించింది. నేటి బాంగ్లాదేశ్ ఉగ్రవాద ప్రభుత్వం మొత్తం భారత ఈశాన్య రాష్ట్రాలను పేల్చి వేస్తామని బహిరంగంగానే ప్రకటించింది. ఓలీ పతనానికి ఎవరూ కంటతడి పెట్టనక్కరలేదు. కాని పెనం నుండి పొయ్యిలోకి అన్న సామెత చందంగా నేపాల్ చైనా గుప్పిట్లో నుండి అమెరికా ఒడిలోకి చేరుతున్నది. పాక్, మయన్మార్, నేపాల్ దేశాల్లో సైనికదళాలదే ఇష్టారాజ్యం.

'అడవిని నరుకును గొడ్డలి అడవి కొమ్మతోనే దేశమును జయింపవచ్చు దేశీయులతోనే'

జెన్ జెడ్ ఘంటాఘర్ చౌరస్తా వద్ద "ఓలీ చోర్.. గద్దీ ఛోడ్' అంటూ చేసిన నినాదాలు ఆ ప్రాంత మంతటా ప్రతిధ్వనించాయి. వీరు 1998–2012 మధ్య జన్మించినవారు. 'ప్రచండ జీవితాన్ని అనుభ విస్తుంటే మేము వీధుల్లో బిచ్చమెత్తుకుంటున్నాం' అని ఆక్రోశించారు. అంటే కమ్యూనిస్టుల నిజస్వరూపం అధికారంలోకి వచ్చిన తర్వాత బయటపడింది. ఓలీ చైనా ఏజెంటు, భారత్ వ్యతిరేకి. డొనాల్డ్ ట్రంప్ దీనిని వ్యూహాత్మకంగా ఉపయోగించుకున్నారు.

జెన్ జెడ్ వెనుక సీఐఏ ఉంది. వీరి డిమాండ్ నేపాల్ రాజ్యాంగాన్ని రద్దు చేసి కొత్త రాజ్యాంగం రాయడం. కమ్యూనిస్టు పాలనలోని అవినీతిని బహిర్గతం చేయడం. జైళ్ల తలుపులు బద్దలు కొట్టి 1300 మంది కరుడుకట్టిన నేరగాళ్లను విడిపించడం మామూలు విద్యార్థి యువత చేసే పని అని భావించలేం. నిస్సందేహంగా ఇది అమెరికా ఆడిస్తున్న నాటకం. రాజా జ్ఞానేంద్ర నేతృత్వంలో కొంతకాలం క్రితం 'మాకు ప్రజాస్వామ్యం వద్దు, రాజరికం ముద్దు' అంటూ ఉద్యమం నడిచిన విషయం జ్ఞాపకం ఉందా?



ప్రొ. ముదిగొండ శివప్రసాద్

విశ్రాంత ఆచార్యుడు

19 ఏళ్ల ఇన్‌ఫ్లుయెన్సర్ ఒక వైరల్ క్లిప్‌లో మాట్లాడుతూ "మీ నాయకుడు ఎవరు?అని అందరూ మమ్మల్ని అడుగుతున్నారు. మా నాయకుడు ఎవరో కాదు మా నాయకుడు నిరాశ. మా నాయకుడు నిరుద్యోగం. మా నాయకుడు మేమందరం అనుభవిస్తున్న నమ్మక ద్రోహం అని చెబుతున్నాను" అని అన్నాడు.

నేపాల్ నిరసనలు తొలి రోజుల్లో శాంతియుతంగా జరిగాయి. పోలీసులు విద్యార్థులపై లాఠీచార్జి చేసి వందలాది మందిని అదుపులోకి తీసుకోవడంతో నిరసనలు తీవ్రతరం అయ్యాయి. హింస చెలరేగింది.

అయితే చాలా మంది నిరసనకారులు హింసాత్మక మలుపును తిరస్కరించారు. స్థానిక టిక్‌టాకర్లు, విద్యార్థి నిర్వాహకులు సంయమనం పాటించాలని కోరారు. యువజనం సమష్టిగా చేసిన ప్రముఖ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో, "మనం మన పొరుగువారి ఇంటిని తగలబెడితే, మన ఆగ్రహాన్ని మనమే తగల బెట్టుకున్నవుతుంది. మనల్ని నేరస్థులుగా పిలవడానికి వారికి (ప్రభుత్వానికి) అవకాశం ఇవ్వకండి" అని ఉంది. విదేశీ శక్తులు అస్థిరతను ఉపయోగించు కోవడానికి ప్రయత్నించవచ్చు. హింస ఉద్యమం నైతిక స్పష్టతను క్లిష్టతరం చేస్తుంది. అవినీతి, అసమానత, తరతరాల నమ్మకద్రోహంతో అలసి పోయిన సమా జపు మండుతున్న మానసిక స్థితిని ఒకే ఒక విధానం (సోషల్ మీడియా నిషేధం) మరింత ఎగదోసింది.

నేపాల్‌లో నిరసన విచ్ఛిన్నమైన రాజకీయ వ్యవస్థకు వ్యతిరేకంగా ఒక తరం తిరుగుబాటు. కఠ్మాండు వీధుల్లో వెల్లువెత్తిన ఆగ్రహం అవినీతి, అసమానతల మధ్య ప్రజాస్వామ్యాన్ని వాగ్దానం చేసి మాట మరిచిన నాయకుల ద్రోహ భావనలో పాతుకుపోయింది.

నేపాల్ నేడు సంకేత్మాక పునర్వ్యవస్థీకరణ, నిజమైన సంస్కరణలకు మధ్య ఒక కూడలిలో ఉంది. కొత్తగా అధికార దండం చేపట్టిన నాయకులు ఎటువైపు మొగ్గు చూపుతారు అనేది దేశ సుస్థిరతను, ప్రజాస్వామ్య విశ్వసనీయతను నిర్ణయిస్తుంది.

– జాగృతి డెస్క్

భాగం-5

మార్క్సిజం-శ్రీరామరాజ్యం



దర్శనము - తత్త్వము

భారతీయుల తత్త్వశాస్త్రాన్ని దర్శనాలని పిలుస్తారు. వీటిని ప్రతిపాదించిన రుషులు తమ స్వీయానుభవాలనుంచి రచించలేదు. కానీ పాశ్చాత్యుల తత్త్వశాస్త్రాలపై ఆయా తాత్త్వికుల జీవన ప్రమాణాలు అధిక ప్రభావాన్ని చూపించాయి. కనుకనే అవి కాలపరీక్షకు తట్టుకోలేక, ఇతరులు కొట్టివేయడానికి అవకాశం ఇచ్చాయి. కానీ భారతీయ దర్శనశాస్త్రాలు అటువంటివి కావు.

గ్రీకుభాషలోని 'ఫిలాసఫస్' అనే మాటకు శబ్దజ్ఞానము, ప్రేమ అనే అర్థాలున్నాయి. ఆ మాటనుంచే ఆంగ్లభాషలో 'ఫిలాసఫీ' అనే మాట వాడుకలోకి వచ్చింది. దీనికి విస్తారమైన మీమాంస లేదా విశ్లేషణ అని అర్థం. అయినప్పటికీ విషయము, విశేషాలను సంక్షిప్తంగా విశ్లేషించడానికి కూడా 'ఫిలాసఫీ' అనే మాటను వాడుతుంటారు. ఈరోజుల్లో తత్త్వశాస్త్రానికి సంబంధించిన వివిధ శాఖలకు కూడా ఫిలాసఫీ అనే పదాన్ని జోడించి చెబుతున్నారు. చాలామంది ఆధునిక పాశ్చాత్య విద్వాంసులు, ముఖ్యంగా కమ్యూనిస్టులు జీవనశైలిని, దృక్పథాన్ని చూపేదే తత్త్వశాస్త్రమని నమ్ముతున్నారు. వారి అభిప్రాయం ప్రకారం తత్త్వశాస్త్రం గతితార్కికతను సూచించేదే.

కాలాల నడుమ జరిగిన పోరాటాల నుంచే వారి తాత్త్వికత పుట్టుకొచ్చింది. ఈ క్రమంలో తత్త్వశాస్త్రానికి, దాని రూపకర్తల జీవితంలో ఎదురైన సంఘటనలతో కూడా సంబంధం ఉంటుంది. ఉదాహరణకి ప్లేటో రాజకుటుంబానికి ఉపాధ్యాయునిగా వ్యవహరించినవాడు. కనుక, ఆయన తత్త్వంలో రాజసంబంధమైన విషయాలు అనివార్యంగా కనిపిస్తాయి. హెరాక్లిటస్ (6వ శతాబ్దికి చెందిన గ్రీకు తత్త్వవేత్త) దళితవర్గాల్లో జన్మించాడు. దళితులలోని తత్త్వబోధకులకు తమను తాము మధ్య తరగతిలోనికి పరివర్తన చెందించడం ధ్యేయంగా ఉంటుంది కనుక, ఆయన తత్త్వం పరివర్తనను గురించి బోధిస్తుంది. హెలూమూసియస్ మధ్యతరగతికి ప్రతినిధి. కార్లమార్క్స్ శ్రామిక వర్గం పెరుగుతున్న సమయంలో జీవించాడు. వాటినిబట్టే వారి తత్త్వ ప్రతిపాదనలు కూడా రూపుదిద్దుకున్నాయి. విప్లవాలు అసాధారణంగా చెలరేగుతున్న కాలంలో మార్క్స్ జన్మించాడు. పర్యవసానంగా ఆయన జీవనం విప్లవపంథాలో నడిచింది. ఆయన తత్త్వబోధ కూడా అలాగే సాగింది.

ఈ రకమైన తత్త్వవిచారణను దర్శనంగా చెప్పలేం. ఎందుకంటే ఇందులో భావోద్వేగాలే ప్రధానంగా ఉంటాయి. భావోద్వేగాలలో కొట్టుకుపోతే అవే పరిస్థితులు ఆలోచనలను ప్రభావితం చేస్తాయి కనుక, వాటిలోని వాస్తవికతను సందేహించాల్సి వస్తుంది. పిత్తరోగం కలిగిన వాడి నాలుకకు బెల్లంలోని తీపి తెలియనట్లే ఇది కూడా సహజమే. కామెర్లు వచ్చిన కళ్లకు శంఖం కూడా పసుపురంగులోనే కనిపిస్తుంది.

కామి అయినవాడు ఈ జగత్తును భోగోపకరణంగా భావిస్తాడు. జ్ఞాని అయినవాడు అంతటా బ్రహ్మమునే దర్శిస్తాడు. ఉప్పు డబ్బాల్లో నివసించే చీమ మిఠాయి డబ్బాలో చేరినా... దాని ఒంటికి అంటుకున్న ఉప్పుకణాలను వదిలించుకోకుండా ఆ తీపిని అనుభవించలేదు. సరిగ్గా ఇదే విధంగా తపస్సు, సదాచారం, నిస్పృహ లేదా యోగాభ్యాసం మొదలైన వాటి సాయంతో రాగం - ద్వేషం, సమాపత్తి - విపత్తి, వ్యక్తిగత జీవన పరిస్థితులు - వాతావరణ పరిస్థితుల కంటే అతీతమైన స్థాయిలోకి వెళ్లలేకపోతే సూక్ష్మ విషయాలకు సంబంధించిన యదార్థజ్ఞానం పొందడం క్లిష్టమే కాదు... అసంభవం కూడా అవుతుంది.

భారతీయుల దృష్టిలో మీమాంస అనేది పవిత్రమైనది. దానిలో కర్మ - బ్రహ్మ వంటి పవిత్ర వస్తువుల మధ్య విచారణ కనిపిస్తుంది. దీనినే జిజ్ఞాస అని కూడా పిలుస్తారు. ఇక వస్తుతత్త్వం పరమసత్యాన్ని నిర్దేశించేదిగానూ, పరమాత్మ అనుభవాన్ని కలిగించే విచారధారగానూ ఉంటుంది. దీనినే మనం దర్శనం అని పిలుస్తుంటాం. దర్శనం అనే పదానికి 'దృశ్యతే వస్తు యథాత్మ్యం అనేన ఇతి దర్శనమ్' అని వ్యుత్పత్తి. అంటే ఏ ప్రమాణాల ద్వారా ఆత్మ-అనాత్మల గూర్చిన జ్ఞానం కలుగుతుందో దానిని దర్శనశాస్త్రం అని పిలుస్తారు. ప్రమాణం అనేది అజ్ఞాతంగానూ ఆజ్ఞాపించేదిగానూ ఉంటుంది. కర్మలు లేకుండా చేసేది కాదు.

జ్ఞానం అనేది కర్మ వలె మన అధీనంలో ఉండేది కాదు. కర్మ చేయడం, చేయకపోవడం, చర్యకు ప్రతిచర్యగా కర్మ చేయడంలోనే మానవుడికి స్వతంత్రం ఉంటుంది. కానీ జ్ఞాన సంబంధంగా ఇటువంటివి ఎప్పుడూ సాధ్యపడవు. దర్శన ప్రమాణం - పరతంత్రమై ఉంటుంది. అట్టి ప్రమాణాలలో అనురోధించేవి, విరోధించేవి కూడా ఉండవచ్చు. వాటిలో ప్రత్యక్షం, అనుమానం, ఆగమం ముఖ్యమైనవి.

కాగా నేను ఎవరు? ఎక్కడి నుంచి వచ్చాను? ఈ విశ్వం ఏమిటి? వంటి విషయాలను గురించి ధ్యానం చేయడం లేదా అన్వేషణ కూడా దర్శనమే అని కొందరి అభిప్రాయం. అదేవిధంగా మరికొందరు పండితులు ప్రకృతిలోని వైవిధ్యాన్ని, దాని పనితీరును, దానియందున్న ఏకతను పరిశీలించడం కూడా దర్శనమే అని చెప్పారు. వీరి అభిప్రాయాల్లో పాక్షికంగా సత్యం ఉంది. అయితే అన్ని దర్శనాలనూ అన్ని విషయాలలోనూ ఒకేవిధంగా మనం అంగీకరించాల్సిన పని లేదు. గుడ్డివాళ్లు ఏనుగును తడిమి చూసినప్పుడు... వారు ఏ భాగాన్ని తడిమారో ఆ భాగాన్ని మాత్రమే వర్ణించగలుగుతారు. ఇది కూడా అలాంటిదే.

విశేషించి పాశ్చాత్య తత్త్వశాస్త్రం విషయంలో ఇలాంటి అనేక వైరుధ్యాలున్నాయి. భారతీయ దర్శనాలలో ఇవి మరీ ఎక్కువగా కనిపించవు. కారణం వీటికి అనాది అయిన అపౌరుషేయాలైన వేదాలు, వాటిపై ఆధారపడిన శాస్త్రాలు, యౌగికమైన ఋతంభరా ప్రజ్ఞ, అదేవిధంగా లౌకికంగా ప్రత్యక్ష అనుమాన ప్రమాణాలు మూలంగా ఉంటాయి.

(వచ్చేవారం : సృష్టి ఎలా మొదలైంది?)

హిందీమూలం : కరపాత్రీ స్వామి
అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ

భారతజాతికి విజయదశమి సందేశం

ప్రపంచంలో అనాది నుండి నేటివరకు ఒకే ఆదర్శం కోసం జీవిస్తున్న జాతులు తక్కువ. పూర్వయుగంలో కొన్ని దశాబ్దులు పేరు పొంది ఆ తరువాత కాల గోళంలో లీనమైపోయిన జాతులు న్నాయి. ఆనాటి నుంచి నేటివరకు ఒకే భూభాగంలో నివసిస్తున్న, అనేక కారణాలతో వచ్చి పడుతున్న విపరిణామాలకు తట్టుకోలేక, ఆయా మార్పుల మూసలో అసలు రూపం చెడిన జాతులు కూడా కొన్ని ఉన్నాయి. నిన్న మొన్న గుడ్లు తెరచి నేటికీ ఒక నిశ్చితాదర్శాన్ని ఆకళించుకోలేక నిలకడలేక అలమటిస్తూ ఉన్న మానవ సమూహాలు కూడా ఉన్నాయి.

ఇందుకు కారణం ఆయా జాతులు ఆయా కాలాలలో అవలంబించిన ఆదర్శాల లోపమే కావచ్చు. లేదా దాని అనుచరుల లోపం కూడా కావచ్చు. కాని పూర్వ సంస్కృతులని పేరు పొందిన ఆయా ప్రాచీన వైభవాలన్నీ శతాబ్దాల బరువుతో కుదించుకుపోయి రూపురేఖలు కోల్పోయి చరిత్ర పుటల్లో, అక్షరాల్లో మాత్రమే కన్పిస్తున్నాయి. వాటి స్థానే ప్రపంచమంతటా కొత్త కొత్త నినాదాలూ– సాంఘికంగా, ఆర్థికంగా, ధార్మికంగా కొత్త కొత్త మార్పులూ రోజుకో రూపం ధరిస్తూ మానవ మేధస్సును చికాకుపరుస్తున్నాయి. ఈ భావ సంఘర్షణలో పడి మానవుడు ఎటూ దారి కానక జీవితానికి ఒక లక్ష్యమేర్పరచుకోలేక తపిస్తున్నాడు.

కానీ భారతదేశంలో మాత్రం అనాదిగా ఉన్న ఒక ఆదర్శానికి నేడూ హారతులు పట్టేవారు కన్పిస్తున్నారు. మన పూర్వ పురుషులు చేసిన ప్రయత్నం, పరిశ్రమ ఫలించి, వారి త్యాగం, విజయం పొంది హైందవ జాతికి నేటికీ ఒక ఆదర్శాన్ని చూపెడుతున్నది! భూమి పుట్టి సూర్యుని చుట్టూ నేటివరకు ఎన్నిసార్లు తిరిగిందో! ఎన్ని వసంతాలు ఈ లోపులో దొర్లిపోయాయో! అంతులేని ఈ పరిభ్రమణంలో ఎన్ని మార్పులు– ఎన్ని విప్లవాలు వచ్చాయో! నేటికీ ఏదో రూపంలో భారతీయులకు ఆదర్శం అంటూ ఉన్నది. భారతీయులకు స్థిరపడిన జీవితమూల్యాలు ఉన్నాయి.

ఈజిప్టు, బాబిలోనియా, పర్షియా, రోమ్, చైనాల సంస్కృతీ సభ్యతలు క్రీస్తుకుపూర్వం చాల పేరు పొందాయి. ఐరోపా దేశాలు ఆయా సంస్కృతులకు కొంత కాకున్నా కొంతైనా రుణపడి ఉన్నాయి. అయినా ఆ సంస్కృతులన్నీ ఇప్పుడు 'పురాతనం' అయినాయి. అలాంటప్పుడు ఆ సంస్కృతులన్నిటికన్నా ప్రాచీనమైనదనే కీర్తి పొందిన భారతీయ సంస్కృతి ఇంకా ఒక రూపంలో ఉండడానికి కారణం ఏమిటి? ఏ మార్గాన నడుస్తూ ఇన్ని అవాంతరాలనూ, ఇన్ని మిట్ట పల్లాలనూ అధిగమించి నేటికీ పయనిస్తున్నదీ భారతజాతి?

ఈ ప్రశ్నకు సమాధానమే మన జాతీయ మహోత్సవమైన విజయదశమి ప్రబోధిస్తున్నది. కల్పాంతర కాలం నుంచి నేటివరకు ప్రతి యేటా శరత్కాలం తెచ్చే మాధుర్యంతోపాటు విజయదశమి కూడా అదే సందేశాన్ని అందుకొమ్మని మనను ఆహ్వానిస్తున్నది. అందుకే విజయదశమి మన భారతీయ సంస్కృతికి సజీవసాక్షిగా మన జాతి జీవితాన్ని అచ్చంగా చూపే అద్దంగా మనలోని తామస భావాలనూ, ఆసుర భావాలనూ వ్రేళ్లతో పెకలించే శక్తిగా కన్పిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే విజయదశమి చరిత్ర మన చరిత్ర– మన దైన భారతీయ చరిత్ర – విజయదశమి ఇచ్చే సందేశం మన జాతికి చిరంతనమైన సందేశం.

చరిత్రలో ఎన్నిసార్లు ఈ విజయదశమి తన విజయకేతనాన్ని ఎగురవేసిందో– అజ్ఞాత వీరులెందరీ పర్వ సందేశాన్ని నేల నాలుగు చెరగులకూ వ్యాపింపచేయడానికి బలి అయ్యారో...

ఇంగ్లీషు వాళ్ల ఇనుప గొలుసుల బానిస బంధనాల్ని సువర్ణ మాలలని భ్రమసిపోతున్న రోజులు. ఆంగ్లభాషకూ, ఆంగ్ల సంస్కృతికీ, ఆంగ్ల ప్రభువులకూ భారతీయులు మోకరిల్లుతున్న దుర్దినాలు.

మధుకైటభుల వ్యక్తివాదాన్నీ, మహిషాసురుల పశుబల ప్రాధాన్యమైన భౌతిక భక్తినీ, శుంభనిశుంభుల వాంఛా పిశాచాన్నీ, రావణ రాక్షసుల అహంకార మదాంధతనూ, వికృతాచార విధానాలనూ ఎదిరించి గెలిచి సమాజ సమైక్యతనూ, సమష్టి శక్త్యారాధననూ, త్యాగాన్నీ, ప్రబోధించిన భారతజాతి ఇదేనా? ఈ కల్లోలంలోంచి జాతి నుద్ధరించాలి. కాని ఏదా ప్రయత్నం?

1925లో విజయదశమినాడే ఆ ప్రయత్నానికి అంకురార్పణ జరిగింది. అదే నేడు రాష్ట్రీయ స్వయంసేవక సంఘంగా "విశాల వటవృక్షంగా దేశాన్ని తన బాహువులలో పెనవేసుకుంటూ పెరుగుతున్నది. భగీరథుడు ఆకాశం నుంచి గంగను లాగి, హిమాలయ శృంగాలను ఖండించి ప్రవహింప చేసి, జమ్ముని తొడ చీల్చి భూమికి దించిన విధంగా పూజ్య కేశవ హెడ్గేవార్ సంఘ రూపంలో ఆనాటి భారతీయ ఆదర్శాన్ని జాతికి అందించారు. భారతీయ శక్తిని – హైందవ సమష్టి శక్తిని– నేడు మేలుకొలుపు తున్న ఈ నూతన వ్యవస్థకు– ఈ సంఘ సంస్థను ప్రభవింపచేసిన విజయదశమి నమస్సులు.

భారత చరిత్ర ఇది. ఇది విజయదశమి చరిత్ర కల్పాంతంలో మధుకైటభులు ప్రతిపాదించిన వ్యక్తివాదాన్నుంచి నేటి పరకీయ సంస్కృతీ దాస్యం వరకూ ఇన్ని పెను గాడ్పులను భారతజాతి ఎదిరించింది. ఇదొక మహా సంగ్రామ చరిత్ర.

"పూర్ణమదః పూర్ణమిదం..." అని ఉపనిషత్సూక్తి సృష్టి సమత్వానికి ప్రతిబింబం. సృష్టి సమగ్రం, సంపూర్ణం. భారతీయుడు ఆరాధించేదీ, సాధించేదీ ఈ ఆదర్శాన్నే. భారతీయుడు అల్పసంతోషి కాదు (సుసంతోషోవైకాపురుషః) అది కాపురుష లక్షణం. జిజ్ఞాసతో – విజ్ఞానదాహంతో తన చుట్టూ క్షితిజం వరకు వ్యాపించియున్న ప్రకృతినీ, జడచైతన్య పదార్థాలనూ చూచి ఆలోచించి, ధ్యానించి, తరచి తెలుసుకొన్న విషయం ఇదే. ఇది తెలుసుకొన్న నాడే...

ఒరులేయవి యొనరించిన
నరవర అప్రియము తనమనంబునకగుతా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపదముల కెల్లన్ ॥

అని తన ఆదర్శం స్థిరపరచుకున్నాడు. ఈ నిష్కర్షకు వచ్చినపుడే "సర్వభూతేషు సమభావః" అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించడం జరిగింది.

"ఈశావాస్యమిదం సర్వం,యత్కించ జగత్యాం జగత్!
తేనత్యక్తేన భుంజీత, మాగృధః కస్యస్విద్ధనమ్"

సృజన, పోషణ, నిలయ శక్తులకు మూలరూపుడైన పరమేశ్వరుని కటాక్షం వల్లనే ఈ జగత్తంతా నిలచి ఉన్నది. నిత్యమూ పరివర్తన చెందే ఈ సంపదల్ని లోభంతో కూడబెట్టక, త్యాగభావంతో స్వీకరించు. ఈ సంపదలన్నీ ఎవరో ఒకరివి కాదునుమా అని హృదయాన్ని హెచ్చరించాడు.

ఇదీ భారత ఆదర్శం –ఇదీ మన జాతికి ప్రాణమైన సంస్కృతి విధానం–ఇదే శాశ్వతం–చిరంతనం– ఇదే మన విజయ సాధనకు స్ఫూర్తినొసగే దివ్య ఆదర్శం– ఈ ఆదర్శ సాధనకై నడచిన చరిత్రయే మన చరిత్ర, అదే విజయదశమి. ఇదే మనకు నిజమైన విజయోత్సవ దినం! స్వాతంత్ర్యోత్సవ దినం– భారత జాతికి విమోచన దినం విజయదశమియే. జాతికి విమోచన దినం విజయదశమియే. దేశం ఈ విషయాన్ని గ్రహించిన నాడే తిరిగి అభ్యుదయ శిఖరాల నారోహించగలుగు తుంది.

– భండారు సదాశివరావు

(జాగృతి, 17.10.1953)

ఈ రోజు కూడా దేవగిరి యువరాజు, యువరాణీ బృందం గణపతితో కలసి కబుర్లు చెబుతున్నారు. అందరూ చుట్టూ చేరి ఉన్నా కొందరు కాస్త ఆవతలగా.. కొందరు ఎక్కువ మాట్లాడకుండా.. కొందరు కేవలం బుగ్గలు సాగదీసి నవ్వినట్లు నవ్వకుండా నవ్వుతూ..

వారి మధ్య ఉన్న తేడాపాడాలు గణపతి గుర్తించాడు.

మహారాజు జైత్రపాలుని కుమార్తె సోము-సోమల.. పెద్దకొడుకు సింఘణ యాదవ, రెండవ కొడుకు కృష్ణభూపాలుడు, తర్వాతివాడు మహాదేవ రాజు. సోమలకు తల్లి చిల్లాదేవి పెద్ద అండ. కూతురు ఏమి చేసినా, కూతుర్ని ఎవరు తప్పుపట్టినా ఆమె ఉగ్రురాలైపోతుంది. మహారాజుగారు కూడా కూతురిని ముద్దు చేసినా తల్లి తర్వాతి స్థానమే.

ఇక ప్రస్తుత యువరాజు కాబోయే మహారాజు కాబట్టి సింఘణదేవుని మాటకు ఎదురులేదు.

ఇవన్నీ గణపతికి వివరించి చెప్పినవాడు కేయూరుడు.

కేయూరుడు ఆ యువకుల బృందంలో ఒకడు. బృందంతో కలిసికట్టుగా ఉన్నా యువబృందం గణపతిని విడిచి వీడ్కోలు తీసుకునే సమయంలో ఓయువరాజు నిత్యమూ చివరగా నిష్క్రమిస్తాడు. గణపతినే చూస్తూ వెళతాడు. ఇది గణపతి దృష్టిలో పడింది. కాని తొందరపడి అతనిపై దృష్టి నిలపలేదు. కారణం ఒకరికి ప్రాధాన్యం ఇవ్వడం ఓ శత్రురాజుగా అతనికి పెద్ద ముప్పు. ప్రస్తుతం యుద్ధ ఉద్రిక్తతలు తీవ్రంగానే ఉన్నాయి. కానీ అతను నిత్యమూ అలాగే ఆరాధనగా చూస్తూ నిష్క్రమిస్తు న్నాడు. పరిస్థితులన్నీ బేరీజు వేసుకోవడంలో గణపతి చాకచక్యమున్నవాడు. కాని అతనిలోని వీరత్వంతో కూడిన నిజాయితీ ఆ యువరాజును పలకరించేలా చేసింది. తెగించి ఓ రాత్రి అతనిని ఆగమని సైగ చేశాడు.

అతని ముఖంలో సముద్ర కెరటాల ఉద్వేగం ఉవ్వెత్తున పొంగి పొరలింది. నమ్మలేనట్లు చూసి గణపతి ప్రకటించిన మరో ఆహ్వానపు చిరునవ్వును గుర్తించి అందరితో పాటు బయటకు వెళ్లి మళ్లీ వచ్చాడు.

గణపతి వెనుతిరగగా దూరంగా వెనుక అనుసరించాడు. దూరంగా ఆ నడవా చివర నిస్తేజంగా వెలుగుతున్న కాగడా వద్ద కనిపించి కనిపించకుండా నాగతిస్య! గణపతి ముఖంలో పెరిగిన ఆత్మవిశ్వాసం!!

"రోజూ మీరు.. నన్ను చూస్తూ వెళుతున్నారు.. అదీ ఆఖరున. ఏమిటి ఇందులోని మర్మం యువరాజా?" మృదువుగా మెల్లగా లాలనగా అడిగాడు.

"మీరు చెప్పింది నిజమే. కాని ఇందులో మర్మం ఏమీలేదు యువరాజా. నాపేరు కేయూర.. కేయూర యాదవ.

నేను.. నేను రండాపుత్రను అంటే లంజ కొడుకును." అన్నాడు తలవొంచుకుని.

చకితుడయ్యాడు గణపతి. అతని వంక తీక్షణంగా చూశాడు. అతడు ధరించినవి రాచదుస్తులే కాని, బాగా నాసిరకం. అవి కూడా అక్కడక్కడా చిరుగులు పట్టి రంగు వెలసిపోయి ఉన్నాయి. లిప్తకాలంలో కేయూర స్థితిని గ్రహించాడు గణపతిదేవుడు.

కేయూర చెప్పాడు. "నా తల్లి జైత్రపాలునికున్న ఉంపుడుకత్తెలలో ఒక్కతే. మహారాజుగారి పేరు ఉచ్చరించాను. క్షమించండి. ఆయనను నా తండ్రిగా సంబోధించే అర్హత నాకు లేదు. పసిప్రాయంలోనే అలా సంబోధించినందుకు నా చెయ్యి విరిచాడు సింఘణ.."

ఎడమ చెయ్యి చూపాడు కేయూర. కాస్త వంకరగా ఉంది.

"దీనికి తగిన ఔషధం ఇవ్వకుండా అడ్డుపడ్డారు మరికొందరు.."

కేయూర చెబుతుంటే గణపతికి కళ్లు చెమ్మగిల్లాయి. ఆప్యాయంగా అతని చెయ్యి నిమిరాడు.

"రాజనగరిలో ఉంపుడుగత్తెల కొడుకులు ఎలా పెరుగుతారో మీకు తెలుసు. నేను చెప్పనక్కరలేదు. మరి ఇంతగా అవమానిస్తుంటే యుక్తవయసు వచ్చినవాడివి ఇక్కడ ఎందుకు ఉన్నావ్. బయటకు పోయి మరింత మంచి బ్రతుకు బ్రతకవచ్చు కదా అనొచ్చు మీరు. నేను బయటకు వెళ్లిన మరుక్షణం నా తల్లిని చంపేస్తారు యువరాజా!"

"ఎవరు ఎవరు..?" అప్పటివరకు నిరత్తరుడై వింటున్న గణపతి ఆదుర్దాగా అడిగాడు.

"పట్టపురాణి వారు. మహారాజుగారికి నా తల్లి అంటే ఇప్పటకీ ఆరాధన. కారణం ఆమె గణిక. గొప్ప గాయనీమణి. పట్టపురాణి వారు నా తల్లిని అంతరంగిక మందిరంలో పరిచారికగా ఉంచుకుంది. మహారాజావారితో ఆమెకు పని ఉన్నప్పుడు మా అమ్మను రాజుగారి పడకమందిరానికి పంపుతుంది. అది ఆమె రాజకీయం. అందుకే నా తల్లి, నేను ఇంకా బ్రతికి ఉన్నాం."

అంతా విని కళ్లు మూసుకుని భారంగా నిట్టూర్చాడు గణపతి.

ఈ రాచకులీన వంశజులు మహిళల పట్ల ప్రవర్తించే ఈ కాముక దుర్మార్గాలు గణపతికి కొద్దిగా తెలుసు.

ఉంపుడుగత్తెలు అనే వర్గం రాచనగరిలో ఉండటం చాలా చాలా తక్కువ. వాళ్లను తొలుత తీవ్రంగా కామించి అనుభవించి నంతకాలం అనుభవించి మోజు తీరాక నిర్దాక్షిణ్యంగా చంపి వేస్తారు. పిల్లలను కూడా వదిలి పెట్టరు. ఈ రాచనగరిలో ప్రతి మహిళ వెనక ఓ కథ తప్పకుండా ఉంటుంది.

గణపతిదేవుడు

5

'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

పట్టపురాణి సహా.

అది వ్యవస్థ సృష్టించిన దుర్మార్గం. గణపతికి అందులో తను చెయ్యగలిగింది తక్కువని తెలుసు. అందుకే అడిగాడు, "నేనేమి చెయ్యగలను మిత్రమా?!" అని. తన గొంతులో ధ్వనించిన నిస్సహాయత కేయూర గుర్తిస్తాడని ఆయన భావించాడు.

కాని ఉహాతీతంగా కేయూర, "చాలు.. ఆ ఒక్కమాట చాలు. ఏమన్నారూ.. మిత్రమా అని కదా! అదే అదే నేను కోరుకుంటున్నది. మీరు నన్ను భవిష్యత్తులో కూడా మిత్రునిగానే చూడాలని.. మీరు మహారాజు అయ్యాక.. అయ్యాక ఏవిటి తప్పకుండా అవుతారు. నన్ను నా బాధల నుండి విముక్తుడిని చెయ్యాలని కోరుకుంటున్నా."

చాలా ఆశ్చర్యపోయాడు గణపతి.

దేవగిరిరాజ్యంతో తనకు భవిష్యత్తులో కూడా ముప్పు పొంచి ఉంటుంది. అప్పుడు తనకు కేయూర లాంటి మిత్రుల సహకారం అవసరం! కేయూర అవమానాలతో రాటుతేలినవాడు.

"తప్పక మిత్రమా.. తప్పక నీకు తగిన గౌరవం కల్పిస్తాను. కాని నేను ముందు ఇక్కడి నుండి బయటపడాలి కదా.." ఫక్కున నవ్వుతూ చేతులు చాచి ఆత్మీయంగా కౌగలించుకున్నాడు.

అతని బాహువులలో ఆత్మీయంగా ఒదిగి ఆనందంగా కళ్లు మూసుకున్నాడు కేయూర.

* * *

ఇప్పుడు గణపతికి దేవగిరి సంగతులు, కుటుంబ ఊసులు చెప్పేవాడు నాగతిస్య కాక మరొకడు దొరికాడు.

నాగతిస్య చెప్పలేనివి అతనికి తెలియనివి కేయూర ఎన్నెన్నో చెబుతున్నాడు.

నాగతిస్యతో అన్నాడు గణపతి, "అబ్బబ్బ.. నీ కబుర్లన్నీ ఒట్టి దండగ. నాలుగేళ్లుగా ఇక్కడే ఉన్నాను యువరాజా! అని పెద్ద గొప్పగా చెప్పుకున్నావు కాని యువరాజుల పేర్లు కూడా నీకు తెలియదు. నాకు తెలుసు." అన్నాడు రెచ్చిపోయి.

నిజంగానే తలవొంచుకున్నాడు నాగతిస్య. "అబ్బో.. అయితే గొప్పే. దేవగిరి యువరాజుల పేర్లు నాకెందుకు గాని మీకు ఎలా తెలిశాయో చెప్పండి చూద్దాం!" అన్నాడు తలొంచుకుని.

రహస్యంలా చెప్పాడు, "వీళ్లల్లో ఒకడు నాకు మంచి మిత్రుడయ్యాడు. వాడు నాకు అన్ని చేరవేస్తున్నాడు నాగా!"

గొప్ప సంగతి విన్నట్లు కళ్లు పెద్దవిచేసి చూస్తూ, "జాగ్రత్త జాగ్రత్త. ఆయన మీ నుండి సమాచారం లాగొచ్చు."

"ఏడ్చినట్లుంది. నాకు ఏమైనా తెలిస్తే గదా.. వాడికి చెప్పడానికి?!"

"సరే సరే.." అంటూ ఎవరో వస్తున్నట్లు వడివడిగా వెళ్లిపోయాడు నాగతిస్య.

కానీ అటు తిరిగి అతడు నవ్వుకుంటూ వెళ్లడం గణపతి చూడలేదు.

కేయూరలాగా బృందం నుండి మరొకరు గణపతికి దగ్గరయ్యారు. ఈసారి యువరాజు కాదు యువరాణి!

ఆ అమ్మాయి కవ్వల.

ఆమధ్య గణపతికి అక్కాచెల్లెళ్లను చూపించి ఎవరు పెద్ద.. ఎవరు చిన్న.. అని బృందం ప్రశ్నిస్తే గణపతి తెల్లముఖం వేశాడు. ఆ ఇద్దరిలో ఒకరు కవ్వల.. నిజానికి ఇద్దరి పేరూ కవ్వలే.

ఇద్దరూ ఒక్కతీరులోనే ఉన్నారు కాని కాస్త కళ్ల మెరుపులో తేడా..

సోమల నుండి కాస్త ఎడంగా కనబడే యువతుల్లో వీరిద్దరూ ఉంటారు. సంగతి ఏమో కాని ఇద్దరూ కలసి రావడం తక్కువ. ఒకరు వస్తే మరొకరు రారు. సోమల నుండి దూరంగా ఉండే అమ్మాయిలు సరైన దుస్తులు ధరించరు. ఆమె కంటే అందంగా కనిపించరు. ఆమె ముందు కిలకిలా నవ్వరు.

అంటే వాళ్లు ఆమె పరిచారికలకు ఎక్కువ.. సోదరీమణుల స్థాయికి తక్కువ.

అయితే ఈ కవ్వల కూడా కేయూర లాగే వెలుతూ వెళుతూ గణపతిని చూసి కాస్త బుగ్గలు సాగలాగుతుంది దినమూ. ఆ మాత్రానికే గణపతి పరమానంద భరితుడై ఆమెను తన ముఖ్య స్నేహితుల జాబితాలో పెట్టేసుకున్నాడు.

అందుకు కారణం ఉంది.

కాకతీయ రాజ్య ప్రాసాదంలో ఎందరో అమ్మాయిలున్నా గణపతి ఎవ్వరివంకా తలెత్తి చూసేవాడు కాదు.

ఓ రోజు పెద్దమ్మ పెదనాన్నగారి మీద రుసరుసలాడింది.

"వాడిని కాస్త మిత్రులతో తిరగనిస్తారా.. ఎంతసేపూ చంటిపిల్లాడిలా చంకలో లేదా భుజాలపై కూర్చోబెట్టుకుని.. యుద్ధాలు, కత్తులు, ఈటెలు లేకపోతే ఎవడి ముఖం చూసి ఎలాంటివాడో గుర్తించడం లాంటి రాజనీతి పాఠాలు.. ఇవేనా ఎప్పుడూ? వాడికీ వయసొస్తోంది. ఓ ఆడపిల్లతో మాట్లాడ్డం రాదు. కనీసం కన్నెత్తి చూడడు అని కుందాంబ కూతురు రుయ్యమ రుసరుసలాడింది. నిజమే కదా.. ఎప్పుడూ రాచకార్యాలేనా.. వాడ్ని కాస్త స్నేహితులతో తిరగనివ్వండి.."

అంత పెద్ద పాఠం తీసుకుంటే గాని పెదనాన్న గారు మారలేదు. తనను తేరపారి చూశారు.

"నిజమే.. వీడికి మీసాలొస్తున్నాయి. మంచి యువరాణిని చూడు.." అన్నారు పరిహాసంగా.

"మనమేమి చూడక్కరలేదు. వాడ్ని వదిలేస్తే వాడే చూసుకుంటాడు. నువ్వేమిట్రా గణా.. ఎంతసేపూ పెదనాన్నగారితో తప్ప ఎవరితో మాట్లాడవట. యువరాణులు, రాజులంతా నాకు ఫిర్యాదు చేస్తున్నారు." అంటూ ఇద్దరిని తుక్కు తుక్కుగా వాయించేసింది.

అప్పట్నుంచి పెదనాన్నగారు తనను ఇతరులతో ముఖ్యంగా వయసొచ్చిన అమ్మాయిలతో మాట్లాడమన్నట్లు చెప్పకనే చెప్పి దూరం పెట్టారు. కానీ తనకు అమ్మాయిలను చూస్తేనే వణుకు వచ్చేది. తలెత్తితే వాళ్లంతా దోరనవ్వులతో ఉడికించేవారు.



మత్తి భానుమూర్తి

ముఖ్యంగా వరుస అయిన మేనత్త కూతుళ్లు.. ఆ వరసవాళ్లు.

ఆ సమయంలోనే యుద్ధాలు రావడం.. పెద నాన్న, నాన్నగారు ఇద్దరూ త్వరితంగా మరణిం చడం.. తను శత్రువులకు దొరికిపోవడం.. ఇక్కడ బందీ కావడం జరిగిపోయాయి.

ఇప్పుడు ఇక్కడ ఓ అమ్మాయి.. కొత్త అమ్మాయి తనను రెప్పార్పకుండా చూడటం గిలిగింతలు పెట్టినట్లుంది.

గణపతి కూడా రోజూ అందరూ వెళ్లేటప్పుడు ఎవ్వరికి అనుమానం రాకుండా క్రీగంట ఆమెనే చూస్తున్నాడు.

'ఇంతకీ అమ్మాయి ఎవరో.. రాజవంశీకులలో జైత్రపాలునికి ఏమౌతుందో.. తర్వాత చూద్దాంలే!' అనుకున్నాడు.

కానీ ఆ అమ్మాయి మాటిమాటికి గుర్తుకు రాసాగింది. పని పాటా లేదు కదా.. కూర్చున్నా ఆమె.. నిలబడినా ఆమె.. తింటున్నా ఆమె.. పడుకున్నా ఆమె.. నిద్ర పట్టడం లేదు. అలాగే చిరాకు రావడం లేదు. అదో రకం తియ్యగానే ఉంది.

కేయూరుడు దినమూ వ్యాహ్యాళి ముచ్చట్లు అయ్యాక అందరితో బయటకు వెళ్లి మళ్లా అక్కడున్న పరిస్థితులను బట్టి తిరిగి వచ్చి కారాగారం వరకు వెంట వస్తూ ఏవో కొన్ని ముచ్చట్లు చెబుతుంటాడు. అవన్నీ గణపతికి మహా ఇష్టం.

"ఆ అమ్మాయి కవ్వల.. యువరాజా!" అన్నాడు ఉపోద్ఘాతంలా ఓ రోజు కేయూర.

ఎంతో ఆనందపడిపోయినా బయటకు తెలియ కుండా నిర్లిప్తంగా ముఖం పెట్టాడు.

"ఎవరా అమ్మాయి..? కవ్వలా? అదేం పేరు?"

"తమరు ఆమెను నిక్కినిక్కి చూడటం నేను చూశాలే దేవరా. కవ్వల.. ఔను ఆమె పేరు కవ్వల. మజ్జిగ కవ్వంలా జుయ్ జుయ్ మని తిరుగుతుందని ఆ పేరు పెట్టాడు వాళ్ల తండ్రిగారు. ఆయన ఓ సేనాని. జైత్రపాల మహా రాజుగారి చిన్నాన్న. ఆయన కూతురి కూతురు ఈ కవ్వల. అంటే సోమలకు మేనత్త కూతురన్నమాట. పైగా అందగత్తె. సన్నగా జూకా మల్లెతీగెలా ఉంటుంది. అందుకే దూరం పెట్టింది సోమల. ఈమెకో చెల్లెలుంది. ఆమెను కూడా కవ్వలనే పిలుస్తారు. చిన్న కవ్వలన్నమాట. ఆమె నిత్యమూ ఇక్కడికి రాదు. ఆమె సోమల దాష్టీకాన్ని అంగీకరించే పిల్ల కాదు. కాస్త గట్టి పిండం."

అతని ప్రతి వాక్యం, పదం గణపతి గుండెల్లో రాసుకున్నాడు.

ఆమె నవ్వు! నవ్వినప్పుడు చొట్టలుపడే బుగ్గలు!! అబ్బ.. అలా సొట్ట బుగ్గలతో తనను చూసి ఓ ఆడపిల్ల నవ్వడం.. రాత్రి, పగలు మరుపు రావడం లేదు.

ఇక్కడే అబ్బాయిలు దెబ్బతింటారు. కళ్లు కనపడవు. బుర్ర పనిచేయదు. కాలూ చేతులు నియంత్రణలో ఉండవు. హద్దులు, నియమితి దాటటం ఈ దశలోనే జరుగుతాయి.

నూనూగు మీసాల గణపతి కూడా అలాంటి దశలోకి వచ్చేశాడు. ఎప్పుడూ ఎటో చూస్తూ నవ్వుకోవడం. ముఖమంతా ఏ సమయంలో చూసినా ఓ రసరమ్యగీతిక తారట్లాడుతూ కనిపిస్తోంది. నాగతిస్యను అస్సలు పట్టించుకోవడం లేదు. అతని సైగలు దూరంగా కనిపించినా చిరాకు కలుగుతోంది.

కేయూర ఇప్పుడు గణపతికి అత్యంత ఆప్తుడు.

ఎందుకంటే, "కవ్వలతో మాట్లాడతారా యువరాజా..!" అని అడిగాడు మరి.

గణపతి పరమానందభరితుడైపోయాడు. "మీరు ఊ అనండి. నే జూసుకుంటా." అని కూడా అన్నాడు. ఈ కవ్వల విషయంలో గణపతి చిన్న చిన్న చిరు నవ్వులే తన భాషగా జీవిస్తున్నాడు. మౌనం అసలైన అంగీకారంగా తీసుకున్న కేయూర.. గణపతికి తన ప్రణాళిక చెప్పాడు.

"అంతఃపురానికి దగ్గరగా ఉంది మీ కారాగారం. ఇక్కడినుండి అంతఃపుర ప్రధానద్వారం చాలా దగ్గర. సాధారణంగా మహిళా పరిచారికలు, ప్రతీహారులు, వంటవాళ్లు, కొట్టారువు ఉద్యోగులు మాత్రమే లోపలికి బయటకు తిరుగుతారు తప్ప లోపలి అంతఃపుర స్త్రీలు బయటకు రావడం తక్కువ. ఇక్కడ ఉండే మగ ద్వార పాలకులు కళ్లల్లో వత్తులు వేసుకుని తీక్షణంగా కాపలా కాయరు. కారణం వచ్చేపోయే వాళ్లు తక్కువ కాబట్టి. సాధారణంగా ఓ ద్వారపాల కుడు అతని దినసరి పనిగంటలు పూర్తయ్యేసరికి మరొకరు రావాల్సి ఉంటుంది. చాలాసార్లు వాడు రాక ముందే వీడు వెళ్లిపోతాడు. సాధారణంగా ఆ మధ్యకాలంలో కాపలాగా ఎవ్వరూ ఉండరు. ఆ సమయంలో కవ్వల బయటకు వస్తే.. అవతల.. ద్వారం ఉన్న నడవాకు కుడి ప్రక్క మిమ్మల్ని ఉంచిన కారాగార గది ఉంటే.. అచ్చం అలాగే ఆ నడవాకు ఎడమ ప్రక్క అలాంటి మరో గది ఉంది. అది ఎప్పుడూ ఖాళీగానే ఉంటుంది. అక్కడ మీరు ఆమెను కలిసి.. అయ్యా..! అదీ విషయం.."

కేయూరుడు చెప్పినంత కచ్చితంగా మహా ద్వారానికి ఆవల గదిలో గణపతి ఎదుట కవ్వల ప్రత్యక్షమయ్యింది.

పొడవుగా నిటారుగా గోగుమొక్కలా ఎదిగి.. తోకచుక్కలా చురుగ్గా ఉన్న కవ్వల ప్రధాన ద్వారం తోసుకుని అడుగులో అడుగు వేసుకుంటూ బయటకు వచ్చి కేయూర చెప్పినట్లు ఎడమ వైపు గదిలోకి వెళ్లింది.

ఆమెను చూసి కొయ్యబారిపోయాడు గణపతి.

దినమూ ఆమె వ్యాయామం చేయడానికి తగినట్లు మగాడిలా పంచె కాసే పోసి కట్టి పైన ఏదో పిచ్చి కంచుకం తొడిగి నడుముకు వెలసిపోయిన ఎర్రటి ఉత్తరీయం చుట్టి ఓ మగ రాయుడిలా ఉంటుంది. అందరు ఆడపిల్లలు మగవారిలాగే.. చింపిరి జుత్తుతో, బొట్టు కాటుక లత్తుక లాంటివేమీ లేని జిడ్డు ముఖాలతో యుద్ధకళల అభ్యాసానికి, వ్యాయామనికి వస్తారు.

కాని ఇప్పుడామె పచ్చపూల పరికిణీ కట్టుకుంది. బంగారురంగు వలిపట్టు కంచుకం తొడుక్కుంది. ఉద్వేగం వల్ల జనించిన చిన్నచిన్న నీటి బిందువులతో ముఖమంతా తామరాకులా చలిస్తోంది. ముక్కునున్న బుల్లి ముక్కెర ఎర్రెర్రగా మెరుస్తూ ఆమె తీవ్ర ఉచ్ఛ్వాస నిశ్వాసాలకు పగలబడి నవ్వుతున్నట్లు మిలమిలలాడు తోంది. తలలో వెనగ్గా నాగారం తురిమి ముందువైపు పాపిటబొట్టు దాల్చింది. పెద్ద పెద్ద నీలాల కన్నులు భయ విస్మయాలు వెదజల్లుతుండగా.. మామిడిపండు లాంటి చుబుకం చూపుల్ని పట్టిలాగుతోంది.

బందీగా ఉండటంతో పెద్ద అలంకరణలేని గణపతి గ్రామీణ ప్రాంత దేవుడి విగ్రహంలా ఉన్నాడు. పైగా ఉద్వేగం వల్ల నోరు తుమ్మజిగురుతో అతికించినట్లు పెదవులు విడివడటం లేదు. రెప్పవేయడం మానేసిన కళ్లతో బెరుగ్గా ఆమెను చూశాడు. అతన్ని చూశాక ఆమె కాస్త బెరుకు తగ్గినదానిలా పలకరింపుగా పెదాలు సాగలాగింది. ఆ పెద్ద పెద్ద సొట్టబుగ్గలపై మెరుపు చిమ్మి గణపతి కళ్లలో పడింది.

తను కూర్చున్న పల్యంకంపై కూర్చోమన్నట్లు కొంచం జరిగాడు. చటుక్కున కూర్చుందామె.

అప్పుడు ఒకరి శరీర పరిమళం మరొకరి నాసాగ్రానికి తాకుతోంది. ముక్కులు ఎగబీలిస్తే నోర్లు మరింత బిగిసిపోయాయి. ఒకరి సాన్నిధ్యం మరొకరికి స్వర్గధామంగా ఉంది. మాటలు లేవు. మౌనపు పరిమళమే భావాలను వేలార్చుతూ ఒకరు చెప్పాలను కున్నవి మరొకరికి భావార్థ తాత్పర్య సహితంగా తెలిసిపోతున్నాయి.

బందీగా ఉండటంతో పెద్ద అలంకరణలేని గణపతి గ్రామీణ ప్రాంత దేవుడి విగ్రహంలా ఉన్నాడు. పైగా ఉద్వేగం వల్ల నోరు తుమ్మజిగురుతో అతికించినట్లు పెదవులు విడివడటం లేదు. రెప్పవేయడం మానేసిన కళ్లతో బెరుగ్గా ఆమెను చూశాడు. అతన్ని చూశాక ఆమె కాస్త బెరుకు తగ్గినదానిలా పలకరింపుగా పెదాలు సాగలాగింది. ఆ పెద్ద పెద్ద సొట్టబుగ్గలపై మెరుపు చిమ్మి గణపతి కళ్లలో పడింది.

ఆ మౌనంలో మునిగి అలా అలా.. అలాగే చాలాసేపు..

బయట ఎవరో అలికిడి..

చటుక్కున లేచి బయటకు వచ్చేసింది కవ్వల. ద్వారపాలకుని వందనం అందుకుని.. వాడు ద్వారం తెరచి వంగి నిలబడగా లోపలికి మాయమయ్యింది. ఆ గదికి మరో వైపున్న ద్వారం నుండి బయటపడ్డ గణపతి ముందు పెరడు వైపుకెళ్లి రెండు భవనాలు చుట్టి కారాగారం చేరాడు.

"అబ్బబ్బ.. భలే భయమేసింది కేయూరా.. నా గురించి ఏమంది?" అడిగాడు గణపతి కేయూరను మర్నాడు.

అప్పటికే అందరూ వచ్చేసి ఆసనాలు వేస్తున్నారు. గణపతిని చూసి చేతులూపి మళ్లీ తమ పనిలో నిమగ్నమయ్యారు. గణపతి ప్రవేశించినట్లు గుర్తించిన కవ్వల చేయి ఊపకుండా తలొంచుకుని పశ్చిమోత్తాన మాసనం వేస్తోంది. ఆమెను చూసి గణపతి కూడా సిగ్గుగా తలొంచుకున్నాడు.

కేయూర ప్రక్కకు వచ్చి క్రింద కూర్చుని అడిగాడు గణపతి. లేచి ఆశ్చర్యంగా ముఖం పెట్టాడు కేయూర.

"ఆమె కూడా ఇదే అడిగింది.. ఆయన నా గురించి ఏమన్నారూ అని.."

"ఏంటో సోదరా.. పెద్ద ఉపన్యాసం ఇద్దామని అనుకున్నా. కాని ఒక్కటంటే ఒక్కమాట వస్తే వొట్టు.."

ఆసనం ఆపేసి ఆశ్చర్యంగా చూశాడు. "ఆమె కూడా ఇదే చెప్పింది యువరాజా.."

తలెత్తి ఇద్దరిని చూశాడు కేయూర. ఇద్దరి ముఖాలలో సిగ్గు.. వొళ్లంతా తుళ్లింతల్లాంటి అలజడి..

ఆ వారంలోనే రెండవసారి మళ్లీ ఇద్దరికి ఏకాంతం కల్పించాడు కేయూర.

ఈసారి కాస్త.. చారెడు మాటలు..

"మా అమ్మకు చెప్పా యువరాజా.."

కాస్త కదిలి ఏదో వింతధ్వని చేసి క్రిందికి చూస్తున్నాడు. ఆమె కాస్త అతని వైపు వంగింది అనుకుంటా. అత్తరు పరిమళం గణపతి బుగ్గలకు తాకింది. ఫ్చ్.. బందీ అంటే ఇక్కడ ముష్టివాడి కన్నా హీనం. లేకుంటే తనూ రకరకాల పన్నీరు వొళ్లంతా వొంపేసుకుని వచ్చి ఈ పిల్ల ప్రక్కన కూర్చునేవాడు. 'అంతా నా ఖర్మ..!'

అమ్మకు చెప్పడం ఏవిటి.. వాళ్లమ్మకు తను తెలుసా? ఏం చెప్పింది..? ఇప్పుడు ఏమి అడగాలి..? ఏమి చెప్పావ్ అని అడగాలా..? ఎందుకు చెప్పావ్ అనాలా..?

కాస్త కదిలి ఏదో వింతధ్వని చేసి క్రిందికి చూస్తున్నాడు. ఆమె కాస్త అతని వైపు వంగింది అనుకుంటా. అత్తరు పరిమళం గణపతి బుగ్గలకు తాకింది. ఫ్చ్.. బందీ అంటే ఇక్కడ ముష్టివాడి కన్నా హీనం. లేకుంటే తనూ రకరకాల పన్నీరు వొళ్లంతా వొంపేసుకుని వచ్చి ఈ పిల్ల ప్రక్కన కూర్చునేవాడు. 'అంతా నా ఖర్మ..!'

ఇంతకీ వాళ్లమ్మతో ఏమి చెప్పిందో ఈ పిల్ల చెప్పడం లేదు.

"మీరు యువరాజులు.. చాలా బావున్నారని.. చెప్పా.." అంది నంగి నంగిగా.

ఉబ్బిపోయాడు. నిజానికి తను అందగాడే కానీ ఇప్పుడు మాసిన గెడ్డం, చిందరవందరగా ఉన్న తల, వాసన కొడుతున్న పంచె, అంగీ.. తోలు బొమ్మ లాటలో కేతిగాడులా ఉన్నాడు. అయినా ఈ పిల్లకు అందంగా ఉన్నానా.. అలా అని వాళ్లమ్మతో చెప్పిందా.. నిజమా.. నిజమే?!

ఆనందంతో అనేశాడు. "నేను కూడా అన్నానని మీ అమ్మగారితో చెప్పు.."

ఆమె అర్థం కానట్లు కళ్లు టపటపలాడించింది. అప్పుడాలోచించాడు.. ఏవిటి తను అన్నది?! తనకే అర్థం కాలేదు.

"ఇంత మహాయోధులు.. మా వాళ్లకు ఎలా చిక్కారు?"

భుజాలు కొంత పొంగాయి. మళ్లీ వెనువెంటనే తగ్గిపోయాయి. చిక్కినమాట నిజమేకదా.. ఇంకేం యోధుడు.. నా బొంద!! ఏడవలేక గంభీరంగా నవ్వాడు. విషాదంగా తల పంకించాడు.

"ఒక్కొక్కప్పుడు.. అదే ఒక్కొక్కప్పుడు.. అంటే ఒక్కొక్కసారి.. అంటే ఒక్కక్కప్పుడన్నమాట. దొరికి పోతుంటాం. అదంతే.."

సంభాషణ ఏమీ బావోలేదని.. యుద్ధంలో ఓడి పోతున్నట్లు.. ఈ పిల్ల ముందు కూడా ఓడిపోతున్నట్లు వాసన..

తర్వాత ఏదేదో కాసేపు ఇలాగే ఇద్దరూ అర్థం పర్థం లేని మాటలు.. అప్పుడప్పుడు ఇకిలింపులు.. మధ్య మధ్య సకిలింపులు.. మర్నాడు కేయూరుని వద్ద తన గోడు వెళ్లబోసు కున్నాడు గణపతి.

"సంభాషణ కంపు కొడుతోంది కేయూరా.. ఫ్చ్.."

"అరె. కవ్వల కూడా అచ్చం ఇలాగే అంది యువరాజా!"

దిగులుగా కూర్చుని దీర్ఘంగా ఆలోచిస్తున్న గణపతితో అన్నాడు కేయూర.

"ఇద్దరూ ఒక్కలాగే ఆలోచిస్తున్నారు యువరాజా! అంటే ఇద్దరూ ఒకే పడవలోనే ప్రయాణిస్తున్నట్లు.."

"అవును.. ఇద్దరం ఒక్కసారే బుడుంగున మునుగుతాం.." అన్నాడు విరక్తిగా గణపతి.

సున్నితంగా భుజం తట్టాడు కేయూర.

(సశేషం)

దివ్య జ్ఞాన నికేతన్
హై స్కూల్, కో ఎడ్యుకేషన్



విజయదశమి
శుభాకాంక్షలు...

ప్రేమ్ విజయ్‌నగర్ కాలనీ, మల్కాజిగిరి,
రికగ్నైజ్డ్ బై, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ

ప్రధాన ఆచార్య, డాక్టర్ సునీత రామ్మోహన్ రెడ్డి, ఎం.ఎ., పి.హెచ్.డి.

మణిపూర్ మారబోతు

ఈశాన్య భారతదేశంలో ఉన్న మణిపూర్ అక్కడి ఇతర రాష్ట్రాల వంటిది కాదు. అనేకానేక సమస్యలకు నిలయం. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగానే కాదు, అనేక స్వార్థ పూరిత శక్తులకు కూడా ఆటపట్టుగా మారింది. నెహ్రూ జన్మనిచ్చిన ఏ సమస్యకూ ఒక పట్టాన పరిష్కారం సాధ్యం కాదనడానికి ఒక ఉదాహరణ మణిపూర్ సమస్య. మణిపూర్ రాష్ట్రంలో కూడా చిక్కుముళ్లు ఎక్కువ. సెప్టెంబర్ 13న ప్రధాని నరేంద్ర మోదీ ఈ రాష్ట్రాన్ని సందర్శించినప్పుడు సమస్య చాలావరకు పరిష్కారమయిందనే అభిప్రాయం అక్కడి ప్రజల్లో కలిగింది. ఇది ఒక్క రోజులో పరిష్కారమయ్యే సమస్య కాదు. కానీ, మోదీ పర్యటనతో దాదాపు యాభై శాతం పరిష్కారమయ్యే సూచనలు కనిపించాయి. మణిపూర్ రాష్ట్రంలోని మైతీలు, కుకీల మధ్య రెండున్నర ఏళ్ల క్రితం ప్రారంభమైన ఘర్షణలు, వివాదాలకు ఇక తెరపడే రోజులు సమీపించాయి.

మణిపూర్‌లో సంఘర్షణలు ప్రారంభమైన రెండున్నర ఏళ్లకు మోదీ ఈ రాష్ట్రాన్ని సందర్శించడం వెనుక ఆంతర్యం ఏమిటి? ఈ సమస్య ఆద్యంతాలు క్షుణ్ణంగా తెలిసిన వ్యక్తి మోదీ. ఈ సమస్యను పరిష్కరించడానికి సమయం పడుతుందని ఆయనకు, హోం మంత్రి అమిత్ షాకు క్షుణ్ణంగా తెలుసు. ఇంటెలిజెన్స్ వర్గాలతో సహా అనేక మార్గాల్లో వీరు మణిపూర్ సమస్యను అధ్యయనం చేస్తూనే ఉంటా రన్నది అందరికీ తెలిసిన విషయమే. మయన్మార్, బాంగ్లాదేశ్ దేశాల నుంచి కుకీలు, నాగాల చొరబాట్లు, గంజాయి పెంపకం, మణిపూర్‌నే కాక, యావత్ ఈశాన్యరాష్ట్రాలను క్రైస్తవ దేశంగా మార్చాలన్న విదేశీ కుట్రలు, విదేశీ ఆయుధాలు, నిధుల ప్రవాహం, ఇక్కడి రెండు వర్గాల మధ్య ఘర్షణలు పెంచాలన్న రాజకీయ పార్టీల ప్రయత్నాలు, డీప్ స్టేట్ కుట్రలు, కుతంత్రాలు వగైరాలన్నిటినీ పరిశీలించి, వీటన్నిటికీ అడ్డుకట్ట వేయడం వంటివి ఒక్క రోజులో, ఒక్క సంవత్సరంలో పరిష్కారమయ్యే వ్యవహారాలు కావు. అత్యంత జటిలమైన కశ్మీర్ సమస్యతో సహా అనేకానేక దేశ సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్న మోదీకి వీటిని ఢిల్లీలోనే కూర్చుని పరిష్కరించాల్సి ఉంది. ఇంత కాలంగా ఆయన అవే ప్రయత్నాలు చేస్తున్నారు.

అభివృద్ధికి పెద్ద పీట

ఇంతకూ ఆయన తన మూడు గంటల మణిపూర్ పర్యటనలో ఏ వర్గం వైపునా మాట్లాడలేదు. ఏ వర్గాన్నీ సమర్థించలేదు. అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలను పెంచడం, విద్య, వైద్య సదుపాయాలను విస్తృతం చేయడంవంటి విషయాల మీదే ఆయన దృష్టి కేంద్రీకరించారు. ప్రజల నాడిని పట్టుకునేందుకు వీలైనంతగా ప్రయత్నించారు. చురా చాంద్‌పూర్ లోని పీస్‌గ్రౌండ్స్‌లోనూ, ఇంఫాల్‌లోని కాంగ్లా ప్రాంతంలోనూ ఆయన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. కుకీలకు ప్రత్యేక కేంద్రపాలిత ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలన్న డిమాండును గానీ, ఘర్షణల తర్వాత ప్రారంభమైన పునరావాస కేంద్రాలను ఎత్తేయాలన్న డిమాండును గానీ, మైతీలు కోరుతున్నట్టుగా జాతీయ రహదార్లపై స్వేచ్ఛగా రాకపోకలు సాగించడానికి వీలు కల్పించే విషయం మీద కానీ ఆయన ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

ఆయన ఈ రెండు ప్రాంతాల్లోనూ పిల్లలతో కలుపుగోలుగా వ్యవహరించారు. ఇక్కడి నిరాశ్రయుల సమస్య గురించి ఆయన ఎక్కడా ప్రస్తావించలేదు కానీ, ఆయనతో పాటు ఈ రెండు ప్రాంతాల్లోనూ పర్యటించిన రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లా మాత్రం ఈ నిరాశ్రయులకు పునరావాసం కల్పించ డానికి పథకాలను రూపొందించినట్టు ప్రకటించారు. ముఖ్యంగా నిరాశ్రయులందరికీ ఇళ్లు నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్టు కూడా చెప్పారు. తమ గురించి ప్రస్తావిస్తారని, తమకు వాగ్దానాలు చేస్తారని, వరాల వర్షం కురిపిస్తారని ఎదురు చూసిన కుకీలు, మైతీలు తప్పకుండా హతాశు లయి ఉంటారు. మణిపూర్ సమస్యను పరిష్కరించడానికి ఎటువంటి చర్యలు చేపట్టాలి, ఎటువంటి చర్యలు చేపట్టకూడదు వంటి వ్యాఖ్యలు, వ్యాఖ్యానాలతో పత్రికల శీర్షికలను నింపుతున్న స్థానిక రాజకీయ నాయకులు, వ్యాఖ్యాతలు, పత్రికా ప్రతినిధులు కూడా హతాశులు అయి ఉంటారనడంలో సందేహం లేదు.

భవిష్యత్ ప్రణాళిక

అయితే, మణిపూర్ రాష్ట్రం విషయంలో మోదీకి ప్రత్యేక విజన్ ఉన్నట్టు ఆయన ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను బట్టి తేలికగా అర్థమవుతోంది. ఆయన ఈ విమర్శలను, ఆరోపణలను పట్టించుకునే అవకాశం లేదు. ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడానికి వచ్చిన ప్రధాని ఘర్షణ వర్గాల మధ్య చిచ్చుపెట్టే అవకాశం లేదు. అది ఒక రాజనీతిజ్ఞుడు చేయదగిన పని కాదు. ఈ రాష్ట్రంలో కుకీలు, మైతీలే కాక 33 గుర్తింపు పొందిన ఆదివాసీ జాతులున్నాయి. వారి సమస్యలను కూడా మోదీ పరిశీలించాల్సి ఉంది. ఇందులో కొన్ని జాతుల జన సంఖ్య కంటే కుకీలు, మైతీల సంఖ్య బాగా తక్కువ. అయితే, మైతీలు, కుకీల మధ్య ప్రారంభమైన వివాదానికి మాత్రం సుదీర్ఘ చరిత్ర ఉంది. మే 3, 2023 నుంచి ఈ రెండు వర్గాల మధ్య అకస్మాత్తుగా ఘర్షణలు చెలరేగడంతో మణిపూర్ సమస్య ఒక్కసారిగా పతాక శీర్షికలకు ఎక్కింది. స్థానిక రాజకీయ నాయకులు, ఆదివాసీ నాయకులు విదేశీ శక్తుల సహాయ సహకారాలతో ఈ రెండు వర్గాల

దశ, దిశ
న్నాయా?

మధ్య మంటల్ని ఎగదోయడంతో ఈ చిచ్చు రేగింది.

నిజానికి, ఈ రెండు వర్గాలు చర్చల ద్వారా సామరస్యంగా తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంది. అటవీ భూముల నుంచి కబ్జాదారులను వెళ్లగొట్టడం, మైతీలలో కొన్ని వర్గాలకు ప్రత్యేక ఆదివాసీ హోదా కల్పించాలని డిమాండ్ చేయడం, గంజాయి పెంపకానికి వ్యతిరేకంగా పోరాడడం, మయన్మార్, బాంగ్లాదేశ్‌ల నుంచి అక్రమ చొరబాట్లు జరగకుండా అడ్డుకోవడం వంటి సమస్యలను చట్టపరంగా, ప్రభుత్వపరంగా పరిష్కరించుకోవడానికి అవకాశం ఉన్నా స్థానిక రాజకీయ నాయకులు ఈ సమస్యలను పక్కదోవ పట్టించి, ఇక్కడి బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి దీనినొక ఆయుధంగా వాడుకోవడం ప్రారంభించారు. నాగాలు, కుకీలు, మైతీలు ఈ రాజకీయ నాయకుల చేతుల్లో పావులుగా మారిపోయారు. ఇక్కడి విభిన్న వర్గాల మధ్య చర్చల ద్వారా సామరస్యాన్ని పెంచడానికి, సమస్యలను పరిష్కరించడానికి మోదీ, అమిత్ షాలు ప్రయత్నాలు చేస్తున్నారు.

సామరస్యానికి ప్రాధాన్యం

పర్వత ప్రాంతాల్లో స్థిరపడడానికి కలిసి కట్టుగా ప్రయత్నిస్తున్న కుకీలు, నాగాలు ఇప్పుడు ఎవరికి వారే తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. వీరిలో ఎక్కువమంది మయన్మార్ నుంచి అక్రమంగా మణిపూర్ రాష్ట్రంలో చొరబడినవారే. ఇక్కడి జాతులందరి మధ్యా ఏకాభిప్రాయం సాధించడమన్నది చిన్న విషయం కాదు. ఆషామాషీ వ్యవహారం అంతకంటే కాదు. మోదీ, అమిత్ షాలు ఈ దిశగానే అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మోదీ ఇక్కడి కార్యక్రమాల్లో ఈ సమస్యలను ప్రస్తావించకపోవడాన్ని అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. వాస్తవానికి ఈ రెండున్నరేళ్ల కాలంలో మోదీ ప్రభుత్వం మయన్మార్, బాంగ్లాదేశ్ వైపుల నుంచి అక్రమ వలసలను నివారించడానికి ఇక్కడ పెద్ద ఎత్తున కంచెల నిర్మాణం చేపట్టింది. భద్రతా వ్యవస్థలను కట్టుదిట్టం చేసింది. కుకీలు, మైతీల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్న నాయకులను, విదేశీ శక్తులను గుర్తించి, ఏరిపారేయడం మొదలు పెట్టింది. ఇక్కడి క్రైస్తవుల మీద, చర్చిల మీద దాడులు జరుగుతున్నాయంటూ విదేశీ శక్తులు, విదేశీ పత్రికలు చేస్తున్న విష ప్రచారాన్ని అడ్డుకునేందుకు, తిప్పికొట్టేందుకు ప్రయత్నిస్తోంది. సామాన్య ప్రజానీకం శాంతియుతంగా జీవించడానికి, శాంతిభద్రతలను కాపాడడానికి కూడా పాలనాపరమైన చర్యలు తీసుకుంటోంది.

ఇక మోదీ స్వల్పకాలిక పర్యటనతో కుకీలు, నాగాలు, మైతీలకే కాక, ఇక్కడి రాజకీయ నాయకులకు అర్థమైన విషయమేమిటంటే, కేంద్ర ప్రభుత్వం ఇక్కడ హింసాకాండను ఎటువంటి పరిస్థితుల్లోనూ సహించదు. ఏ సమస్యనైనా చర్చల ద్వారా సామరస్యంగా పరిష్కరించుకోవాల్సిందే. హింసాకాండ ద్వారా తమ కోర్కెలను, డిమాండ్లను సాధించుకోవడానికి అవకాశమిచ్చే పక్షంలో ప్రభుత్వాలను స్తంభింపజేయడానికి ప్రతి వర్గమూ ప్రయత్నం చేస్తుంది. ఇతర వర్గాలు కూడా ఇదే ఆయుధాన్ని వీలైనప్పుడల్లా ప్రయోగిస్తుంటాయి. ఈ ఉచ్చులో కేంద్రప్రభుత్వం పడే అవకాశం లేదు. సుమారు రూ. 8,500 కోట్ల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మోదీ ఇక్కడి నుంచి 'వికసిత్ భారత్, వికసిత్ మణిపూర్' అనే పిలుపునిచ్చారు. అన్ని సమస్యలకూ సమాధానం అదే. రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక సదుపాయాల కల్పనకు మోదీ ప్రభుత్వం ఇక నుంచి అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. మణిపూర్ కోసం మోదీ ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలకు శ్రీకారం చుట్టింది. మణిపూర్ సమస్యల పరిష్కారానికి, వివిధ వర్గాల మధ్య సఖ్యతను, సామరస్యాన్ని పెంపొందించడానికి మోదీ ప్రభుత్వం వినూత్న మార్గాన్ని ఎంచుకుంది.

విచిత్రమేమిటంటే, తమకు ఎటువంటి వరాలూ ప్రకటించలేదని, ఎటువంటి హామీలు ఇవ్వలేదని మొదట్లో కినుక వహించిన మైతీలు ఆ తర్వాత మోదీ ప్రభుత్వ ఆంతర్యాన్ని అర్థం చేసుకున్నారు. భవిష్యత్తులో మోదీ అనేక పర్యాయాలు మణిపూర్‌ను సందర్శించే అవకాశం ఉంది. పైకి చెప్పకుండానే వివిధ వర్గాల ఆశలు, ఆకాంక్షలు, కోర్కెలు, డిమాండ్లను నెరవేర్చడానికి కూడా అవకాశం ఉంది. మణిపూర్ సమగ్రతను కాపాడడమే మోదీ ప్రధాన ధ్యేయంగా కనిపిస్తోందంటూ స్థానిక బీజేపీ శాసనసభ్యుడు ఒకరు వ్యాఖ్యానించారు. ఏకాభిప్రాయంతో, ప్రజల ప్రమేయంతో సమస్యలను పరిష్కరించడమే మోదీ ఉద్దేశం. మణిపూర్‌లో ఆ దిశగా మొదటి అడుగుపడింది.

జి.రాజశుక
సీనియర్ జర్నలిస్ట్

కశ్మీర్ మహాయోగిని లల్లేశ్వరీమాత



ఈమెను లాలేశ్వరి, లాల్ దేడ్ అని కూడా అంటుంటారు. కశ్మీర్ పండిట్‌లకు ఆమె ఒక ఆరాధ్య మహాయోగిని. ఈమె కశ్మీర్‌లో శైవ సిద్ధాంతాన్ని పునరుద్ధరించారు, ఆచరించారు, ప్రజలకు మార్గదర్శనం చేశారు. కశ్మీరి పండిట్లకు వారి ఆరాధ్య యోగిని లల్లేశ్వరి మాత నుంచి సంక్రమించిన గొప్ప గుణం సహనంగా చెప్పుకోవచ్చు. కశ్మీర్‌లోని ప్రఖ్యాత నగరం శ్రీనగర్ ఈమె జన్మస్థలమని చరిత్ర చెబుతోంది. శ్రీనగర్‌లో చాలావరకు పవిత్ర వితస్తా నది ప్రవహిస్తూ ఉంటుంది. నగరంలో నది మీద ఏడు వంతెనలు ఉన్నాయి. ఐదవ వంతెన ప్రాంతంలో ఈమె జన్మించిందంటారు.

సహజ కౌల్ అనే సదాచార సంపన్నుడైన కశ్మీర్ పండిట్ ఈమె తండ్రి. ఆయన శారికాదేవి భక్తుడు. ఈయన ఇంటికి ప్రతిరోజు అనేక మంది పండితులు, యోగులు వస్తుండేవారు. ఒక రోజు అలా వచ్చిన ఒక మహా యోగి "మీ ఇంట్లో ఒక మహాశక్తి జన్మిస్తుంది" అని ఆశీర్వదించారు. అలాగే కొంత కాలానికి ఒక బాలిక జన్మిం చింది. ఆమె బాల్యం నుండే విలక్షణమైన ఆకర్షణ, ప్రశాంత చిత్తం, కరుణా దృక్కులతో ఉండేది. ఆమెకు తల్లితండ్రులు పెట్టిన పేరు గుణారి. పేరుకు తగ్గట్టు సుగుణాలరాశి. ఏడేళ్ల ప్రాయంలో అప్పటి ఆచారాన్ని బట్టి ఆమెకు వివాహం చేశారు. అత్తగారింట్లో ఆమెను పద్మావతి అని పిలిచేవారు. ఆమె దురదృష్టమేమో కాని అత్తగారు కట్నం పేరుతో అనేక బాధలు పెట్టేది. గుణారి అన్నిటిని చాలా ఓర్పుతో సహిస్తూ అందరికీ సేవచేసేది. రాత్రుళ్లు ఎక్కువగా దైవచింతనలో గడిపేది. ఇలా క్రమేణా ఎక్కువకాలం దైవచింతనలో గడపసాగింది. ఒక్కొక్కసారి ఎవరు పిలిచినా దైవధ్యానంలో ఉన్న ఆమెకు తెలిసేది కాదు. ఏకాంత ధ్యానంలో ఎక్కువసేపు ఉండేది. గుణారి తల్లి చేస్తున్న ఫిర్యాదులతో ఆమెను నిశితంగా గమనించసాగాడు. తన కష్టాల పట్ల సహనం ప్రదర్శించేది. తను ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించడానికి ఈవిధంగా ఆలోచించేది.. **"మనస్సనే ఈ మహా సముద్రాన్ని గమనించు, దీన్ని అదుపులో పెట్టుకోక పోతే నీ మనసులో అగ్ని జ్వాలలు పుడతాయి. మనస్సులో పుట్టే అగ్నిజ్వాలలు చుట్టూ ప్రక్కల ప్రతీది దహించివేస్తాయి. అయినా తెలివి గలవారు ఇలాంటి పరిస్థితులను లెక్కచేయకూడదు".** ఆమె ప్రతిరోజు అర్ధరాత్రి ఎక్కడికో వెళ్లివస్తుండేది. ఒకరోజు భర్త ఆమెను వెంబడించాడు. ఆమె చేస్తున్నది చూసి ఆశ్చర్య పోయాడు. గుణారి అర్ధరాత్రి వితస్తా నది మధ్యలోకి నడచి వెళ్లేది. స్నానము చేసేది. బిందెనిండా నీళ్లు ముంచుకుని ఇంటికి తిరిగి వచ్చేది. నది నుంచి తెచ్చిన నీళ్లను ఇంట్లోని గిన్నెల్లో పోసుకునేది. మిగిలిన వాటిని కిటికీ గుండా ఇంటి పెరట్లోని ఒక కుండాన్ని నింపేది. ఇదే కుండాన్ని చుట్టుపక్కల వాళ్లు పవిత్రమైనదిగా భావించి దానిని "లల్లా త్రాగ్" అని అనడం ప్రారంభించారు. కొద్ది కాలంలోనే ఆ కుండం ఒక పవిత్ర తీర్థంగా మారి పోయింది. అనేక మంది వచ్చి దర్శించుకోసాగారు. భర్త ఆమెను దైవాంశగా భావించడం మొదలుపెట్టాడు. అలాగే ఇరుగు పొరుగు వారు అత్తగారు పెట్టే బాధల పట్ల ఆమె చూపే సహనానికి ఆశ్చర్య పోయేవారు. అందుకే ఇప్పటికీ కశ్మీర్‌లో అమాయకంగా నిర్మలంగా కనిపించే ఆడ పిల్లలను "లాల్ దేడ్" అని సంబోధిస్తుం టారు. గుణారిలోని దైవత్వాన్ని చూసి పెద్ద సంఖ్యలో ప్రజలు ఆమెను దర్శించుకోసాగారు. ప్రజల తాకిడి ఆధ్యాత్మిక సాధనకు భంగం కలిగిస్తోందని ఒకరోజు అడవిలోకి వెళ్లిపోయింది. భర్త ఎలాగో నచ్చచెప్పి ఆమెను వెనుకకు తీసుకొచ్చాడు. అయితే గుణారికి అలా తిరిగి రావడం నచ్చలేదు. అప్పుడప్పుడు ఎండ, వాన, చలిని లెక్కచేయకుండా నిర్జన ప్రదేశాల్లో తిరగనారంభిం చింది. సేదా మోల్ అనే గురువు ప్రేరణతో ఆధ్యాత్మిక సాధనకు నాంది పలికింది. అనంతరం విశ్వ గురువైన ఆ సర్వేశ్వరుని అన్వేషించింది. నిష్కామ కర్మను నమ్ముకుంది. సేదా మోల్ ఒకసారి ఆమె ఇంటికి వచ్చాడు. ఆమెను బయట తిరగకుండా ఆదేశించమని ఆమె భర్త గురువును కోరాడు. అప్పుడు లాలేశ్వరి(గుణారి) వారిద్దరిని శ్రేష్టమైన కాంతి, స్నేహితుడు, తీర్థ స్థలమేది అని అడిగింది. వారు సాధారణమైన సమాధానాలను ఇచ్చారు. అప్పుడు ఆమె **"భగవత్ చింతన, దర్శనమే శ్రేష్టమైన కాంతి, దైవమే శ్రేష్టమైన మిత్రుడు, అతడిని అన్వేషించి కనుగొన్న స్థలమే శ్రేష్టమైన తీర్థం.. ఆ అన్వేషణే పరమపవిత్రమైన కర్తవ్యం, సంతోషం"** అని వారి సమాధానాలను సవరించింది. అలాగే ఒకసారి ఆమె అత్తగారు ఇంట్లోని పూజలో పాల్గొనడానికి సేదామోల్‌ను పిలుచుకు రమ్మని లాలేశ్వరిని గురువు ఇంటికి పంపించింది. ఆమె గురువు ఇంటి బయటి నుంచే గట్టిగా పిలిచింది. దానికి గురుపత్ని బయటకు వచ్చి ఆయన ధ్యానంలో ఉన్నారు ఎందుకలా అరుస్తావ్? అని మందలిం చింది. బదులుగా లాలేశ్వరి "ఆయన ఈరోజు పొద్దున్నే నందన్మార్గ్ లో గుర్రం వల్ల గాయపడ్డారు.. సక్రమంగా ధ్యానం చేయగలుగుతున్నారా?" అని అడిగింది. ఇది విని సేదామోల్ బయటకు వచ్చాడు. ఆమె అంతరదృష్టి/ అతీంద్రియ శక్తులకు ఆశ్చర్య పోయాడు. శిష్యురాలి కాళ్ల మీద పడిపోయాడు.

కోపంగా మాట్లాడిన తన భార్యను క్షమించమని కోరాడు. ధ్యానంలో ఉన్నప్పుడు దైవం మీద కాకుండా పొలంలో కట్టకుండా వదిలేసిన గుర్రాన్ని గురించి ఆలోచిస్తున్నానని అన్నాడు. లాలేశ్వరి ఇతరుల భౌతిక స్థితి, మనః స్థితులను తెలుసుకోగల మహాయోగిని అని ఇప్పుడే తెలుసుకున్నానని చెప్పాడు. ఒకసారి బయట తిరుగుతున్న లాలేశ్వరిని ఆమె మామగారు మందలించారు. ఇందుకు లాలేశ్వరి మామగారికి వేదాంత, వైరాగ్య పరమైన సమాధానాన్ని ఒక పద్యం రూపంలో చెప్పింది. ఇలా ఆ మహనీయురాలు ఎన్నెన్నో మహిమలు ప్రదర్శిస్తూ, తన సరళమైన ఆధ్యాత్మిక తత్త్వబోధనలతో కశ్మీర్ ప్రజలకు చక్కటి మార్గదర్శకురాలైంది. ఆమె బోధనలు 'లల్లా వాక్యా', 'వాట్సున్'గా ప్రసిద్ధి కెక్కాయి. లాలేశ్వరి 1320లో జన్మించారు. ఆమె 1392లో నిర్యాణం చెందినట్లు అంచనా.

'జై లాలేశ్వరి మాత'



మహావాది రామకృష్ణ

అక్టోబర్ 2 విజయ దశమి

ఇతర పండుగలు సాధారణంగా ఏదో ఒక ప్రత్యేకత కలిగి ఉంటాయి. విజయదశమి వాటికి భిన్నంగా మనలో బహుముఖంగా ప్రేరణ కలిగించేలా ఉంటుంది.మన పురాణాలలోనూ, చరిత్రలోనూ ఈ పర్వదినం నాడు సంభవించిన ఘట్టాలే అందుకు కారణంగా పెద్దలు చెబుతారు. దశ శిరస్సులు గల రావణుడిని రాముడు సంహరించినందున 'దశహరా' ('దశ(కంఠ)హర'), 'దసరా' అని పేర్లు వచ్చాయని చెబుతారు. 'దశ(కంఠ)హర' అనే పేరే దసరాగా పరిణమించిందని కొందరి భావన.. నిత్యం విజయాలు కలగాలని ఆకాంక్షించే వారికి 'విజయదశమి' వేగుచుక్క లాంటిది.

విజయోస్తు దసరా...

విజయదశమి అనగానే అనేక కథలు,గాథలు తవ్వుకొని వస్తాయి. అర్థవంతం,స్ఫూర్తిమంతమైన విశేషాలు సాక్షాత్కరిస్తాయి. విజయదశమి ప్రధానంగా రాక్షస (మహిషాసురుడు) సంహారానికి సంబంధించి నదే అయినా, దశమి పండుగ కథలు, గాథలు ఎన్నో దివ్య సందేశాలను అందిస్తాయి.

మహిషాసురుడు అమరత్వం కోసం బ్రహ్మ గురించి తపస్సు చేశాడు. అమరత్వం తప్ప మరేదైనా కోరుకొమ్మని బ్రహ్మఅన్నప్పుడు మహిళ చేతిలో మరణాన్ని కాంక్షిం చాడు. అబల వల్ల తనకేమీ ముప్పులేదన్న ధీమాతో ముల్లోకాలను ముప్పతిప్పలు పెట్టసాగాడు. దేవేంద్రు డిని ఓడించి దేవలోకాధిపతి అయ్యాడు. దేవతా గణం ఆదిశక్తిని ఆశ్రయించింది. త్రిమూర్తులు, సకల దేవతల తేజస్సు నుంచి 'దశభుజ సహస్రేణ సమన్తా ద్వ్యాప్య సంస్థితాం' అన్నట్లు వేయి చేతులతో దిగంతా లకు వ్యాపించి సింహవాహిని అవతరించింది. కామరూపధారి మహిషుడితో తొమ్మిదినాళ్లు పోరాడి అంతంచేసింది.

అందుకే ఉపాసకులు, భక్తులు తొమ్మిది రోజులు శ్రద్ధాసక్తులతో అమ్మవారిని ఆరాధిస్తారు. 'కుమారీ పూజ' పేరుతో 2–10 సంవత్సరాల మధ్యవయస్సు గల బాలికలను 'అమ్మ'కు ప్రతిరూపంగా పూజించి నూతన వస్త్రాలు సమర్పిస్తారు. రెండేళ్ల వయసు గల శిశువును కుమారిఅని, మూడేళ్ల చిన్నారిని త్రిమూర్తి, నాలుగేళ్ల పాపను కల్యాణి, అయిదేళ్ల బాలికను రోహిణి, ఆరేళ్ల బాలికను కాళిక, ఏడేళ్ల బాలికను చండిక, ఎనిమిదేళ్ల బాలికను శాంభవి, తొమ్మిదేళ్ల బాలికను దుర్గ, పదేళ్ల బాలికను సుభద్ర అని వ్యవహరిస్తారు.

మహర్నమి పూజ తరువాత సాయంత్రం దశమి తిథి ఉన్నప్పుడు విజయదశమిని ఆచరిస్తారు. ఆ రోజు నక్షత్రోదయ వేళను 'విజయ ముహూర్తం'గా వ్యవహరి స్తారు. ఆ సమయాన్ని 'సర్వకామార్థ సాధకం'అని చింతామణికారుడు వ్యాఖ్యానించాడు. ఆ సమయంలో ప్రారంభించే పనులు జయప్రదమవుతాయని విశ్వాసం. విజయదశమి వీరుల పండుగ కూడా. ఆనాడు ఆయుధాలను పూజిస్తారు. వర్తమానంలో ఆయుధాలు అంటే కేవలం అస్త్రశస్త్రాలే కాదు. ఆయా వృత్తుల వారి పరికరాలు కూడా. (అప్పట్లో చక్ర వర్తులు, రాజులు ఆయుధ పూజ చేసి జైత్రయాత్రలు ఆరంభించేవారు కనుక ఆ పేరు ప్రధానంగా స్థిర పడింది) జైత్రయాత్రలకు విజయదశమి సుమూ హూర్తంగా ఉండేదట. వేదపండితులతో వేదపారా యణం చేయించేవారు. దీనినే 'వేదసభ' అంటారు.

క్షీరసాగర మథనంలో ఉద్భవించిన శమీ (జమ్మి) వృక్షంలో అపరాజితదేవి కొలువై ఉంటుందని, దశమి నాడు ఆ చెట్టును పూజించడం వల్ల లక్ష్మీదేవి ప్రసన్న మవుతుందంటారు. రావణవధకు ముందు, వధానం తరం అయోధ్యకు వెళ్లబోయే ముందు శ్రీరాముడు శమీ వృక్షాన్ని, అపరాజిత దేవిని అర్చించాడని పురాణగాథ. పాండవులు అజ్ఞాతవాసానికి ముందు తమ ఆయుధాలను ఈ వృక్షంపై భద్రపరిచారని భారతం చెబుతోంది. అపరాజితా దేవిని అర్చించి 'శమీ శమయతే పాపం శమీ శత్రు వినాశినీ/అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియవాదినీ' అని ప్రదక్షిణలు చేస్తే శనిదోషాలు తొలగిపోతాయని చెబుతారు. ఈ చెట్టు ఆకులను 'బంగారం'గా వ్యవహరిస్తారు. పూర్వం రఘుమహారాజు కోసం కుబేరుడు జమ్మి చెట్టుపై బంగారు వాన కురిపించాడట. అందుకే జమ్మి పూజానంతరం దాని ఆకులు సేకరించి బంగారంగా బంధుమిత్రులకు పంచుతూ పెద్దల ఆశీస్సులు తీసుకుంటారు.

దసరా వేడుకలకు ఘన చరిత్ర ఉంది. విజయ నగరం రాజులు హంపీలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేవారట. ఆ సామ్రాజ్య పతనం తరువాత మైసూర్ మహారాజులు (వడయార్ రాజవంశీయులు) వీటిని అందిపుచ్చుకున్నారు. వారు 17వ శతాబ్ది తొలినాళ్లలో ఈ ఉత్సవాలను శ్రీరంగపట్టణంలో నిర్వహించేవారని, మూడవ కృష్ణరాజ వడయార్ హయాంలో(1805నుంచి)ఇవి మైసూరుకు మారాయి.

దేవరగట్టు ఉత్సవం

విజయదశమి నాడు వివిధ ప్రాంతాలలో జరుపుకునే ఉత్సవాలలో విలక్షణమైనది ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లాలో 'దేవరగట్టు కర్రల సమరం' (దేవరగట్టు ఉత్సవం) ఆ రోజు రాత్రి కాగడాల వెలుగులో జరుపుకునే దీనిని 'బన్నిఉత్సవం' అనీ అంటారు. ప్రచారంలో ఉన్న కథనం ప్రకారం, 'త్రేతా యుగంలో మణి, మల్లాసురులనే రాక్షసుల బాధలు భరించలేని మునులు పార్వతీ పరమేశ్వరులను శరణువేడగా, రాక్షస సంహారానికి ఆదిదంపతులు మాల, మల్లేశ్వరులుగా అవతరించారు. అయితే దేవమానవుల వల్ల పొంచిఉన్న ముప్పు నుంచి తమను కాపాడాలంటూ రాక్షసులు అప్పటికే శివుడిని ఆశ్రయించి వరం పొందారు. దీనితో శివపార్వతులు దేవమానవులుగా కాకుండా భైరవరూపంలో తొమ్మిది రోజులు పోరాడి దానవులను సంహరించారు. భైరవమూర్తులను తమ ఆరాధ్య దైవాలుగా గుర్తించిన రాక్షసులు, తమకు ముక్తిని ప్రసాదించాలని, విజయ దశమి నాడు పిడికెడు మానవ రక్తమైనా సమర్పించేలా చూడాలని వేడుకున్నారట. అప్పటినుంచి ఈ 'సమరం' సాగుతూ వస్తోందని కథనం. ఆ ప్రాంత చుట్టుపక్కల గ్రామాల వారు ఇనుప వృత్తాలు తొడిగిన కర్రలు చేతబూని 'స్వామి ఉత్సవం తమదంటే తమది' అంటూ పరస్పరం అద్దుకుంటారు. ఈ క్రమంలో తలలు పగిలినా వెనుకంజవేయరు. ఉత్సవ విగ్రహా లను ఊరేగించిన తరువాత ఒక భక్తుడు తొడకోసి పిడికెడు రక్తాన్ని ధారపోసి, అనంతరం ఆలయానికి చేరి భవిష్యవాణి వినిపిస్తారు. వర్తమానంలో ఇది వింతగా అనిపించినా, 'ఇది ఆచారంగా వస్తున్న ఆరా ధనే కానీ ఆటవికం కాదు' అని స్థానికులు చెబుతారు.



డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

జయజయ

ఆమె మాట పదును, బాట సూటిగా, ధాటిగా. రాజీ అన్నదీ తెలియదు. ఎన్నడూ వెనక్కి తగ్గిందీ లేదు. ప్రతిభ చూపారు. దక్షత చాటారు. సమర్థతకు మారు పేరు అయ్యారు. చదివిన చదువు, ఎంచుకున్న వృత్తి, అనుసరించిన మార్గం ఆ వనితకే ప్రత్యేకం. భారత స్వాతంత్ర్య ఉద్యమ పథంలో ముందు వరసన నిలిచిన క్రియాశీలి.

పేరు లీలారాయ్. బెంగాలీ. నేతాజీకి ఆత్మీయ. డెబ్బయ్ సంవత్సరాల జీవితకాలం ఆమెది. పుట్టిన తేదీ అక్టోబరు 2. ఆ సంవత్సరం 1900. తనకు 30 సంవత్సరాల వయసులో వనితల పత్రికను ప్రారంభించారు. అంతా మహిళలతోనే నడిపించారు. ఆ పత్రిక 'జయశ్రీ'. అలా పేరు పెట్టింది విశ్వకవి!

లీలారాయ్ స్వస్థలం సిల్హెట్. పచ్చని ప్రకృతి వాతావరణం. సహజ సంపదకు ఆలవాలం. నదుల ప్రాంతంగా ఎంతో ఖ్యాతి ఉంది. ప్రధానంగా సుర్మానది. జలవనరుగా అక్కడి ప్రజలందరినీ ఆదుకునే భాగ్యస్థలి. ఆ ప్రదేశం పుట్టినిల్లుగా ఉన్న లీలకు తొలి నుంచీ ప్రాకృతిక సౌందర్యం మీద అపార ప్రేమ.

అదే సిల్హెట్– ముఖ్యంగా తేయాకు పరిశ్రమకు ఆటపట్టు. ఎంతోమంది స్త్రీలు అందులో పనిచేస్తుండేవారు. వారి శ్రమైక జీవన సౌందర్యానికీ పరవశించేవారు ఆమె. శ్రమించినా, అందులోనే మమేకం కావాలన్నా అది వారికే చెల్లు. శ్రమశక్తికి పర్యాయపదం పడతి అని ఎన్నో సందర్భాల్లో చాటి చెప్పారు లీల. తన జన్మభూమే తనకు శక్తి ప్రదాత అంటుండేవారు.

ఆమె తండ్రి గిరీశ్ చంద్ర. విద్యావేత్త. కీలక అంశాలెన్నింటినో ఆకళింపు చేసుకున్న నిపుణులు. సమకాలీన విషయాల గురించి నేతాజీ సుభాష్‌చంద్రబోస్‌కే విశదపరచిన ప్రవీణులు. అంతటి మేధావి తనయ కాబట్టే, లీలారాయ్‌కీ సహజసిద్ధంగానే గమనింపు పటిమ అలవడింది. ఆమె మాటల్లోనే చెప్పాలంటే...

తెలియడం, తెలియనితనం – ఈ రెండే ఎవరి స్థితినైనా నిర్ణయిస్తాయి.

ఏదైనా సమస్యకు పరిష్కారం కావాలంటే... ముందుగా అసలు స్థితిని గమనించాలి. పూర్వాపరాలు అవగతం చేసుకోవాలి.

పూర్వ నిర్ణయం వద్దు. ఏదో ఒక కోణం నుంచే ఆలోచించకూడదు. తొందరపడి నిర్ణయానికి రావడం అసలే కూడదు. ఇవన్నీ కేవలం పుస్తక జ్ఞానం వల్ల రావు. అనుభవాల నుంచి లభిస్తాయి.

స్త్రీ విద్యను ప్రోత్సహించి తీరాల్సిందే. లేదంటే, అవకాశవాదులు తయారవుతారు. ఆడవారిని మాటలతో మభ్యపెట్టి మోసాలకు తెరతీస్తారు. ఆ మాటల మర్మాన్ని గ్రహించడం ఆలోచనాపటిమతోనే సాధ్యమవుతుంది. అందుకే స్త్రీలు చదవాలి... చుట్టూ ఉన్న అందరినీ.

– ఇటువంటి నిశ్చిత అభిప్రాయాలతో ముందుకు సాగారు లీల. పుస్తకాలతో పాటు సమాజాన్నీ అధ్యయనం చేసిన తండ్రిది వృత్తిరీత్యా న్యాయమూర్తిత్వం. ఆయన నుంచి న్యాయశాస్త్ర సారాంశాన్ని, విలువల ప్రాధాన్యాన్ని సవివరంగా తెలుసుకున్నారామె.

ఆమె మాతృమూర్తి కుంజలత. విద్యాధికురాలు. నాయకత్వ లక్షణాలు నిండినవారు. విద్యాలయ చదువుల్లో అగ్రగామిగా నిలిచినవారు. తల్లి నుంచి విద్యాసక్తిని, ఆ శక్తిని లీల పుణికి పుచ్చుకున్నారు.

కోల్‌కతాలోని కళాశాల నుంచి పట్టభద్రత పొందారు. ఆ కాలంలో సునిశిత ప్రజ్ఞ కనబరిచారు. విద్యలో అగ్రస్థానం సాధించి, స్వర్ణపతకాన్ని సొంతం చేసుకున్నారు. ఆంగ్ల భాషలో అపార పాటవం కారణంగా, నగదు పురస్కారాన్నీ అందుకున్నారు.

సహ విద్యకు సంబంధించి; లీలారాయ్, ఆమె మాతృదేవి కూడా ఒక ఉద్యమాన్నే నడిపారు. ఆ రోజుల్లో అందునా సంబంధిత విశ్వవిద్యాలయంలో స్త్రీలకు విద్యార్జన అనుమతి లేదు. అటువంటి స్థితిగతులను మార్చాలని, వనితలకు విద్యావకాశాలు విస్తృతమయ్యేలా చేయాలనీ తల్లిదండ్రులతోపాటు లీల ఎంతగానో పరిశ్రమించారు. ఆ శ్రమకు ఫలితం దక్కింది.

'చదువు అందరికీ సమానమే. ఆ అవకాశం కొందరికే పరిమితం అంటే ఎలా? మహిళలనీ విశ్వవిద్యాలయంలో చదవనివ్వండి. వారి దక్షతను వారు నిరూపించుకునే సావకాశం కలిగించండి. అంతేకానీ, అంతరాలు చూపకండి' అంటూ నినదించింది లీలారాయ్ కుటుంబమంతా. ఉన్నతాధికారులు దిగివచ్చారు.

విద్య, సమాజం రెండు కళ్లుగా భావించిన మహిళామణి లీల ఢాకాలో బాలికల విద్యాలయాన్ని స్థాపించారు. ఆ రోజుల్లో అమ్మాయిల చదువులకు ఏర్పడిన ఆటంకాలన్నింటినీ ఒక్కటొక్కటిగా తొలగించే ప్రయత్నం చేశారు. వృత్తి సంబంధ శిక్షణతో జీవితాలు మెరుగుపడతాయని భావించి, ఆ తరహా కోర్సులను ప్రవేశపెట్టి అమలులోకి తెచ్చారు. ప్రత్యేకించి బాలికల సంక్షేమం, పురోగతికి సమధిక ప్రాధాన్యమిచ్చారు.

ఆత్మరక్షణ అత్యవసరం. ఆడపిల్లలు చిన్ననాటి నుంచే యుద్ధ విద్యలు నేర్చుకుంటే, సబలలుగా రూపొందుతారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొంటారు. అదే ఉద్దేశంతో, మార్షల్ ఆర్ట్స్‌ను అన్ని విధాలా ప్రోత్సహించారామె. విశేషించి అనేక విభాగాలను ఏర్పాటుచేసి నిర్వహించారు.

స్త్రీశక్తి

అది 1921. మనకు స్వాతంత్ర్యం రావడానికి కొన్ని దశాబ్దాలముందు. ఆ సమయంలో నాటి బెంగాల్ ప్రాంతానికి వరద తాకిడి సంభవించింది. ఆర్తులను ఆదుకునేందుకు ముందడుగు వేశారు లీల. విద్యార్థినీ బృందాలను ఏర్పరచి, తానే ముందుండి సేవ వైపు నడిపించారు. సహాయక చర్యలు ముమ్మరమయ్యేలా పుష్కల సహకారాలు అందించారు.

అదిగో– సరిగ్గా ఆ సేవాకాలంలోనే నేతాజీ దర్శనభాగ్యం ఆమెకు కలిగింది. విశ్వవిద్యాలయాన్ని సేవాస్థావరంగా మార్చాలని అభిప్రాయపడ్డారు నేత. ఆ కోవలోనే అందరూ మహిళలతో సేవా సంఘం ఏర్పాటైంది. వారంతా విశ్వవిద్యాలయంవారే.

నాడు విద్యార్థినులంతా ఒక్కుమ్మడిగా కదిలారు. విరాళాలు సమీకరించారు. ఇతర సహాయ బృందాలను కూడగట్టారు. వస్తురూపంలో సేకరించి, బాధితులకు అండదండ అయ్యారు. సహాయ వెల్లువకు ముగ్ధులయ్యారు నేతాజీ. శభాష్ అనేలా వెన్నుతట్టారు.

భావాల విస్తృతికి పత్రిక అవసరాన్ని గుర్తించిన లీల మహిళాశక్తిని కేంద్రీకరించారు. జయశ్రీ పత్రికను స్థాపించి నిర్మాణ, నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలన్నింటినీ తానే వహించారు. సంపాదకీయం, రచనలను వనితలలోనే రాయించారు. పత్రిక ఆరంభానికి ముందు రవీంద్రనాథ ఠాగూర్‌ను సంప్రదించారు. 'మంచి పేరు సూచించండి గురువర్యా' అని అభ్యర్థించారు. విజయీభవ అని ఆశీస్సులందించిన ఆ విశ్వకవి 'జయశ్రీ' పేరును సూచించడంతో, ఆమె ఆనందానికి అవధి లేకుండా పోయింది అప్పుడు. నామకరణానికి తగిన విధంగానే జయప్రదమైంది ఆ కృషి.

నిర్వాహక సంపాదకురాలిగా లీలారాయ్ అభిప్రాయాలు:

అక్షరానికి ఉన్న శక్తి అనంతం. ప్రభుత్వాలను సైతం మార్చివేయగలిగిన సత్తువ అక్షరానికే ఉంది, ఉంటుంది.

సమాజ ప్రతిబింబం పత్రికే. నిర్వహణా ఆ విధంగానే ఉండాలి. రాయడం, రాయించడం, చదవడం, చదివించడం, ఆలోచన చేయడం, ఆచరణకు తేవడం... ఇవన్నీ రచయిత్రుల / కవయిత్రుల బాధ్యతలు. వారికి క్షేత్రస్థాయి వాస్తవాలన్నీ తెలుసు. ఆశయాన్ని కార్యరూపంలోకి తేవడమూ వారి అలవాటు. అందువల్లనే పత్రికల సంఖ్య పెరగాలి. వాటిల్లో రాసే రచయిత్రుల సంఖ్యా విస్తరించాలి.

ఉద్యమం నడపాలన్నా, జయధ్వానం మోగించాలన్నా పత్రికలకే సుసాధ్యం. అవి ఆలోచన రీతులను ప్రభావితం చేస్తాయి. సన్మార్గం వైపు ప్రజలను నడిపిస్తాయి. ప్రభుత్వాల కర్తవ్యాలను సూచిస్తాయి. ఏ రకమైన లోటుపాట్లనైనా ప్రభుత్వ దృష్టికి తెస్తాయి.

పత్రికలను ఏ ఆధిపత్యాలూ శాసించలేవు. ఏ పత్రికకైనా స్వయం నియంత్రణే అత్యవసరం. ఎంత బాధ్యతగా వ్యవహరిస్తే, అంత ఉత్తమంగా రూపుదిద్దుకుంటుంది జన జీవితం.

లీలారాయ్ ఆదర్శాలకు సహ మహిళల తోడ్పాటు మరింత వన్నె తెచ్చింది. భర్త అనిల్‌చంద్ర అందించిన ప్రోత్సాహం స్ఫూర్తిదాయకంగా మారింది. వనితాలోకానికి అండగా నిలవాలన్న తపన లీలతో ఒక ప్రత్యేక సంస్థ నిర్మాణక్రియకు కారణమైంది. దీపాలి సంఘ అని పేరు. వెలుగుల కోసం ముందుకు కదిలి ఉద్యమ నగారా మోగించారు పడతులందరూ. మన దేశానికి స్వాతంత్ర్యం కోసం పలు విధాల ఆందోళనలు చేపట్టారు. పరపాలాకుల గుండెలదర గొట్టారు.

అదే ఉద్యమకాలంలో ఆంగ్లేయుల శాసనాలకు ఉల్లంఘన విస్తారమైంది. అగ్రభాగాన నిలిచి నగారా మోగించిన లీలను ఆరేళ్లపాటు కారాగారంలో నిర్బంధించింది పరప్రభుత్వం. అయినా వెన్ను చూపలేదు ఆ ఉద్యమ నాయిక. ఆంగ్ల పాలకులను తరిమిగొట్టేలా మరిన్ని వ్యూహరచనలు చేశారామె.

క్విట్‌ఇండియా ఉద్యమంలో లీల దంపతుల నినాదానికి పరపాలక వర్గం గడబిడలాడింది. దిక్కుతోచక బిత్తర చూపులు చూసింది. వారిని బంధించాలని చుట్టూ చేరిన ఆంగ్ల పోలీసులను మహిళా బృందాలు నిలువరించి ఎదుర్కొన్నాయి. వనితల బలం ముందు గిజగిజలాడింది అధికారం!

లీలారాయ్ పత్రికను ఆపివేయించేందుకు కూడా ఎత్తుగడలు వేసింది ఆంగ్ల ప్రభుత్వం. ఆ కారణంగానే మూసివేత తప్పలేదు. అయినప్పటికీ, కలానికి సంకెళ్లు పడినప్పటికీ, ఆమె గళం మటుకు ఆగలేదు. జైహింద్ అంటూ నినదించింది. జాతీయ స్థాయిన వనితల ఐక్యతా సంస్థ ఆవిర్భవించింది.

మనకు స్వాతంత్ర్యం, అనంతర పరిణామాలూ తెలిసినవే. వీటన్నింటి నడుమ లీలారాయ్ జ్ఞాపకాలు మనందరి హృదయాలనీ అలరిస్తూనే ఉంటాయి.

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్



ఫకీర్ మోహన్ సే

తులనాత్మక

"A Writer is usually the product of his age" ప్రతీ రచయిత తన కాలాన్ని ప్రతిబింబిస్తాడు. నాటి సామాజిక జీవనాన్ని తన రచనలలో పొందుపరుస్తాడు. సమాజ హితం కోరేది సాహిత్యం. విలువలను నిలబెట్టేందుకు, పెంపొందించుకొనేందుకు దోహదపడుతుంది. 19వ శతాబ్దం ఉత్తరభాగం, 20వ శతాబ్ద ప్రారంభంలో దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితులకు ఎంతో సారూప్యం ఉంది. వాటిని ప్రతిబింబిస్తూ ఎన్నో రచనలు వచ్చాయి. తెలుగులో గురజాడ వేంకట అప్పారావు (1862–1915), ఆయనకు సమకాలికులుగా ఒరిస్సాలో ఫకీర్ మోహన్ సేనాపతి (1843–1924), పంజాబ్‌లో సర్దార్ పురాన్‌సింగ్ (1881–1931), ఉత్తరప్రదేశ్‌లో భారతేందు హరిశ్చంద్ర (1850–1885), తమిళనాడులో సుబ్రహ్మణ్యభారతి (1892–1921), కేరళలో కుమరన్ ఆశాన్ (1873–1914), అస్సాంలో లక్ష్మీనాథ్ బెజ్‌బోరా (1868–1938), మహారాష్ట్రలో కుషవసల్ (1866–1905) మొదలైన వారి రచనలు నాటి పరిస్థితులను ప్రతిబింబించేవే.

గురజాడ కళింగాంధ్ర కవి. విజయనగర సంస్థానాధిపతి ఆనంద గజపతికి ఆప్తుడు. తెలుగు సాహిత్యానికి గజమెత్తు పుస్తకాలు సమర్పించిన శ్రీపాద సుబ్రమణ్యశాస్త్రి మాటలలో, 'దేశం ఎంతగా పరుల పాదాల కింద నలిగిపోవాలో అంతగానూ నలిగిపోయాకా, జాతి ఎంతగా బానిస అయిపోవాలో అంతగానూ బానిస అయిపోయాకా, భాష ఎంతగా దిగిజారిపోవాలో అంతగాను దిగజారిపోయాక, భవిష్యత్తు ఎంతగా అంధకార బంధురం అయిపోవాలో అంతగానూ అంధకార బంధురం అయిపోయాకా పుట్టుకు వచ్చాడీ మహాకవి గురజాడ.' ఆయన 'కన్యాశుల్కం' నాటకం వినోదం కోసమే రాసినది కాదు. ఎన్నో ప్రయోజనాలను ఆశించి రాసినది. ఇలాంటి పరిస్థితులలో ఒరిస్సాలో పుట్టిన కవి ఫకీర్ మోహన్ సేనాపతి (జనవరి13, 1843– జూన్ 14,1924).

ఫకీర్ మోహన్‌ను ఉత్కలా బ్యాసకబీ (ఒడిషా వ్యాసుడు) అంటారు. ఆయన కవి, రచయిత, సామాజిక తత్త్వవేత్త మాత్రమే కాదు, గొప్ప మాతృభాషా ప్రేమికుడు. ఒడియాకు ప్రత్యేక గుర్తింపు తేవడంలో ప్రముఖపాత్ర పోషించారు. ఆయనను ఒడియా జాతీయవాద, ఆధునిక ఒడియా సాహిత్య పితామహునిగా పిలుస్తారు.

ప్లాసీయుద్ధంతో (1757) ఆంగ్లేయాధిపత్యానికి బీజాలు పడ్డాయి. బెంగాలీలు ఆంగ్లం నేర్చుకున్నారు. ఒరిస్సా వచ్చి భూములను ఆక్రమించి జమీందారులుగా చెలామణీ అవుతు, ఉద్యోగాల్లో ఎక్కువగా చేరారు. ఫలితం కోర్టుల్లో చెలామణీలో ఉన్న పర్షియన్‌కు బదులు బెంగాలీ ప్రవేశించింది. తరువాత ఒడియాను చంప పూనుకున్నారు. Odia is a dialect of Bengali (ఒడియా బెంగాలీ మాండలికం) అంటూ కాంతీచంద్ర భట్టాచార్య మరికొందరు ఆ భాషను చంపడానికి ప్రయత్నించారు. కాని నాటి కలెక్టరు జాన్ బీమ్స్, రంగాలాల్ బందోపాధ్యాయ, గోల్డ్ బ్యూరీ, ఫకీర్ మోహన్ సేనాపతి పోరాటంతో "Odia is an Original Language" (ఒడియా ఒక స్వతంత్ర భాష) అని ప్రకటింపజేశారు. ఈ పోరాటంలో రాధానాథ్‌రే, నందకిషోర్ బల్, మధు ముఖ్యులు.

మోహన్ జీవించిన కాలం ఒడిస్సా చరిత్రలో చీకటియుగం. ఒరియాలకు సొంత రాష్ట్రం లేక, బెంగాల్, మధ్య, మద్రాసు ప్రావిన్సులలో ఉన్నారు. ఇక సాహిత్యాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశం ఎక్కడిది? మరోవైపు ఒరియా భాషపై దాడి, బ్రిటిష్ ఏజెన్సీ అధికారులు, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు ఒరియాల మనోభావాలను దెబ్బతీయడానికి ప్రయత్నించాయి. దాని ఫలితంగా ఒరియా భాష మాట్లాడే మూడు ప్రాంతాల ఏకీకరణ కోసం జరిగిన పోరాటమే 'దేశ మిశ్రాన్ ఆందోళన'. ఆ సందర్భంలోనే ఆధునిక ఒరియా సాహిత్యాన్ని సుసంపన్నం చేయడానికి ముఖ్య పాఠ్యపుస్తకాలతో పాటు ఒరియా సాహిత్యంలో గద్య రచన చేసిన వారే సేనాపతి. ఆయన సంస్కృత రామాయణ, మహా భారతాలను, ఉపనిషత్తులలోని కొన్ని భాగాలను ఒరియాలోనికి అనువదించాడు.

మద్రాసు రాష్ట్రంలో తెలుగు పాఠ్య పుస్తకాలలో గ్రాంధిక భాషనుపయోగించాలా లేక వ్యవహారిక భాషనుపయోగించాలా? అనేది నిర్ణయించడానికి నియమించిన కమిటీలో వ్యవహారిక భాషనే ఉపయోగించాలంటూ ఏకాకిగా వాదించి, మెజారిటీ సభ్యులు అంగీకరించకపోతే తన చరిత్రాత్మక "అసమ్మతి పత్రాన్ని" సమర్పించి కమిటీ నుండి వైదొలిగారు గురజాడ. కాకినాడలో జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ గ్రాంథికవాదులే అయినా గిడుగు, గురజాడలు మాత్రమే వ్యావహారిక భాషావాదులుగా ఎగతాళికి గురయ్యారు. యువ రచయితలు కూడా ఎగతాళి చేశారట. ఆ సందర్భంలో వేదుల రామకృష్ణ శాస్త్రి, "వారిద్దరు మహాపండితులు, వారిని న్యూనతపరచడం మనకి క్షేమం కాదు. వారి వాదం వినడం, చేతనైతే ఎదిరించడం. ఇది మనం చేయవలసింది" అని యువ రచయితలను మందలించారట.

ఒరియాకు 13వ శతాబ్దం నుండి ఘన సాహితీ వారసత్వం ఉంది. 14వ శతాబ్దంలో నివసించిన సరళా దాస్ మహాభారతం రాశారు. 15, 16వ శతాబ్దంలో జయదేవుని కృతులు, చైతన్య కృతులు ప్రచారంలోకి వచ్చాయి. ఆ కాలంలో ప్రసిద్ధి చెందిన కవులలో ఉపేంద్ర భంజ ఒకరు. ఆధునిక కాలంలో


ఫకీర్ మోహన్

ఒరియాలో విశిష్ట రచనలు చేసినవారిలో ఫకీర్ మోహన్ సేనాపతి, మనోజ్‌దాస్, కిషోర్ చరణ్‌దాస్, కాళిందీ చరణ్ పాణిగ్రాహి, గోపీనాథ్ మొహంతి ముఖ్యులు. 1936లో ఆధునిక ఒడిస్సా ఏర్పాటు ఓ మైలురాయి. భాషా మూల్యాంకన చరిత్రలో ముఖ్య ఘట్టం. ఒరియా భాషా ఉద్యమానికి ప్రాణం పోసింది.

ఒడియా భాషలో అనేక మాండలీకాలున్నాయి. దక్షిణ ఒడిషా మాండలికంపై తెలుగు ప్రభావం ఎక్కువ. ఆ మాండలికాలలో రెల్లి భాష ఒకటి. రెల్లి జాతీయులు మాత్రమే మాట్లాడతారు. వీరు ఒడిషా నుండి వలస వచ్చి కోస్తా ఆంధ్రాలో అనేక జిల్లాలో స్థిరపడ్డారు.

19వ శతాబ్దం చివరిలో, 20వ శతాబ్దం

నాపతి – గురజాడ
పరిశీలన

ప్రారంభంలో సేనాపతి తన జీవితాన్ని ఒడియా భాష పురోభివృద్ధికి అంకితం చేశాడు. ఆయనను ఒడియా కల్పనా పితామహుడని కూడా పిలుస్తారు. ఆయన స్వస్థలం బాలాసోర్. అక్కడ ఫకీర్ మోహన్ కళాశాల, ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయం, పాఠశాలలు ఆయన జ్ఞాపకార్థం నిర్మించారు.

మాయాధర్ మాన్‌సింగ్ సేనాపతిని ఒడిస్సాకు చెందిన థామస్ హర్డీగా అభివర్ణించారు. సంస్కృతం నుండి అనువాదాలు చేశారు. కవిత్వం రాశారు, అనేక


గురజాడ

రకాల సాహితీ ప్రక్రియలలో ప్రయత్నించినప్పటికీ ఆయన ప్రధానంగా ఆధునిక ఒడియా గద్య పితామహుడుగా పేర్గాంచారు. 1897–1915లలో నాలుగు నవలలు 'ఛమాన అధగుంత', 'మము', 'ప్రయాశ్చిత' ఆయన నవలలు. ఈ మూడు సామాజిక జీవిత వాస్తవాలను బహు కోణాలలో అన్వేషిస్తాయి. 1898లో ఆయన ప్రచురించిన 'ఛామన అధ గుంత' (ఆరు ఎకరాలు) నవల ప్రధానమైంది. ఇది ఆధునిక ఒడియా గద్యానికి నాంది పలికింది. ఈ నవల రైతుల దుస్థితి, దోపిడీ భూస్వామి రామచంద్ర మంగరాజ్ ఆగడాలు, ప్రబలంగా ఉన్న సామాజిక నిర్మాణాన్ని ఆవిష్కరించింది. భూమి లేని రైతులు తమపై జరుగుతున్న దోపిడీని ఎదుర్కొన్న ఇతివృత్తంతో వెలువడిన మొదటి భారతీయ నవల. పాత్రల వాస్తవిక చిత్రణ, వ్యవహారిక భాష ఈ నవలకు ఎంతో ఖ్యాతిని తెచ్చాయి. ఫకీర్ రచనలు విద్యా సంస్కరణలు, మహిళా సాధికారత, కుల వివక్షత మరియు ఇతర సామాజిక సమస్యలపై కూడా దృష్టి సారించాయి. విద్యావ్యాప్తి, సామాజిక పురోగతి, విమర్శనాత్మక ఆలోచన ప్రాముఖ్యతను గూర్చి రాశారు. 'లచ్చామా' అనేది పద్దెనిమిదవ శతాబ్దంలో మరాఠా దండయాత్రల నేపథ్యంలో ఒడిస్సాలోని అరాచక పరిస్థితులను తెలియజెప్పే చారిత్రక నవల. ఒడియాలో మొదటి ఆత్మకథ 'ఆత్మజీబాన చరిత' ఆయనదే.

'రేబాటి' (1898) ఒడియాలో చిన్న కథగా విస్తృతంగా గుర్తింపు పొందింది. ఇది ఒక యువ అమాయక బాలిక కథ. ఆమెకు విద్యపై కోరిక, కానీ ప్రాణాంతకమైన అంటువ్యాధితో బాధ. ఆమెను ఓ కుగ్రామంలో ఉంచారు. 'పేటెంట్ మెడిసిన్', 'డాకాముని', 'అధర్మబిట్ట' మొదలైనవి ఇతర కథలు. 1892లో 'ఉత్కళ భ్రమణం' (దీర్ఘ కవిత) రాశారు. సాహిత్యపరంగా 'ఒడిస్సా పర్యటన' అని అర్థం. కాని ఇది యాత్రా కథనం కాదు. ఆ కాలపు ఒడిస్సా పరిస్థితులపై రాసిన వ్యంగ్య కవిత.

ఫకీర్ పేరు వెనుక ఒక కథ ఉంది. మోహన్‌కు సంవత్సరం నిండకనే తల్లి తులసీదేవి, తండ్రి లక్ష్మణచరణ సేనాపతి మరణించారు. వీరిది బాలా సోర్, అమ్మమ్మ పెంచింది. ఏడవ ఏట ఓ వ్యాధి సోకి, చనిపోతాడని అంతా వదిలేశారు. అమ్మమ్మ మాత్రం అంటిపెట్టుకొని బిడ్డ బ్రతికితే ఫకీర్ అని పేరు పెడతానని పీర్ దర్గా వద్ద వాగ్దానం చేసింది.

మొదటి ప్రింటింగ్ ప్రెస్‌ను బాలాసోర్‌లో స్థాపించి 1868 నుండి మోహన్ ప్రచురణలు ప్రారంభించారు. పక్ష పత్రిక 'బోధదాయిని, నవ సంబాద్, సంబాద్ బాహికా పత్రిక' నెలకొల్పి ఒరియా సాహిత్యంలో ఒక కొత్త శకానికి నాంది పలికారు. 'భాషా బిదాని సభ' పేరుతో సంస్థను స్థాపించి, ఒడిస్సా ప్రజలలో భాషపై అభిమానం కలిగేటట్లు ప్రచారం చేశారు.

భారతదేశం వైవిధ్యానికి ఆటపట్టు భిన్న సంస్కృతులు. ఇంత వైవిధ్యంలోనూ ఏకత్వం కనిపించడమే దేశ ప్రత్యేకత. అలా అని భాషా కలహాలు లేవని కాదు. ఈ కలహాలు కావేశాల మధ్య మనం ఐక్యంగా ఉండగలుగుతున్నా మంటే అందుకు హేతువు మన జాతీయ దృక్పథం అనవచ్చు. భాష, మతం, సంస్కృతి కూడా ఏకత్వానికి దోహదం చేసేశక్తులే. రామాయణ, మహా భారతాలు, పండిత భాషే అయినా సంస్కృతం సేతువు మొదలుకొని హిమాచలం దాకా పండిత లోకాన్ని ఏకం చేయగలి గింది. భాషా సాహిత్యాల శక్తి అమోఘం. దీనికి తోడు తులనాత్మక సాహిత్యం కూడా అవసరం.

19వ శతాబ్దంలో తులనాత్మక సాహిత్యం పారిస్‌లో వికసించింది. కాని ఎక్కువకాలం అక్కడ నిలువలేదు. జర్మనీలో హిట్లర్ అధికారంలోనికి రావడంతో యూదు పండితులు ఐరోపా విడిచి అమెరికా విశ్వవిద్యాలయాల్లో చేరి అమెరికాలో తులనాత్మక సాహిత్యాలను అభివృద్ధి చేశారు. ఈ సందర్భంలో జార్జి బెర్నార్డ్‌షా చలోక్తిగా ఇలా అన్నారు. ఒకే భాష వ్యవహరించినా ఆ భాష వల్లనే ఇంగ్లండ్ అమెరికా ప్రజలు భిన్న జాతుల వారయ్యారు. దీనిలో నిజం లేకపోలేదు. అమెరికన్ ఇంగ్లీషు, బ్రిటిష్ ఇంగ్లీషు విభిన్నములుగా వినిపిస్తాయి. కనుక విభిన్నములైన రెండు సంస్కృతులు కూడా ఏర్పడ్డాయి. ఈ అంశం వివిధ భారతీయ భాషల వారికీ వర్తిస్తుంది. ఈ భాషా భేదాలున్నా, భారతీయ సంస్కృతిలో ఏకత్వం కనిపిస్తుంది.

ఆధునిక భారతీయ సాహిత్యానికి వారి వారి భాషలలో (తెలుగు, ఒరియా) మార్గదర్శకులు గురజాడ వేంకటఅప్పారావు, ఫకీర్ మోహన్ సేనాపతి. సామాజిక సంస్కరణలకు వారు చేసిన కృషి సాహిత్యంలో వ్యావహారిక భాషను ఉపయో గించిన కోణం నుంచి పోల్చవచ్చు. గురజాడ కన్యాశు ల్కం, పూర్ణమ్మ కథ, దేశభక్తి గేయం ద్వారా సామాజిక మార్పుకోసం ఆయన చేసిన వాదానికి ప్రసిద్ధి చెందాయి. సేనాపతి ఒడియా సమాజానికి, భాషకు ప్రత్యేక గుర్తింపును తెచ్చారు. వాస్తవిక చిత్రణకు పేర్గాంచిన నవలలతో ఆయన ప్రసిద్ధి చెందారు.

మూలం:

1. ఒరిస్సా రివ్యూ – ఏప్రిల్ 2005 ప్రభు కళ్యాణ్ మహాపాత్ర ఫకీర్ మోహన్ – ఆధునిక శాస్త్ర పితామహుడు–ఒరియా సాహిత్యం.

2. సాహితీ సౌరభాలు – తెలుగు సంస్కృతికి బహుముఖీన సారథి గురజాడ , రామ గణపతిరావు నాయుడు, పేజీ 54–60

3. గురజాడ ఎ బయోగ్రాఫికల్ స్టడీ, కె.సత్య నారాయణ (థీసిస్)

4. Odisha Review April-May 2020 Odia Language and Literature by Dr.Sarbeswar Sena Page 33 to 37 2.

5. Makers of Indian Literature Fakir Mohan Senapathy by Manisimha Page 15.

డా. కాశింశెట్టి సత్యనారాయణ

విశ్రాంత ఆచార్యుడు

అంపశ

మావోయిస్టులు ఆయుధాలు వదిలే వ్యవహారం సరికొత్త మలుపు తిరిగింది. మావోయిస్టు కేంద్ర కమిటీ సీనియర్ మావోయిస్టు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతిని ద్రోహిగా పేర్కొంది. ఆయన అధీనంలో ఉన్న ఆయుధాలను వెంటనే పార్టీకి అప్పగించాలని ఆదేశించింది. అలా అప్పగించని పక్షంలో వాటిని పీపుల్స్ గెరిల్లా ఆర్మీ స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించింది. కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి హోదాలో మల్లోజుల వేణుగోపాల్ ఆయుధాలు వదిలేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ చేసిన ప్రకటనను కేంద్ర కమిటీ తప్పు పట్టింది. మరోవైపు మావోయిస్టు పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది.

ఛత్తీస్‌గఢ్–మహారాష్ట్ర సరిహద్దుల్లోని నారాయణ్‌పూర్ జిల్లా అబూజ్‌మడ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు హతమైపోయారు. మృతిచెందినవారిని రాజా దాదా అలియాస్ కట్టా రామచంద్రారెడ్డి(63) అలియాస్ గుడ్సా ఉసెండీ అలియాస్ విజయ్ అలియాస్ వికల్ప్‌గా, కోసా దాదా అలియాస్ కడారి సత్యనారాయణరెడ్డి(67) అలియాస్ గోపన్న అలియాస్ బుచ్చన్నలుగా గుర్తించినట్టు పోలీసు అధికారులు ధ్రువీకరించారు. కట్టా రామచంద్రారెడ్డి స్వస్థలం తెలంగాణలోని సిద్దిపేట జిల్లా, కోహెడ మండలంలో తీగలగుంట గ్రామం. కడారి సత్యనారాయణరెడ్డి స్వస్థలం సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలంలో గోపాల్‌రావుపల్లి గ్రామం. మావోయిస్టు కేంద్ర కమిటీ భూపతిని ద్రోహిగా ప్రకటించడం, ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యుల ఎన్‌కౌంటర్ కీలకమైన ఈ రెండు ఘటనలు ఒకే రోజున సెప్టెంబర్ 22న చోటు చేసుకోవడం గమనార్హం.

తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధిస్తామని గొప్పలకు పోయిన మావోయిస్టులు ఇప్పుడు తుపాకులను వదిలేస్తామంటూ దిగొస్తున్నప్పటికీ, ఆచరణ సాధ్యంకాని సిద్ధాంతాలతో తుపాకీ నీడన బతికేస్తున్న మావోయిస్టు పార్టీ ఏనాడూ ప్రజాదరణ పొందలేదు. మారుమూల ప్రాంతాల్లో తమ ఉనికి కోసం అభివృద్ధి ఫలాలను అడ్డుకున్న నక్సలైట్లు క్రమంగా కనుమరుగవుతున్నారు. కేంద్రప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ కారణంగా ఆ పార్టీ నాయకత్వం తుడిచిపెట్టుకుపోతోంది. కొత్తగా చేరికలు లేక, వృద్ధ నాయకత్వంతో ఉనికిని కోల్పోతోంది.

కాలం చెల్లిన సిద్ధాంతాల కారణంగా ఏర్పడ్డ సైద్ధాంతిక గందరగోళంతో దిశాదశ కోల్పోయింది భారత కమ్యూనిస్టు పార్టీ – మావోయిస్ట్. దేశం నుంచి నక్సలిజాన్ని మార్చి 31 2026నాటికి పూర్తిగా నిర్మూలిస్తామని ప్రకటించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా అందుకు అనుగుణంగా కార్యాచరణ మొదలుపెట్టారు. అయితే ఈ తీవ్రవాద సంస్థలో ఇప్పటికే ఏర్పడ్డ లుకలుకలు స్వీయ ధ్వంసానికి దారి తీస్తున్నాయి. మావోయిస్టుల ఏరివేత కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ విజయవంతంగా కొనసాగుతున్న సమయంలో మావోయిస్టుల్లో విభేదాలు బయటపడ్డాయి.

ఆయుధాలు వదిలి వేయడానికి సంసిద్ధంగా ఉన్నామని, అందుకు కొంత సమయం కావాలని మావోయిస్టు పార్టీ అగ్రనేతల్లో ఒకరు, కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను అలియాస్ అభయ్ పేరిట ఇటీవల విడుదలైన లేఖ తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది నిజమైన లేఖేనా? మావోయిస్టులు ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణం ఏమిటి అనే చర్చ మొదలైన రెండు రోజులకే దీనిని ఖండిస్తూ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రతినిధి జగన్ ఒక ప్రకటన విడుదల చేశారు. అభయ్ పేరిట వచ్చిన లేఖ ఆయన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేనని, పార్టీ నిర్ణయం ఏ మాత్రం కాదని అందులో స్పష్టం చేశారు.

మావోయిస్టు పార్టీలో ఏర్పడ్డ ఈ గందరగోళ పరిస్థితులపై ఆ పార్టీ సానుభూతిపరులు, వారికి మద్దతు పలికే సోకాల్డ్ ప్రజాసంఘాల నాయకులు ఎలా స్పందించాలో అర్థం కాక అయోమయంలో కూరుకుపోయారు. అయితే కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించలేదు. ఆ పార్టీలో జరుగుతున్న గందరగోళ పరిస్థితులను నిశితంగా గమనిస్తోంది. ఇంతకీ మల్లోజుల వేణుగోపాల్ రాసిన లేఖలో ఏముంది?

అభయ్ లేఖతో కలకలం

మల్లోజుల వేణుగోపాల్ పేరిట ఆగస్టు 15న రాసిన లేఖ సెప్టెంబరు 15న విడుదలైంది. మావోయిస్టు పార్టీ ఆయుధాలను వదిలి సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ పాటించాలని నిర్ణయించినట్లు ఆ లేఖలో ఉంది. దేశంలోని పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాల్లో పాల్గొంటామని పేర్కొంది. ప్రధానమంత్రి, హోం మంత్రి, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల ముఖ్య మంత్రులు, హోంమంత్రులతోపాటు శాంతిచర్చలకు అనుకూల వైఖరిని అవలంబించిన పాలక, ప్రతిపక్షాలు, శాంతికమిటీ సభ్యుల ముందు తమ వైఖరిని స్పష్టం చేస్తున్నామని మావోయిస్టు పార్టీ ప్రకటించింది. 'ఈ ఏడాది మార్చి చివరి నుంచి మా పార్టీ ప్రభు త్వంతో శాంతిచర్చలకు నిజాయతీగా ప్రయత్నిస్తోంది' అని మే 10న పార్టీ ప్రధాన కార్యదర్శి స్వయంగా పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పేరుతో ప్రకటన విడుదల చేశారు. పార్టీ ఆయుధాలను వదులుకుంటు న్నట్లు ప్రస్తావించారు. ప్రభుత్వానికి కాల్పుల విరమణ ప్రతిపాదించారు. అత్యంత కీలకమైన ఈ అంశంపై పార్టీ అత్యున్నత నాయకత్వం సహచరులతో సంప్రదించ డానికి నెల సమయం కోరారు. కానీ కేంద్రం అనుకూల వైఖరిని వ్యక్తం చేయలేదు. బదులుగా 2024 జనవరి నుంచి జరుగుతున్న సైనికదాడుల్ని తీవ్రతరం చేసింది. పర్యవసానంగా మే 21న మాడ్‌లోని గుండెకోట్ సమీపంలో జరిగిన భీకర దాడిలో పార్టీ ప్రధానకార్యదర్శి బస్వరాజ్‌తో పాటు 28 మంది మరణించారు.

''బస్వరాజ్ ఆలోచనలకు అనుగుణంగా

య్యపై మావోయిజం..!

శాంతిచర్చలను ముందుకు తీసుకెళ్లాలని మేం ఈ నిర్ణయం తీసుకొని పత్రికాప్రకటన విడుదల చేస్తున్నాం. ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలని దేశప్రధాని నిరంతరం చేసిన అభ్యర్థనల దృష్ట్యా మేం ఆయుధాలను వదలాలని నిర్ణయించు కున్నాం. ఈఅంశంపై కేంద్రహోంమంత్రి లేదా ఆయన నియమించిన ప్రతినిధి బృందంతో చర్చలు జరపడానికి మేం సిద్ధం. కానీ మా మారిన అభిప్రాయం గురించి పార్టీకి తెలియజేయాలి. ఇది మా బాధ్యత. పార్టీకి ఈ అంశాన్ని వివరించి శాంతి చర్చల్లో పాల్గొనే సహచరులతో ఒక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేస్తాం. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న సహచరులతో, జైళ్లలో ఉన్న వారితో సంప్రదించేందుకు మాకు నెల సమయం ఇవ్వండి. ఈ విషయమై ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారా మా అభిప్రాయాలను పంచుకోవడానికీ మేం సిద్ధం. అందువల్ల నెలరోజులపాటు కాల్పుల విరమణ ప్రకటించి.. గాలింపుచర్యలను నిలిపివేయడం ద్వారా శాంతిప్రక్రియను ముందుకు తీసుకెళ్లడమనేది మీ అనుకూల వైఖరిపై ఆధారపడి ఉంటుంది” అని అభయ్ వివరించారు.

హిందీలో విడుదలైన ఈ లేఖ గతానికి భిన్నంగా దానిపై వేణుగోపాల్ తాజా ఫొటో ఉండడంతో అది పార్టీ రాసిన లేఖేనా అనే అనుమానాలూ వ్యక్త మయ్యాయి.

చర్చించుకోకుండా లేఖ విడుదల?

రెండు రోజుల తర్వాత అభయ్ ప్రకటన ఆయన వ్యక్తిగత అభిప్రాయం అంటూ మావోయిస్ట్ పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేఖ విడుదలైంది. విప్లవోద్యమంతోపాటు మావోయిస్టు పార్టీ నాయకత్వాన్ని, క్యాడర్‌ను నిర్మూలించేందుకు కేంద్రం తీవ్రంగా ప్రయత్నిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీతో చర్చించకుండా సోను ప్రకటనను విడుదల చేశారని తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ ఖండించారు. ‘కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విప్లవోద్యమ నిర్మూలనకు ఎప్పటి నుంచో పథకాలు వేసుకుని అమలు చేస్తోంది. ఆపరేషన్ కగార్ పేరిట భారీ స్థాయి యుద్ధ చర్యలను కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఈ ఏడాది మార్చిలో కొంతమంది ప్రజాస్వామిక మేధావులు శాంతి చర్చల కమిటీగా ఏర్పడ్డారు. ప్రభుత్వానికి, మావోయిస్టులకు మధ్య శాంతి చర్చలు జరగాలని ప్రతిపాదించారు. తెలంగాణ, ఆంధ్రాలోని ప్రజా సంఘాలు, ప్రజలు ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలని ఆందోళన చేశారు. యుద్ధ కాండను నిలిపి వేయాలని దేశంలోని ఎందరో ప్రముఖులు కోరారు. అయినా, మావోయిస్టు పార్టీ నాయకత్వాన్ని నిర్మూలిస్తామని బీజేపీ నాయకత్వం ప్రకటిస్తూనే ఉంది. కూంబింగ్, హత్యాకాండను ఆపాలని, కొత్త క్యాంపుల నిర్మాణాన్ని నిలిపి శాంతియుత వాతా వరణంలో చర్చలు జరపాలని కేంద్ర కమిటీ కూడా ప్రకటిం చింది. అయినా, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సడలింపులు లేకుండా ఆపరేషన్‌ను కొనసాగి స్తోంది. ఇటీవలి ఎన్‌కౌంటర్లలో మావోయిస్టుల్లో అనేకులు మరణించగా, మరికొందరు అనారోగ్య సమస్యలతో పార్టీ అనుమతి తీసుకుని పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ సమయంలో నెల రోజుల సమయం ఇవ్వాలని అడగడం అనాలోచిత చర్య అని జగన్ తప్పుబట్టారు. ఉద్యమాన్ని వదిలి జన జీవన స్రవంతిలో కలిసి చట్టబద్ధంగా పని చేయాలని అనుకున్నప్పుడు పార్టీ కమిటీలో చర్చించి అనుమతి పొందవచ్చని, తన అభిప్రాయాన్ని పార్టీ చానల్‌లో పంపించినప్పుడు ఆయన ప్రశ్నలకు జవాబులు దొరికేవని సూచించారు. అది చేయకపోగా ఇటువంటి కీలక విషయాన్ని బహిరంగంగా ప్రకటిం చడం ద్వారా పార్టీ శ్రేణులు, విప్లవ శిబిరంలో గందరగోళం తలెత్తుతుందని, సోను అనుసరించిన పద్ధతి ఉద్యమానికి ఉపయోగపడకపోగా నష్టం చేస్తుందని స్పష్టం చేశారు. దేశంలోని ఏ పార్టీ కూడా ఇటువంటి నిర్ణయాలను ఇంటర్నెట్ ద్వారా బహిరంగ చర్చకు పెట్టి పరిష్కరించాలని చూడదని, అటువంటిది తీవ్రమైన దమనకాండ అమలు జరుగుతున్న సమయంలో రహస్య, కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడిన పార్టీలో సరిగ్గా ఆలోచించే వాళ్లు ఇలా చేయరని తప్పుబట్టారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యపై పార్టీలో పై నుంచి కింది వరకు ప్రస్తుతం అంతా తీవ్రంగానే ఆలోచిస్తున్నారని, అనవసరంగా నష్టపోవాలని ఎవరూ అనుకోవడం లేదని వివరించారు. బహిరంగ ప్రకటనలతో ఈ సమస్యకు పరిష్కారం సాధ్యం కాదని జగన్ స్పష్టం చేశారు. భయంకరమైన దమనకాండలో జరుగుతున్న నష్టాలను అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు.

విజయ దశమి శుభాకాంక్షలు...

INDIAN INSTITUTE OF MANAGEMENT & COMMERCE

AN AUTONONOUS COLLEGE

(DEGREE & P.G.COLLEGE)

Sponsored by VASAVI FOUNDATION - AFFILIATED TO OSMANIA UNIVERSITY

Re-accredited by NAAC with A+ Grade / AN ISO 21001:2018 Certified College

Courses Offered

B.Com (Hons / Anal. / Comp.Appl.)

B.B.A. & B.Sc. (Data Science) M.Com.

6-1-91, Adj. Telephone Bhavan, Khairatabad, Hyd - 500 004, Ph: 23237902, 23231542 | Mobile: 9553162767.

ఆపరేషన్ కగార్ నిలిపివేసి శాంతియుత వాతావరణంలో చర్చలు జరగాలని డిమాండ్ చేస్తున్నాం' అని మావోయిస్ట్ పార్టీ పేర్కొంది.

గందరగోళంలో మావోయిస్టులు

ఈ రెండు పరస్పర విరుద్ధ లేఖలు మావోయిస్టు పార్టీ నాయకత్వంప్రస్తుతం ఎదుర్కొంటున్న గందరగోళ పరిస్థితులను స్పష్టం చేస్తున్నాయి. నిజానికి, మావోయిస్టు పార్టీ సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ఇవ్వడానికి పార్టీ చేసిన తప్పిదాలే ప్రధాన కారణమని అభయ్ తన లేఖలో పేర్కొన్నారు. గత 20 నెలలుగా 'చుట్టు ముట్టు, మట్టుబెట్టు' అనే దాడులను ఎదుర్కొంటున్నామని, పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు, సహచరులు, ప్రజలను కోల్పోయామని పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలుగా 16 రాష్ట్రాల్లోని 150 జిల్లాల్లో పార్టీ నిర్మాణం జరుగుతూ వచ్చిందని, ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పార్టీకి గుర్తింపు వచ్చిందని వివరించారు. వ్యూహాలు, ఎత్తుగడలతో ఉద్యమాన్ని విస్తరించామని తెలిపారు. పార్టీ ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ.. తప్పిదాలతో బలమైన విప్లవోద్యమాన్ని నిర్మించలేక పోయామని, మారుతున్న పరిస్థితులను అర్థం చేసుకోకుండా శత్రువుల బలాన్ని అంచనా వేయలేకపోయామని స్పష్టం చేశారు. ఫలితంగా.. ఆంధ్రప్రదేశ్, ఏవోబీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, బిహార్, ఝార్ఖండ్ ప్రాంతాల్లో ఉద్యమం దెబ్బతిందని, దండకారణ్యంలో పార్టీ నష్టపోవడానికి కొంత ఎక్కువ సమయం పట్టినా అంతిమంగా ఓటమి పాలయ్యామని వివరించారు.

ఇంతకీ మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ ఎక్కడున్నారు? ఆయన దండకారణ్యంలో ఉన్నారా? భద్రతా బలగాల అదుపులో ఉన్నారా? పార్టీ పద్ధతులు, విధానాలకు పూర్తి విరుద్ధంగా ఆయన ప్రకటన విడుదలైన నేపథ్యంలో ఇప్పుడు సర్వత్రా వినిపిస్తున్న ప్రశ్న ఇది. కరీంనగర్ జిల్లాకు చెందిన మల్లోజుల కోటేశ్వర్‌రావు (కిషన్‌జీ) సోదరుడైన వేణుగోపాల్ కొంతకాలంగా పార్టీ అధికార ప్రతినిధి

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

9/19/2025

కామ్రేడ్ సోనూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో ఇచ్చిన ఇచ్చిన తాత్కాలిక సాయుధ పోరాట విరమణ ప్రకటన సోనూ వ్యక్తిగత అభిప్రాయమే గాని పార్టీ నిర్ణయం కాదు.

అభయ్‌గా వ్యవహరిస్తున్నారు. బస్వరాజ్ ఎన్‌కౌంటర్ తర్వాత ఇప్పటి వరకు పార్టీ కొత్త ప్రధాన కార్యదర్శిని ఎన్నుకోలేదు. పొలిట్‌బ్యూరో సమావేశం జరగలేదు. కనీసం కేంద్ర కమిటీ సమావేశం జరగలేదు. అలాంటప్పుడు, సాయుధ పోరాట విమరణ ప్రకటన ఎలా చేశారనే సందేహాలను మావోయిస్టు పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు..

అయితే అభయ్ ప్రకటనలో కీలక అంశాలున్నాయి. పార్టీ ప్రధాన కార్యదర్శిగా బస్వరాజ్ ఉన్న సమయంలోనే శాంతి చర్చలపై కీలక చర్చ జరిగిందని రాశారు. ఆయన ప్రారంభించిన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. అంటే, ఇది తన సొంత నిర్ణయం కాదని అభయ్ స్పష్టం చేశారు. బస్వరాజ్ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సెప్టెంబరు, 2024–ఫిబ్రవరి, 2025 మధ్యకాలంలో రెండు కీలక సమావేశాలు జరిగాయి. అందుబాటులో ఉన్న పొలిట్‌బ్యూరో సభ్యులు వాటికి హాజరయ్యారు. కేడర్‌ను, నాయకత్వాన్ని కాపాడుకునేందుకు కేంద్రంతో శాంతి చర్చలకు వెళ్లాల్సిందేనని, అవసరమైతే కొంత కాలంపాటు సాయుధ పోరాట విరమణకు ఒప్పుకొందామని అప్పట్లోనే నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఈ ఏడాది మే 10న అభయ్ పేరిట స్వయంగా బస్వరాజ్‌నే ప్రకటన విడుదల చేశారని చెబుతున్నారు

కేంద్ర ప్రభుత్వంతో శాంతి చర్చలకు మావోయిస్టు నేతలు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి బస్వరాజ్ ఎన్‌కౌంటర్‌కు ముందు రెండు దఫాలుగా ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని బీజేపీ నేతల ద్వారా ప్రయత్నించారని తెలిసింది. బస్వరాజ్ ఎన్‌కౌంటర్ తర్వాత కూడా మరికొన్ని ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. అయితే శాంతి చర్చలకు అవకాశమే లేదని, అయితే, ఆయుధాలతో సహా సరెండర్ కావాలని, లేదంటే బలగాలను ఎదుర్కోవాల్సిందేనని అమిత్ షా స్పష్టం చేసినట్లు సమాచారం. దాంతో, తాము కోరుకున్నట్లుగా చర్చలు జరిగే అవకాశం లేదని మావోయిస్టులకు అర్థమైంది. ఆ తర్వాతే సాయుధ పోరాట విరమణ ప్రకటన వచ్చి ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

వచ్చే మార్చికల్లా నక్సలిజం నిర్మూలన

దేశంలో దశాబ్దాల పాటు చీలికలు, పీలికలవుతూ, పేర్లు మార్చుకుంటూ అలజడి సృష్టిస్తున్న నక్సలిజంను కూకటివేళ్లతో సహా పెకలించివేయాలని కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఇందుకు మార్చి 31, 2026ను ముహూర్తంగా ప్రకటించారు హోం మంత్రి అమిత్ షా. దేశంలో వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాల సంఖ్యను 12 నుంచి 6కి తగ్గించామని పేర్కొన్నారు. 38 నక్సలిజం ప్రభావిత జిల్లాల్లో ఆందోళనకర జిల్లాలు ఉన్నాయనీ, వాటిలో అల్లూరి సీతారామ రాజు జిల్లా (ఆంధ్ర ప్రదేశ్), భద్రాద్రి–కొత్త గూడెం జిల్లా (తెలంగాణ) కూడా ఉన్నాయని తెలిపింది. కేంద్ర హోంశాఖ చేపట్టిన ఆపరేషన్ కగార్ కారణంగా ఏడాది కాలంలో క్షేత్రస్థాయి నుంచి అగ్రనాయకుల వరకు మొత్తంగా 366 మంది మృతి చెందినట్టు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ వెల్లడించింది. ప్రస్తుతం మావోయిస్టులు మనుగడ కోసం పోరాటం చేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని దట్టమైన అడవుల్లో భద్రతా బలగాలతో తీవ్ర పోరు జరుగుతుంది. ఈ నేపథ్యంలో అగ్రనేతలు సురక్షిత ప్రాంతాలకు తరలించడంపై ఎక్కువ దృష్టి సారించారు.

క్రాంతిదేవ్ మిత్ర, సీనియర్ జర్నలిస్ట్

భారత్‌ను మహిళా వన్డే ప్రపంచకప్ మరోసారి ఊరిస్తోంది. ఐసీసీ 13వ మహిళా వన్డే ప్రపంచకప్‌కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. హర్మన్ ప్రీత్‌కౌర్ నాయకత్వంలో ఆతిథ్య భారత్ మరోసారి తన అదృష్టం పరీక్షించుకొంటోంది.

భారత ప్రపంచ కప్ కల నెరవేరేనా?

ఐసీసీ ప్రపంచకప్ క్రికెట్ టోర్నీలలో విజేతగా నిలవడం భారత్‌కు కొత్తేమీ కాదు. పురుషుల విభాగంలో ఇప్పటికే రెండేసిమార్లు వన్డే, టీ-20 విభాగాలలో విశ్వవిజేతగా నిలిచింది. మహిళా విభాగంలో మాత్రం వన్డే, టీ-20 ప్రపంచకప్ ట్రోఫీలు అందని ద్రాక్షలా మారాయి. ఐసీసీ మహిళా వన్డే ప్రపంచకప్ టోర్నీల పరంపరలో ఈసారి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 2 వరకూ జరిగే ఎనిమిది జట్ల ఈ గ్రూపు కమ్ నాకౌట్ సమరానికి ఉభయ దేశాలలోని ఐదు వేదికలు ముస్తాబయ్యాయి.

విశాఖలోనూ ప్రపంచకప్ మ్యాచ్‌లు....

ప్రస్తుత వన్డే ప్రపంచకప్‌కు ఆతిథ్యమిస్తున్న మొత్తం ఐదు వేదికల్లో (నవీముంబై, ఇండోర్, గౌహతీ, కొలంబోతో పాటు) విశాఖపట్నం ఒకటిగా నిలిచింది. ట్రోఫీతో పాటు భారీ ప్రైజ్ మనీ కోసం పోటీపడుతున్న జట్లలో ఏడుసార్లు విజేత ఆస్ట్రేలియా, నాలుగుసార్లు చాంపియన్ ఇంగ్లండ్, ఒక్కసారి మాత్రమే టైటిల్ నెగ్గిన న్యూజిలాండ్‌తో పాటు సంయుక్త ఆతిథ్యజట్లు భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ ఉన్నాయి.

గత 12 ప్రపంచకప్ టోర్నీలలో ఏడుసార్లు విజేతగా నిలవడం ద్వారా ప్రపంచ రికార్డు నెలకొల్పిన ఆస్ట్రేలియా మరోసారి హాట్ ఫేవరెట్‌గా పోటీకి దిగుతోంది. మాజీ చాంపియన్లు ఇంగ్లండ్, న్యూజిలాండ్ జట్లతో పాటు భారత్, శ్రీలంక, దక్షిణాఫ్రికా జట్లు టైటిల్ వేటకు దిగుతున్నాయి.

స్థానబలంతో భారత్ టైటిల్ వట...

చిన్నజట్లలో పెద్దజట్టుగా, పెద్దజట్లలో చిన్న జట్టుగా పేరున్న భారత్‌కు ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచిన రికార్డు ఉంది. స్మృతి మంధన లాంటి ప్రపంచ మేటి బ్యాటర్‌తో పాటు పలువురు ప్రతిభావంతులైన యువ క్రీడాకారిణులతో ఉరక లేస్తున్న భారతజట్టుకు హర్మన్ ప్రీత్ కౌర్ నాయకత్వం వహిస్తోంది. స్మృతి మంధన, ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగేజ్, రిచా ఘోష్, యాస్తికా భాటియా, దీప్తి శర్మ, అమన్ జోత్ కౌర్, రాధా యాదవ్, స్నేహ్ రాణా, అరుంధతి రెడ్డి, ఎన్ శ్రీచరణి, రేణుకాసింగ్ జట్టులో ఉన్నారు.

మరోపేరు ఆస్ట్రేలియా...

మహిళా క్రికెట్ చరిత్రలో మొట్టమొదటి వన్డే ప్రపంచకప్ పోటీలను 1973లో నిర్వహించారు. ఇంగ్లండ్ జట్టు తొలిమహిళా విశ్వవిజేతగా అవతరించింది. ఆ తర్వాత ఐదేళ్లకు జరిగిన రెండో ప్రపంచకప్ నుంచి ఆస్ట్రేలియా జైత్రయాత్ర ప్రారంభమయ్యింది.

1978, 1982, 1988 సంవత్సరాలలో ఆస్ట్రేలియా మహిళలు వరుసగా మూడు ప్రపంచ కప్‌లు నెగ్గి.. హ్యాట్రిక్ సాధించారు. 1993 ప్రపంచ కప్‌ను ఇంగ్లండ్ గెలుచుకొంటే.. భారత్ ఆతిథ్యంలో జరిగిన 1997 ప్రపంచకప్ టోర్నీలో తిరిగి ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది.

2000 సంవత్సరంలో ప్రపంచకప్‌ను న్యూజిలాండ్ తొలిసారిగా గెలుచుకొంటే... 2005లో ఆస్ట్రేలియా, 2009లో ఇంగ్లండ్ సొంతం చేసుకొన్నాయి. 2013లో పదో ప్రపంచకప్‌ను తిరిగి ఆస్ట్రేలియా గెలుచుకొంది. గత ప్రపంచకప్ లోనూ ఆస్ట్రేలియానే విజేతగా నిలవడం ద్వారా ఏడుసార్లు టైటిల్ నెగ్గిన ఒకే ఒక్క తొలిజట్టుగా చరిత్ర సృష్టించింది. మహిళా ప్రపంచకప్‌ను ఆరుసార్లు నెగ్గిన ఒకే ఒక్కజట్టుగా ఆస్ట్రేలియా చరిత్ర సృష్టించింది. మరోవైపు ప్రస్తుత రన్నరప్ జట్టు ఇంగ్లండ్‌కు నాలుగు సార్లు విశ్వవిజేతగా నిలిచిన రికార్డు ఉంది. 1973, 1993, 2009, 2017 టోర్నీలలో ఇంగ్లండ్ విజేతగా నిలిచింది.

ఇదీ భారత మ్యాచ్‌ల క్రమం...

ఆతిథ్య భారత్ తన ప్రారంభ మ్యాచ్‌ను నవీ ముంబై వేదికగా శ్రీలంకతో తలపడనుంది. అక్టోబర్ 5న కొలంబో వేదికగా జరిగే రెండోరౌండ్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో భరాత్ అమీతుమీ తేల్చుకోనుంది. అక్టోబర్ 9న విశాఖ వేదికగా దక్షిణాఫ్రికా, 12న విశాఖ వేదికగానే ఆస్ట్రేలియాతోను భారత్ పోటీపడనుంది. అక్టోబర్ 19న ఇండోర్ వేదికగా ఇంగ్లండ్, 23న నవీముంబై వేదికగా న్యూజిలాండ్, 26న నవీముంబై వేదికగా బంగ్లాదేశ్ తో జరుగనున్న మ్యాచ్‌లు భారత్‌కు కీలకం కానున్నాయి. అక్టోబర్ -29న కొలంబో లేదా గౌహతీ నగరాలలో తొలి సెమీఫైనల్, అక్టోబర్ 30న నవీముంబైలోనే రెండో సెమీఫైనల్స్ నిర్వహిస్తారు. నవంబర్ 2న నవీముంబై లేదా కొలంబో నగరాలలో టైటిల్ పోరును నిర్వహిస్తారు.

297 శాతం పెరిగిన ప్రైజ్ మనీ...

2025 మహిళా వన్డే ప్రపంచకప్ విజేతజట్లు అందుకొనే ప్రైజ్ మనీ గతంలో ఎన్నడూ లేనంతగా, రికార్డుస్థాయిలో 297 శాతం పెరిగింది. మొత్తం ఎనిమిదిజట్లు తలపడే ఈ సమరంలో 13.88 మిలియన్ డాలర్లు (122 కోట్ల 50 లక్షల రూపాయలు) ప్రైజ్ మనీగా ఇవ్వనున్నారు. గత ప్రపంచకప్‌తో పోల్చి చూస్తే ప్రస్తుత ప్రపంచకప్ మొత్తం ప్రైజ్ మనీ 297 శాతం అదనం. విజేత జట్టుకు రూ.39.55 కోట్లు, (4.48 డాలర్లు), రన్నరప్ జట్టుకు రూ.19.77కోట్లు నజరానాగా అందచేస్తారు.

గత ప్రపంచకప్‌లో విజేత జట్టుకు రూ.10 కోట్లు, రన్నరప్ జట్టుకు రూ. 4.55 కోట్లు బహుమతిగా ఇచ్చారు. గ్రూపుదశలో నెగ్గిన ప్రతిమ్యాచ్‌కు రూ.30.29 క్షలుప్రైజ్ మనీగా ఇస్తారు. భారత ప్రపంచకప్ కల 13వ ప్రయత్నంలో నైనా నెరవేరాలని కోరుకొందాం.!



కృష్ణారావు చొప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

కులగణన పేరుతో మత

నిత్యం లౌకికవాదాన్ని వల్లెవేసే కాంగ్రెస్ పార్టీ స్వప్రయోజనాల కోసం మతం, కులం రాజకీయాలను తెరలేమీదకు తేవడం కొత్తేమీ కాదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని ఏకఛత్రాధిపత్యంగా ఏలిన కాంగ్రెస్ దేశంలో కులాలు, మతాలు మధ్య వైషమ్యాలను రూపుమాపడంలో పూర్తిగా విఫలమైంది. తమది 140 ఏళ్ల చరిత్ర గల పార్టీగా గొప్పలు చెప్పుకునే అది అవలంబించిన హిందూ వ్యతిరేక విధానాలను ప్రజలు ఛీకొట్టడంతో ప్రస్తుతం ఆ పార్టీ దేశ వ్యాప్తంగా మూడు రాష్ట్రాల్లోనే అధికారానికి పరిమతమైంది. తాము అధికారంలో ఉన్న రాష్ట్రాలను మతం, కులం రాజకీయాలకు ప్రమాదకర ప్రయోగశాలలుగా మారుస్తున్నది. 2014లో కేంద్ర ప్రభుత్వంలో నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టాక 2019, 2024 లోక్ సభ ఎన్నికల్లో, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయాల బాట పడుతున్న కాంగ్రెస్ అధికారం కోసం దేశ ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు కుట్రలు పన్నుతోంది. సనాతన ధర్మాన్ని అనుసరించే కులాల మధ్య చిచ్చులు పెడుతోంది.

కర్ణాటక కాంగ్రెస్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల చేసిన వ్యాఖ్యలను పరిశీలిస్తే ఆ పార్టీ అనుసరించే ప్రమాదకరమైన రాజకీయ వైఖరి తేట తెల్లమవుతుంది. సిద్ధరామయ్య ఇటీవల బెంగుళూరులో మీడియాతో మాట్లాడుతూ "హిందూ మతంలో సమానత్వం ఉంటే ఎవరైనా ఎందుకు వేరే మతంలోకి మారుతారు..? మతం మారమని ఏ రాజకీయ పార్టీ కోరదు. అయినప్పటికీ మతమార్పిడులు జరుగుతున్నాయి. అది (మతాంతరీకరణ) వారి హక్కు" అని నిర్మొహమాటంగానే వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి మత మార్పిడులను ప్రోత్సహిస్తూ మాట్లాడడం కాంగ్రెస్ పార్టీ నైజం. సిద్ధరామయ్య హిందూ మతంలో సమానత్వంపై మాట్లాడడం హాస్యాస్పదం. దేశంలో మత మార్పిడులు పలు ప్రలోభాలతో జరుగుతున్నాయనేది కాదనలేని వాస్తవం.

భారతదేశంలో ఆర్థికంగా బక్కచిక్కిన వర్గాలను ప్రత్యేకంగా గుర్తించి వారికి సహాయం అందిస్తున్న ముసుగులో మతమార్పిడులు చేయడం రివాజుగా మారింది. ముఖ్యంగా ఆరోగ్యం, విద్య, ఉపాధి వంటి ఆశలు చూపుతూ మత మార్పిడులను ప్రేరేపిస్తున్నారు. విదేశీ సంస్థలు అందిస్తున్న నిధులతో దేశంలోని మిషనరీలు, ఎన్జీఓలు ఈ కార్యక్రమాలను భారీగా చేపడుతున్నాయి. సహాయం అందించాలనే సంకల్పం ఉంటే మతంతో అడ్డేంటి..? హిందూమతంలోనే ఉంటే అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించకపోవడం మానవత్వమా? మానవత్వం, సమానత్వం సాకుతో భారత్‌లో సనాతన ధర్మాన్ని దెబ్బతీసేందుకు, దేశంలో క్రైస్తవ మతాన్ని విస్తరింప చేసేందుకు ఇలాంటి కుట్రలు బ్రిటిష్ పాలకుల కాలం నుండే ప్రారంభమై ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. సామ్యవాదం పేరుతో కాంగ్రెస్, వామపక్షాలు, మేధావులుగా చెప్పుకునే కుహనా సెక్యులరిస్టులు ఇప్పటికీ మతమార్పిడులపై మొసలికన్నీరు కారుస్తూనే ఉంటారు. వీరి స్వార్థ రాజకీయాలు విదేశీ శక్తులకు వరంగా మారుతున్నాయి.

మతమార్పిడులలో క్రైస్తవవులది ఒక మార్గం అయితే, ఇస్లాంది మరో మార్గం. క్రైస్తవ మతమార్పిడి ప్రలోభాలతో ఉంటే, ఇస్లాంలోకి మార్పిడులు చాపకింద నీరులా సాగుతున్నాయి. ఈ రెండు మతాల మతమార్పిడుల వెనుక విదేశీ శక్తుల అండదండలున్నాయి. దేశంలోని కొన్ని శక్తులు జాతీయవాదం కంటే వారి స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యతిస్తూ ఎన్‌జీఓ సంస్థల రూపంలో విదేశీ కుట్రల్లో భాగమవుతున్నారు. భారత్‌లో మొగలుల సామ్రాజ్యంలో ప్రజల్లో భయానక వాతావరణాన్ని కల్పించి హిందువులను బలవంతంగా మత మార్పిడిలు చేసిన చరిత్ర ఉంది. ప్రస్తుతం ప్రత్యేకించి యువత బలహీనతలను భావోద్వేగాలుగా మార్చి ఇస్లాం మతంలోకి మారుస్తున్న ఘటనలు ముఖ్యంగా కేరళ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్నాయి. రెండు మతాల లక్ష్యం భారత్‌లో సనాతన ధర్మాన్ని బలహీనపర్చి, వారి మతాలను విస్తరింపచేయడమే. ఇటువంటి మతమార్పిడులన్నీ సమానత్వం కోసం జరుగుతున్నవి కాదని స్పష్టమవుతున్నా కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలతో సనాతన ధర్మంపై అక్కసు కక్కుతూనే ఉంది.

శతాధిక సంవత్సరాల పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ దిగజారుడుతనంతో వ్యవహరిస్తున్నది. కేంద్రంలో దాదాపు పుష్కరకాలం అధికారానికి దూరం కావడంతో ప్రమాదకరమైన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందుకు వారి ప్రభుత్వాలున్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అధికారాన్ని దుర్వినియోగ పరుస్తోంది. సామాజిక న్యాయం కోసం కులగణన అంటూ అసలైన లక్ష్యాన్ని పక్కదారి పట్టిస్తోంది. శాస్త్రీయ పద్ధతుల్లో చేపట్టాల్సిన కులగణనను హడావిడిగా చేస్తూ ప్రజలతో ఆడుకుంటోంది. పదేళ్ల క్రితం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన లెక్కలను అధికారికంగా బయట పెట్టలేక పోయింది. ఇప్పుడు ఆ తప్పులను కప్పి పుచ్చుకు

మార్పిడులకు ప్రోత్సాహం

నేందుకు మరోసారి కులగణన నిర్వహిస్తున్నది. ఇక తెలంగాణలో రేవంత్‌రెడ్డి పూర్తి చేసిన కులగణనపై కూడా అనేక ఫిర్యాదులున్నాయి. ప్రధానంగా వెనుకబడిన సామాజిక వర్గాల లెక్కల్లో గందరగోళం ఉందనే ఆరోపణలున్నాయి.

కర్ణాటకలో 2015లో అప్పటి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన తప్పుడుతడకలుగా ఉండడంతో ఇప్పుడు మళ్లీ ఆయన ఆధ్వర్యంలోనే మరోసారి నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. 2015లో చేపట్టిన కులగణన నివేదికను మరోసారి అధికారంలోకి వచ్చాక పదేళ్ల అనంతరం సిద్ధరామయ్య మంత్రివర్గం ముందుకొచ్చినా అందులో గందరగోళం నెలకొనడంతో ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా అటకెక్కించారు. ఆయన కేబినెట్‌లో కొంత మంది మంత్రులు 2015 కులగణనపై తీవ్ర అభ్యంతరాలు చెప్పడంతో ఏమీ చేయలేక మిన్నకుండి పోయిన సిద్ధరామయ్య అప్పటి తప్పులపై అన్నివైపుల నుండి విమర్శలు రావడంతో ఇప్పుడు మళ్లీ కొత్తగా కులగణన గళం అందుకున్నారు.

రాష్ట్రంలో రెండోసారి కులగణనకు సిద్ధమైన నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యల్లో గందరగోళమే కాకుండా కుట్రలు కూడా ఉన్నాయి. కులగణన పేరుతో క్రైస్తవ మతంలోకి మారిన వారికి కూడా రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపింది. హిందూమతంలో సమానత్వం లేకపోవడంతోనే మత మార్పిడులు జరుగుతున్నట్టు ప్రకటించిన సీఎం ద్వంద్వనీతిని ప్రదర్శించారు. కర్ణాటకలో కులగణన వివరాలపై ఆయన మాట్లాడుతూ మతం మారిన వారు కులగణన సర్వే సందర్భంగా 'క్రిస్టియన్ బ్రాహ్మిణ్', 'క్రిస్టియన్ లింగాయత్', 'క్రిస్టియన్ కురుబ', 'క్రిస్టియన్ ఒక్కలింగ' అని వారి కులాలను స్పష్టంగా చెప్పాలని, వారిని అలాగే గుర్తిస్తామని ప్రకటించారు. మతం మారినా వారికి ఆయా కులాల నుండి వచ్చే రిజర్వేషన్ల ఫలాలు అందుతాయని ఆయన చెప్పకనే చెప్పారు. సమానత్వం కోసం ఇతర మతంలోక వెళ్లామని చెప్పుకునే వారికి మళ్లీ హిందూ మతంలోకి కులాల విభజన ఎందుకు..? కులాలకతీతంగా మతం మారినవారికి మళ్లీ హిందూ కులాల వారీగానే రిజర్వేషన్లు ఇస్తా మనడం ఎంత వరకు సబబు..? కులాలు వద్దనుకొని సమానత్వం కావాలంటూ మతం మారిన వారికి మళ్లీ కులాలతో వచ్చే ప్రయోజనాలు ఎందుకు..? కాంగ్రెస్ చేపడుతున్న కులగణన నిబంధనల వెనుక మత మార్పిడులను ప్రోత్సాహించే కుట్రలు స్పష్టమవుతున్నాయి. సనాతన ధర్మాన్ని బలహీన పర్చడంలో భాగంగానే కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మతం మారినా రిజర్వేషన్లకు ఢోకా ఉండదని స్పష్టం చేస్తూ మతమార్పిడులను ప్రోత్సాహించేలా ప్రకటనలు చేశారు.

ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి బాధ్యతా రాహిత్యంగా హిందూమతంలో సమానత్వంపై వ్యాఖ్యలను చేసి సనాతన ధర్మాన్ని అవమానించిన సిద్ధరామయ్య ఇతర మతాల్లో సమానత్వం ఉందని, అక్కడ వివక్ష లేదని బహిరంగంగా చెప్పగలరా? ప్రలోభాలకు లొంగి మతమార్పిడులను ప్రోత్స హించేలా ప్రకటనలు చేస్తున్న సిద్ధరామయ్యకు అవసరాల కోసం 'మారడం' అనేది కొత్త కాదు. అధికారం కోసం రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన జనతాదళ్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలు మారడమూ, మతం మారడమూ ఒకటే అన్న తీరులో మతమార్పిడులను ప్రోత్సాహించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆయన బుజ్జగింపు రాజకీయాల్లో భాగంగా హిందూమతంపై నిత్యం వివక్ష చూపు తుంటారు. హిందూమతంపై విషం కక్కే సిద్ధరామయ్య ఇటీవల బెంగళూరు శివాజీనగర్ మెట్రోస్టేషన్ పేరును సెయింట్ మేరీగా మార్చే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. ఓట్ల కోసం మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను కాంగ్రెస్ అవమా నించింది. హిందూ యోధులను అవమానపర్చడం కూడా కాంగ్రెస్‌కు కొత్తకాదు. 2015లో కర్ణాటక కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉన్న సిద్ధరామయ్య అధికారికంగా టిప్పుసుల్తాన్ జయంతి నిర్వహించాలని నిర్ణయించి హిందూ పోరాటయోధులను అవమానిం చారు. అప్పుడు కూడా తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నా సిద్ధరామయ్యలో ఎలాంటి మార్పు రాకపోగా మరింత హిందూ వ్యతిరేక చర్యలకు పూనుకుంటున్నారు.

బడుగుబలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేసేందుకు కులగణన అవసరమంటూ హిందువులకు అన్యాయం చేసేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. కులగణన పేరుతో ముస్లింలకు, క్రిస్టియన్లకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నిస్తోంది. హిందువుల్లో కులం ఆధారంగా లభించే వెనుకబడిన తరగతుల సామాజిక వర్గాల రిజర్వేషన్లలో ముస్లింలను, క్రిస్టియన్లను భాగస్వామ్యం చేస్తోంది. తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన పేరుతో ముస్లింలను బీసీల్లో కలిపి వారికి కూడా రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకోవడం వివాదాస్పదం అయ్యింది. ముస్లింలను బీసీల్లో కలిపి బీసీ జనాభా పెరిగినట్టు ప్రభుత్వం లెక్కలు చెబుతున్నా, అందులో ముస్లింల సంఖ్యను తీసేస్తే నిజమైన బీసీలకు అన్యాయం జరిగిందనే ఆరోపణ లున్నాయి. తెలంగాణలో బీసీ ముసుగులో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించే కుట్రలకు పాల్పడినట్టే, ఇప్పుడు కర్ణాటకలో కూడా బీసీ ముసుగులో క్రిస్టియన్లకు రిజర్వేషన్లు కల్పించే కుట్రలు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో రేవంత్ రెడ్డి ముస్లింలకు ఇచ్చినట్టు సిద్ధరామయ్య క్రిస్టియన్లకు హిందువుల కోటాలో రిజర్వేషన్లు కల్పించేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ చర్యలతో హిందువుల్లోని బడుగుబలహీన వర్గాలకు అన్యాయం



రేవంత్ రెడ్డి

జరుగుతుంది. బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లలో ముస్లిం, క్రిస్టియన్లకు కూడా కేటాయిస్తే హిందువుల్లోని బడుగు బలహీన వర్గాల కోటలో కోత పడడం ఖాయం.

అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ కులగణన పేరుతో ప్రమాదకరమైన కుట్రలకు తెరలేపుతోంది. జనాభా ప్రాతిపదికన సామాజిక న్యాయం చేయడంలో ఎలాంటి అభ్యంతరాలు లేకపోయినా ఆ సాకుతో బుజ్జగింపు రాజకీయాల కోసం బీసీలకు అన్యాయం చేస్తూ ముస్లింలకు, క్రిస్టియన్లకు రిజర్వేషన్లు కల్పించడమే ఆక్షేపణీయం. మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగానికి విరుద్ధం కావడంతో బీసీ కోటాలో కపట నాటకాలకు తెరలేపారు. ఇందులో భాగంగానే సమానత్వ రాగం అందుకున్నారు. చారిత్రాత్మకమైన పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ ఇప్పుడు దేశంలో ముచ్చటగా మూడు రాష్ట్రాలకే పరిమిత మైంది. హిందువులను విభజించేలా ప్రమాదకర పాచికలేస్తే ఆ మూడు రాష్ట్రాల్లో కూడా ప్రజలు ఆ పార్టీని చుట్టివేసి చరిత్రలేని పార్టీగా మిగల్చడం ఖాయం.

– శ్రీపాద

అస్పృశ్యత నివారణ కృషిలో ముందడుగు

విజయవాడ : హిందూ సమాజం ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక ప్రధాన సమస్య అస్పృశ్యత. ఈ సమస్య పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ప్రయత్నం అభినందనీయమని సమరసతా సేవాఫౌండేషన్ ఆధ్వర్యాన ఎస్సీ,ఎస్టీ,మత్స్యకార అర్చకుల ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు కొనియాడారు. సెప్టెంబర్ 20న విజయ వాడలో సమ్మేళనం జరిగింది. 651 మంది పాల్గొన్నారు, వీరిలో 444 మంది ఎస్సి అర్చకులు, మిగిలిన వారిలో ఎక్కువ మంది ఎస్టీలు ఉన్నారు. పూజ్య కమలానంద భారతీస్వామి, పూజ్య విరజా నందస్వామి మార్గదర్శనం చేశారు.

ఎస్ఎస్ఎఫ్ ద్వారా తిరుమల తిరుపతి దేవ స్థానాల ఆర్థిక సహకారంతో ఎస్సీ, ఎస్టీ మత్స్యకార కాలనీల్లో ఈ అర్చకులు 822 దేవాలయాలలో సేవలు అందిస్తున్నారు. తమ కృషితో అస్పృశ్యతా నిర్మూలనలో వచ్చిన మార్పు, హిందూధార్మిక పరి వర్తన, వికాసం గురించి వీరు అనుభవా లను వివ రించారు.

దేవాలయాల కేంద్రంగా నిర్వహిస్తున్న 301 బాల వికాస్ కేంద్రాల ద్వారా బాల, బాలికలలో కలుగుతున్న విద్యా వికాసం, సంస్కారాలు, దైవభక్తి గురించి చెప్పినప్పుడు సమ్మేళనంలో పాల్గొన్న వారికి ఆత్మ విశ్వాసం, ఆనందం కలిగింది.

ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభ్యుడు తెన్నేటి కృష్ణప్రసాద్, సామాజిక సమరసత అఖిల భారత సంయోజకులు శ్యాంప్రసాద్, క్షేత్ర ప్రచారక్ భరత్ కుమార్, క్షేత్ర ధర్మ జాగరణప్రముఖ్ అమర లింగన్న తదితరులు పాల్గొన్నారు.

గో ఆధారిత వ్యవసాయమే శరణ్యం

కడప జిల్లా ఆచలానంద ఆశ్రమం పీఠాధిపతులు విరజానందస్వామి మాట్లాడుతూ బ్రిటిషువారు మన జీవన విధానంతో పాటు వ్యవసాయ విధానాన్ని మార్చి వేసారని, ఆరోగ్యాన్ని ఇచ్చే గోఆధారిత వ్యవసాయం స్థానంలో రసాయన వ్యవసాయం చేయించి రోగాల బారిన పడేలా చేసారని తెలియజేశారు.

గ్రామ వికాస్ అఖిల భారత సంయోజక్ గురురాజ్ మాట్లాడుతూ, రైతులందరూ ఒకరికి ఒకరు సహకరించు

ఉంగుటూరు : నేడు రైతు వ్యవసాయంలో రసాయనిక పద్ధతి పాటిస్తూ సంవత్సరానికి 80 బస్తాలు పండించే స్థితికి వచ్చాడు కానీ, తద్వారా విలువైన ఆరోగ్యాన్ని కోల్పోతున్న విషయాన్ని గుర్తించలేకపోతున్నాడని రాజ్యసభ సభ్యుడు పీవీ సత్యనారాయణ అన్నారు.

సెప్టెంబర్ 16న గ్రామవికాస్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, ఉంగుటూరు మండలం నాచుగుంట గ్రామంలో గోపాలకృష్ణ గోశాలలో జరిగిన గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రసాయన వ్యవసాయం వల్ల అనేక మంది కాన్సర్ బారిన పడుతున్నారని, రైతులు గోవుల్ని పెంచి విష రహిత వ్యవసాయం చేయాలని సూచించారు.

కుంటూ వ్యవసాయం చేసేవారు. మరల గ్రామాలలో రైతులందరూ సహకార వ్యవసాయంచేస్తూ గోవులను పెంచితే దేశం బాగుంటుందని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రాంత గ్రామ వికాస్ సంయోజక్ తిరుపతయ్య మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయం మానవ మనుగడకు ముప్పు ఏర్పడిందని మనుగడ కొనసాగాలంటే గో ఆధారిత వ్యవసాయమే దిక్కు అని అన్నారు.

గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రామ కృష్ణంరాజు ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు. బీకేఎస్ అఖిల భారత కార్యకారిణి సభ్యులు జలగం కుమారస్వామి, ఆంధ్రప్రదేశ్ ప్రాంతసంయోజకులు కొండబాబు, గోసేవా విభాగం ప్రాంత సంయోజకులు రాంజీ తదితరులతోబాటు 430 మంది రైతులు పాల్గొన్నారు.

మార్గదర్శకుడు మధుభాయ్

జ్యేష్ఠ స్వయంసేవక్ మధుభాయ్ కులకర్ణి సెప్టెంబర్ 18న కన్నుమూశారన్న వార్త బాధించింది. భాగ్యనగర్ కేంద్రంగా వారు మా అందరికీ పాలక్‌గా ఉండేవారు. పూర్వ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించినప్పుడు ఒకసారి కార్యకర్తల సమావేశంలో, దేశంలో సామాజిక పరివర్తన కోసం పనిచేసే సంస్థకు గ్రామాలలో, రైతులలో పట్టు ఉన్నప్పుడు మాత్రమే విజయం సాధ్యమవుతుందని నిర్మాణాత్మకమైన సూచన చేశారు. గడచిన శతాబ్దంలో అనేక హిందూ ధార్మిక సంస్థలు, సాంస్కృతిక సంస్థలు దేశభక్తితో పరివర్తన తేచ్చే పనిచేశాయి. కానీ ఈ పని కొనసాగ లేదు. సుమారుగా అన్ని ప్రయత్నాలు కాలక్రమంగా తగ్గాయి. లేదా బలహీనపడినాయి. మధుభాయ్ చెప్పిన మరొక అంశం ఎప్పటికీ గుర్తుంటుంది. సంఘం శతాబ్ది వస్తున్నది. కాబట్టి సంస్థ తన శక్తిని కాపాడుకోవడంలో మరింత జాగరూకతతో ఉండాలని చెప్పారు. ఆయన దేశం కోసం ఎంతో ఆలోచించిన మహానుభావులు.

మధుభాయ్ కులకర్ణి మహారాష్ట్ర ప్రాంతం నుండి ప్రచారక్‌గా వచ్చారు. గుజరాత్ ప్రాంత ప్రచారక్‌గా పనిచేశారు. గుజరాతీపై పట్టు సాధించారు. ఆ రాష్ట్రంలో శాఖల విస్తరణతో పాటు, విశ్వహిందూ పరిషత్, కిసాన్ సంఘ్ విస్తరణలోను విశేషమైన ప్రగతి సాధించారు. వివేకానంద 150వ జయంతి ఉత్సవాలు దేశమంతా విజయవంతంగా నిర్వహింప చేశారు. అది భారత్, సంఘ చరిత్రలలో మైలు రాయిగా నిలిచింది. సంఘ సమావేశాలలో మధుభాయ్ నిలబడితే చాలు, వివేకానంద అంటూ అంతా చూసేవారు.

వారి అధ్యయనంలోతైనది. సమరసత బాధ్యతను సంఘం అప్పచెప్పగానే బాబాసాహెబ్ అంబేద్కర్ జీవి తాన్ని, ఇంకా మహా పురుషుల జీవితాలను ఆయన కూలకషంగా అధ్యయనం చేశారు. అంతేకాదు, నా వంటి ఎందరో కార్యకర్తలతో చేయించారు. మధుభాయ్ సమరసతతో ఏకాత్మతను పొందారు. వారి తరువాత నాకు బౌద్ధిక్‌ప్రముఖ్‌గా బాధ్యత ఇచ్చారు. బౌద్ధిక్ విభాగం దస్త్రమంతా అప్పగిస్తూ, 'చూడు! ప్రార్థన పాడుతున్నప్పుడు దేశమంతా 'ప్రభోశక్తిమన్ హిందూ..' అంటున్నారు. అలా అనకూడదు. 'ప్రభోశక్తిమన్' ఒక శబ్దం. 'హిందూ రాష్ట్రంగ భూత' ఇంకొకశబ్దం. అలా ఉచ్చారణ మార్చ గలిగితే నీ జీవితం ధన్యమవుతుంది' అన్నారు. ఇంకా ఆ ప్రయత్నం జరుగుతూనే ఉంది.

మధుభాయ్ పరిపూర్ణ జీవితం చూసి 88వ ఏట తనువు చాలించారు. నెల రోజుల ముందు కూడా అన్ని పనులతో పాటు, నిత్యం కొంత వ్యాయామం చేసేవారు. యుక్తవయసులో ఒక సంవత్సరమైతే నిత్యం 58 సూర్య నమస్కారాలు చేశారు. సాధకులని పించుకున్నారు. ఘన పదార్థాలను తాగాలి. ద్రవ పదార్థాలను తినాలి అనేవారు. అంటే బాగా నమిలి తినాలని. జీవితాంతం అలాగే చేశారు. ఆరోగ్యం పట్ల వారికి ఉన్న శ్రద్ధకు ఇవన్నీ నిదర్శనాలు. ఒకసారి ఢిల్లీలో అఖిల భారతీయ బౌద్ధిక్ విభాగ్ బైఠక్ జరి గింది. ఒక బాల ప్రబంధకుని నేను దీపక్ అని ఏక వచనంతో సంబోధించాను. ఆ రోజు రాత్రి నాతో, బాల, తరుణ అందర్నీ 'జీ' అనే సంబోధించాలి అని చెప్పారు. అదొక మంచి పరంపర. అలా ఎన్నో నేర్పారు. వారి జ్వలిత జీవితం మనకు సదా ప్రేరణ కలిగిస్తుంది.

వారి చరణాలకు వినయపూర్వక నమస్సులు!

– భాగయ్య,
అఖిల భారత కార్యకారిణి సభ్యులు

సెప్టెంబర్ 21న భాగ్యనగర్‌లోని బర్కత్‌పుర వివేకానంద కేంద్రంలో శ్రీరామ్ సాతే స్మారకోపన్యాసం ఎస్‌బీఐ మాజీ ఏజీఎం కోవెల శ్రీనివాస రంగాచారి చేశారు. వి.కిషన్‌రావు, సాయివరప్రసాద్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.

కథ

నారీ రక్షతి రక్షితః

మంగు కృష్ణకుమారి

"కష్టాలు మనుషులకి కాకపోతే మానులకి వస్తాయటే పిచ్చిదానా?" కోడలితో అంది రాంబాణమ్మ.

సరోజిని కోపంగా అత్తగారివేపు చూసింది. "మీకు ఏమీ కానట్టు ఉందేమిటి? దాని ఏడుపు బోధపడటం లేదేమిటి అత్తయ్యా?" అంది.

ప్రసన్నకి దుఖం తన్నుకు వచ్చి, మాటరాటం లేదు.

"అయినా మగపిల్లడే పుట్టాలన్న కండిషన్ ఏమిటో... ఆడపిల్లలు ఊరికే వస్తారా?" మళ్లా కోపంగా అంది సరోజిని.

"ఏ తరంలో ఉన్నాం మనం?" సాగదీసింది రాంబాణమ్మ.

ప్రసన్న భయం భయంగా చూసింది.

"ప్రపంచం ముందు ముందుకి వెళితే నత్తగుల్ల నాలుగు అడుగులు వెనక్కి వెళుతుందిట. మీ అత్తగారి వరస అలా ఉందే మనవరాలా..." అన్నది రాంబాణమ్మ.

"నాన్నమ్మా...నువ్వు చెప్పే మాటలూ, నీ భావాలు మనింట్లోనే...మా అత్తవారింట్లో ఈ వాసనలేవీ ఉండవు. మా అత్తగారి మాట ధిక్కరించడం అటుంచి, మా ఆయన జవాబే చెప్పలేరు. ఇహ నేనేం చేయగలను?" ప్రసన్న భారంగా అన్నాది.

"నిజమేనే ప్రసన్నా... మనింట్లో కాస్త అభ్యుదయ భావాలు ఉన్నమాట నిజమే... అయినా కొందరు మరీ ఇంత వెనుకపడి ఉన్నారన్నమాట.." మనవరాలి మొహం చూసి ఓదారుస్తున్నట్టు అన్నది కానీ

జీవితానుభవంతో రాంబాణమ్మకి తెలుసు. అన్ని రకాల భావాలు గలవారు అన్నితరాలలోనీ ఉంటారని.

ఎంతోమంది సాహసమహిళలూ, స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నవాళ్లూ,

తిరిగిన తరవాత తరంలో, మూర్ఖంగా, మెతకనైన ఆడవాళ్లు ఉన్నారు.

ఆడవాళ్లు చదువులూ, ఉద్యోగాలూ అంటూ ఎగబడ్డ తరవాత కూడా... 'ఆడదానికి చదువెందుకూ?' అని హుంకరించే ఇళ్లూ ఉన్నాయి. అలాటి ఇంట నోరే విప్పని మహిళలూ ఉన్నారు.

అంతదాకా ఎందుకు? తన స్నేహితురాలే... ఒకామె ఉద్యోగం చేసి ఇల్లూ సంసారం నడిపి, కూతురుని పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివించింది. ఈ కూతురు 'మా అమ్మ ఉద్యోగం చేసి ఏం సుఖపడ్డాది... నేను ఏ ఉద్యోగం చేయను...' అంటూ ఇల్లే కైలాసం అన్న జీవితం ఎంచుకుంది. అలాంటప్పుడు

'కాలం మారింది... అయినా వీళ్లు ఇలా ఉన్నారేమిటి?' అని ఎవరినీ అనలేం. రాంబాణమ్మకి ఈ విషయం అనుభవైకవేద్యం.

చిన్నతనం నుంచీ రాంబాణమ్మకి తెలివయినదనీ, వ్యవహారవేత్త అని చాలా మంచి పేరుండేది. ఆమెకి ఈ పేరు నాయనమ్మ వల్ల వచ్చింది. ఆమె పేరు రాంబాణమ్మే. తన పేరు పెట్టుకుందికే

ఆడపిల్ల పుట్టిందని తెగ మురిసింది.

వాళ్ల బంధుగణంలో రాంబాణమ్మ తండ్రి వాళ్లు కాస్త పేదవాళ్ల కిందే లెక్క. అయినా ఏనాడూ ఆ భావనలూ, చిన్నబుచ్చు కోడాలూ లేకుండా ఇంట్లో ఉండేవారు.

ఆప్యాయతలూ, ప్రేమలూ మధ్య పెరిగింది రాంబాణమ్మ. పేదరికం బాధాకరంగా ఉన్నా సులువుగా జీర్ణించుకుంది. తన కాలానికి తగ్గ చదువు చదివు కుంది. అంతకన్నా ఎక్కువ జీవితం చదివింది.

తండ్రి చూసిన సంబంధం తిరుమలరావు. మాటాడకుండా అతన్నే పెళ్లిచేసుకుంది.

దిగువ మధ్యతరగతి జీవితంలో ఉన్న కష్టాలన్నీ అనుభవించింది. అత్తింటి బాధ్యతలు నడుం కట్టి మరీ పూర్తి చేసింది. ఎన్నో అడ్డంకులు భరించింది. తన ఒక్కగానొక్క కొడుక్కి చదువు బాగా అబ్బాలని... చాలా కష్టపడింది.

అత్తవారింట్లో చదువుల వాతావరణం తక్కువ. భర్త వ్యవసాయమే. అత్తగారికి కూతుళ్ల యావ ఎక్కువ.

తిరుమలరావు, తల్లి చెల్లెళ్లకి ఏది చేయాలని అంటే, అక్షరాలా అలా చేసే మనిషి. అయినా ఇవేవీ రాంబాణమ్మని బాధ పెట్టలేదు.

ఆడపడుచులకి మంచి సంబంధాలు వస్తే, భూమి అమ్మించి మరీ ఘనంగా పెళ్లిళ్లు చేయించింది.

తన కూతుళ్లు సుఖంగా ఉండడం వెనుక కోడలి హస్తం ఉందని గ్రహించిన అత్తగారి మనసు, కోడలిపట్ల వెన్నలా కరిగింది.

"నీకూ నీ పిల్లలకి దాచుకోవే పిచ్చిపిల్లా... మా అందరికీ చాలా చేసేవు. చాలు" అంది ఆప్యాయంగా.

రాంబాణమ్మ ముగ్గురు పిల్లల తల్లి అయేసరికి భర్త జబ్బుచేసి మరణించేడు. ధైర్యం కూడగట్టుకొని పొలం పనులు స్వయంగా చేస్తూ పిల్లలని పెంచి పెద్దచేసింది. అత్తగారు, కోడల్లోనే కొడుకుని చూసుకుంటూ గడిపి, కోడలి చేతిమీదే కన్ను మూసింది.

మొదట ఇద్దరూ ఆడపిల్లలు. వాళ్లిద్దరికీ తగుమాత్రంగా సంబంధాలు చూసి పెళ్లిళ్లు చేసింది. ఆఖరున కొడుకు భావన్న. తమకన్నా తక్కువలో ఉన్న సరోజినిని ఎంచి కట్నం లేకుండా కోడలుగా తెచ్చుకుంది.

మనవరాలు ప్రసన్న పుట్టడం ఇంట్లో పెను మార్పు. సరోజినిలో మార్పు స్పష్టంగా తెలుస్తోంది. ఏది మాటాడినా, తిప్పి తిప్పి తిరిగి తమ పేదరికం

దగ్గరకే తెచ్చి, కాస్త ఈసడింపు, కొంత బాధా కలిపిన కంఠస్వరంతో ముగిస్తుంది.

సరోజిని మాతృహృదయానికి, తన కూతురుకి ఇంకా బాగా జరుగుబాటు ఉండాలని కోరిక ఉందనీ, అది జరగక ఈ అసంతృప్తి ఏర్పడు తున్నాది అని రాంబాణమ్మకి బోధపడుతోంది.

ఇలాటప్పుడు నీతులు పనిచేయవు, కోడలికే తెలిసిరావాలని ఓపిక చూపించింది.

ప్రసన్నకి అటు చదువు తెలివితేటలు లేవు. ఇటు తల్లి గారాబంతో లోకజ్ఞానం తెలీలేదు. అత్తెసరు మార్కులతో పరీక్షలు పాసయింది.



భండారు సదాశివరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది

కలల్లో బతికే ప్రసన్నకి పెళ్లి చేయడం మంచిపని అనుకుంది రాంబాణమ్మ.

అలాటప్పుడు, సరోజినికి వరసకి అక్క అయే ఆవిడ ఓ సంబంధం చెప్పింది.

పొరుగూరు జగదంబకి ఒక్కడే కొడుకు. పిల్లాడి చిన్నతనంలో తండ్రి చని పోయేడు. నవనీతరావు ఊర్లో చిన్న ఉద్యోగం చేస్తున్నాడు. పొలాలూ, పాడీ పెద్ద ఇల్లూ అన్నీ ఉన్నాయి కాబట్టి వాళ్లకి లోటు ఏమీ లేదు. ఈ సంబంధం కుదిరితే, ప్రసన్న ఆర్థికంగా పెద్దస్థాయిలో ఉంటుంది.

సరోజినికి చాలా నచ్చింది ఈ సంబంధం. పెళ్లి చూపులకి జగదంబ, నవనీతరావు వచ్చినపుడు, రాంబాణమ్మ చాలా పరిశీలించింది.

జగదంబ చాలా అహంకారి అనిపించింది. ఆమె అత్తగారు హోదాలో ఉంటే కోడలిని జాగ్రత్తగా చూసు కుంటుందన్న నమ్మకం రాలేదు. అయినా సరోజిని మొహంలో సంతోషం చూసి తన అభిప్రాయం చెప్పలేదు. పెళ్లి కుదిరింది.

జగదంబ అడిగిన ప్రతీ లాంఛనం శక్తికి మించీ చేసింది సరోజిని.

తొమ్మిది రకాల స్వీట్స్, అరటిపళ్లగెలతో పాటు, అత్తగారికి అల్లుడికి కొత్త బట్టలు, పాత్ర సామగ్రీ, అన్నీ కూతురుకి ఇచ్చి పంపించింది.

జగదంబ ఈ సారెచూసి ప్రసన్నంగా తమ ప్రసన్నని గారాబం చేస్తుంది అనుకొని, జగదంబని తక్కువ అంచనా కట్టింది. సంసారం, ఆస్తులు అన్నీ తన కంట్రోల్‌లో ఉండడం, జగదంబకి ఉత్త అహంకారమే కాదు, తనమాటే ఫైనల్ అన్న పంతం చాలా ఎక్కువ.

ఆమె అనునిత్యం ప్రసన్నని చిన్నబుచ్చుతూనే ఉంటుంది. ప్రతీపనిలోని వంకపెడుతుంది.

ఆమె పుట్టింటి వాళ్లని చాలా చులకనగా మాటాడుతుంది.

తన కొడుక్కి ఎన్ని సంబంధాలు వచ్చేయో వల్లిస్తూనే ఉంటుంది.

కొడుకూ కోడలిని రాత్రితప్ప పగటిపూట మాటాడుకోనివ్వదు.

నవనీతరావుకి తల్లి జగదంబ అంటే భయభక్తులు ఎక్కువ. ఆమెకి వ్యతిరేకంగా ఆమె పరోక్షంలో కూడా మాటాడడు. ప్రసన్న కళ్లనీళ్లతో ఒకసారి చెప్పబోతే వినకుండా దాటవేసేడు.

ఈ కలతల మధ్యే ప్రసన్నకి నెల తప్పింది. జగదంబ రోజూ కోడలిని, 'మగపిల్లాడు పుడితేనే ఆమెని ఇంటికి రానిస్తా...ఆడపిల్ల పుడితే... రానివ్వను' అని హెచ్చరిస్తూనే ఉంది. నవనీతరావు నోరు విప్పలేదు. అతని జీతం తామిద్దరూ బతికేందుకే చాలదు.

పురిటికి పుట్టింటికి వచ్చిన ప్రసన్న అత్తింటి బాగోతం అంతా చెప్పింది.

సరోజిని కోపంతో,కన్నీటితో సతమతం అయింది. తన ఊహని మించి జగదంబ ఉన్నదని రాంబాణమ్మ అనుకుంది. తరువాత తేరుకొని "చూద్దాంలే అమ్మాయ్... రేపో మాపో కానుపు వచ్చేలా ఉంది. ఎక్కువ ఆలోచించకు" అంది.

ప్రసన్నకి ఆడపిల్లే పుట్టింది. జగదంబ చేసేందుకు రాలేదు. నవనీతరావుని వెళ్ళనివ్వలేదు.

ప్రసన్నకి భయం ఎక్కువ. పుట్టింటి వాళ్లు తననీ, తన పాపనీ పోషించలేరు. తన పెళ్లికి చేసిన అప్పులే ఇంకా తీరలేదు. అయినా కాపురం వదిలి పుట్టింట్లో ఉంటే, చిన్నా పెద్దాకానీ తమ ఊర్లో ఎంత సిగ్గుచేటు?

సరోజిని భయపడుతూ ఉంటే రాంబాణమ్మ ధైర్యం నూరిపోసింది.

"ఈ సమస్య నాది. నేను చూస్తాను.ఏం ఫరవా లేదు. మొదట నువ్వు ధైర్యంగా ఉండవే..." అంది.

ప్రసన్నతో కూడా చెప్పింది "పచ్చిపురటాలివి. మొదట పసిదాని గురించి ఆలోచించు. 'కాగితం పులి' అంటారు చూడు. అలాటిదే మీ అత్తగారు. ఆవిడకి కొంచెం షాక్ ట్రీట్‌మెంట్ అవసరం. ఏం చేయాలో నేను చెప్తానుగా. బెంగ పెట్టుకోకు" అంది.

తరువాత రాంబాణమ్మ చకచకా పావులు కదిపింది. రెండు వీధుల వెనకాల ఉన్న తెలిసిన లేడీ పోలీస్ కానిస్టేబుల్ మనస్వినిని పిలిపించింది. విషయం అంతా విని, రాంబాణమ్మతో "మీ మనవరాలిని కంప్లైంట్ ఇవ్వమనండి. తల్లీకొడుకులని సెల్‌లో పడేయించేస్తాను"అంది.

రాంబాణమ్మ నెమ్మదిగా “అదికాదు తల్లీ, ఆ జగదంబకి బొత్తిగా చట్టం అంటే ఏమిటో తెలీదు. ఆ భయం ఉంటే ఇంత తెగించదు. ఆమె తగ్గితే నవనీతానిది మనసు మంచిదే. నెమ్మదిమీద ప్రసన్న మాట సాగి, కాపురం కుదుట పడితే మాకు కావలసింది అదే...”

“నేను అనుకున్నాను పిన్నిగారూ... ఎక్కువ భాగం ఆడవాళ్లు కాపురం వదులుకుని తమవారిమీద కంప్లయింట్ ఇవ్వరు. సరే మీ మనవరాలి ఊళ్లో హెల్ప్ లైన్ తరఫున పనిచేసే ఎంప్లాయీస్ నాకు తెలుసు. నేను చెప్పినట్టు చేస్తారా? తప్పకుండా ప్రసన్న కాపురం కుదుట పడుతుంది...”

రాంబాణమ్మ మనస్విని చెప్పిన పథకం చేయడానికి ఒప్పుకుంది.

ప్రసన్నకీ, సరోజినికీ ఇంట్లో రిహార్సల్స్ మొదలయ్యాయి. వీపరాలిమీద ఉన్న కోపం, కూతురు కాపురం చక్కబడాలన్న గట్టి పట్టుదల గల సరోజిని అత్తగారు చెప్పినట్టు చేస్తాను అనడమే కాకుండా, ప్రసన్నని మోటివేట్ చేసింది.

స్వీట్స్, పళ్లగెలతో, చంటిపిల్లని ఎత్తుకొని ప్రసన్న ధైర్యంగా అత్తింటి గుమ్మం ముందు అడుగు పెట్టింది. వెనకాలే సరోజిని. ఆ వెనక రాంబాణమ్మ, ఇంకో ఇద్దరు స్త్రీలు, మనస్విని. పక్కింటి విశాలమ్మ గబగబా వచ్చి చంటిపిల్లకీ, తల్లికీ దిష్టితీసి, హారతి ఇచ్చి తల్లీ పిల్లని లోపలకి వెళ్లమంది.

తన వెంటన్ సిరి లచ్చివెంట... అన్నట్టు అడుగు పెట్టిన అందరినీ చూసి జగదంబకి వెర్రెక్కినట్టు అయింది. ఉగ్గురాలై అరిచింది.

“ఫో... ఆడపిల్ల అయితే రానివ్వనని చెప్పేను కదా... ఎవరని అడిగి వచ్చేవే?”

ప్రసన్న శాంతంగా జవాబు చెప్పింది.

“అత్తయ్యా... నేను ఎక్కడికో రాలేదు కదండీ... మనింటికే వచ్చేను. ఇదిగో మీ మనవరాలు. ఇంతకీ ఆయన ఏరి?”

జగదంబ కోపంతో ఊగుతూ, “ఏవిటే నీ వాగుడు. సిగ్గులేదూ... ఆడపిల్లని కని తెస్తావా? మగపిల్లడు కాకపోతే రావద్దన్నాను. బోధపడలేదా?” అరిచింది. హెల్ప్ లైన్ వర్కర్ వసుంధర వెంటనే జోక్యం చేసుకొంది. “ఏమండీ జగదంబగారూ... మీరు చాలా తప్పు చేస్తున్నారు. మీ అబ్బాయి ఏడి? మేం చాలా మాటాడాలి”

“అసలు నువ్వు ఎవరివే పిల్లా...మావాడితో నీకేం పని?”

జగదంబ మాట పూర్తి కాకుండానే నవనీతరావు అక్కడకి వచ్చేడు. ప్రసన్ననీ, చేతిలో పాపనీ చూడగానే అతని మొహం ఒక్కసారి వెలిగి పోయింది. ఆ వెలుగు రాంబాణమ్మ దృష్టిలో పడింది.

అంతలోనే మామూలయి తల్లి పక్క చూసేడు.

జగదంబ ఉక్రోషంగా “చూడరా... వీళ్ల అల్లరి...” అంది.

“ఏంజరిగిందమ్మా?” అని అతను అడుగుతూ ఉండగానే అక్కడకి, ఊరిలో మోతుబరులు నలుగురు వచ్చేరు. అప్రయత్నంగా నవనీతరావు వాళ్లకి దండం పెట్టి కుర్చీలు చూపించేడు.

“ఏవిటమ్మా, వసుంధరమ్మా... మమ్మలని రమ్మన్నావు” అసిరి నాయుడు అడిగేడు. వసుంధర గట్టిగా “ఈ జగదంబగారు కోడలిని ఆడపిల్ల పుట్టిందని రావద్దంటున్నాది. ఈ నవనీతరావు కనీసం కూతురుని చూసిందికి కూడా వెళ్లలేదు. ప్రసన్న తన కాపురం ఏమవుతుందో అన్న భయంతో ఉంది. వాళ్లమ్మా, నాయనమ్మా అక్కడ పోలీసు స్టేషనులో కంప్లైంట్ ఇచ్చేరు. ఓసారి మాటాడదాం అని మా హెల్ప్ లైన్ వర్కర్సం వచ్చేం. వీళ్లలో మార్పు రాకపోతే FIR బుక్ చేసి జెల్లో పడించిస్తాం”

“అదేమిటమ్మా జగదంబమ్మా... ఈ రోజుల్లో ఇలా ఎవరూ లేరు. ఏమయ్యా నవనీతం. ఇంత అమ్మకూచివి... పెళ్లెందుకు చేసుకున్నావు?” కోపంగా అన్నాడు గుప్తాదాసు.

నవనీతరావు మొహం వెలవెలపోయింది. జగదంబ కోపం ఆగక “మా ఇంటి విషయాలు మీకెందుకు? మీ ఇళ్లల్లో మహా లోపాలు లేవా? ఏవయ్యా గుప్తాబాబూ... కట్నం చాల్లేదని, నీ పెళ్లాం నీ కోడలిని ఎన్ని తిట్టేది?” అన్నది

వసుంధర కలగజేసుకొని, “వాళ్ల కోడలు కంప్లయెంట్ ఇస్తే అది నిజమయితే వాళ్లని సెల్లో పడేస్తాంలెండి. మీ విషయం మొదట వినండి. ఆడపిల్ల పుడితే కోడలిని రానివ్వను అనే హక్కు మీకు లేదు. చట్టరీత్యా చాలా తప్పు. అసలు ఆడపిల్లలు ఎక్కడనించీ వస్తారమ్మా... ఏం మీరు ఆడవాళ్లుకారా? 'నారీ రక్షత రక్షితః' అన్న విషయం నమ్మి ఉండాలి మీరు”

అని ప్రసన్నవేపు తిరిగింది.

“అమ్మాయ్ ప్రసన్నా... కేవలం నీ మొహం చూసి మేం వీళ్లకి ఒక అవకాశం ఇస్తున్నాం. వీళ్ల ప్రవర్తనలో ఏపాటి తేడా ఉన్నా వెంటనే ఇద్దరినీ మూసేస్తాం” అని లేచింది.

“ఇదిగో నవనీతరావూ... ఊరి పెద్దల ఎదురుగా నీకు వార్నింగ్ ఇస్తున్నాం. ప్రసన్నకి కానీ పాపకి కానీ ఏవన్నా జరిగిందా...?” వేలు జడిపిస్తూ అంటూ ఉంటే... నవనీతరావు ఒక నిశ్చయానికి వచ్చి అన్నాడు.

“మీరందరూ నన్ను మన్నించండి. నాకు నా భార్య ప్రసన్న అంటే పంచ ప్రాణాలు. పాప పుట్టినట్టు విని చాలా సంతోషించేను. కాకపోతే మా అమ్మకి నచ్చకపోడం వెంటనే స్పందించలేదు. అంతేకానీ, ప్రసన్నని వదిలీడం, మరో పెళ్లి చేసుకోడం ఇలాటి ఆలోచనలే నాకు లేవు. మా అమ్మకి నచ్చచెప్పి ప్రసన్నని తెచ్చుకుందాం అనుకున్నాను” అన్నాడు అందరికీ దండం పెట్టి.

ప్రసన్న మొహం వికసించింది. ఆమె చేతిలో పాపని ఎత్తుకొని ముద్దు పెట్టుకున్నాడు. “ప్రసన్నా... అందరికీ కాస్త కాఫీలు పెట్టి తే.” అన్నాడు వాతావరణం తేలిక చేస్తూ.

సరోజిని తేలికగా నిట్టూర్చింది.

రాంబాణమ్మ నవ్వుతూ ప్రసన్నతో

“అమ్మాయ్... మారిన మీ అత్తగారిని గౌరవంగా చూడాలి సుమా... లేకపోతే నిన్నూ మందలించవలసి వస్తుంది”.

జగదంబ కొంచెం తేరుకుని లోపలికి నీరసంగా నడిచింది. ప్రసన్న అందరికీ కాఫీలు తెచ్చి ఇచ్చింది.

వచ్చేవారం కథ..

ఈశాన్యపు గూడు

- చంద్రమౌళీ రామనాథ శర్మ

మీకు, మీ కుటుంబ సభ్యులకు
విజయదశమి శుభాకాంక్షలు
Welcome to Tasty Food Lovers
PRIYADARSHINI Veg.
A/C. RESTAURANT
Boarding, lodging at Suchitra Centre, Suraram main road, and at Medchal Checkpost;
Kallakal Nagpur high way 44 & Banquet halls at Suraram Restaurant
Cell : 9866258554, 9948780140
Pure vegetarian -Best Taste-Resonable Rates | శుద్ధ శాకాహారము - రుచి శుచి - సరసమైన ధరలు
SOUTH INDIAN • NORTH INDIAN • CHINESE

తన బిడ్డలపట్ల కరుణ చూపించు తల్లి, ఆకలిగొన్న వారికి కడుపు నింపే అన్నపూర్ణ
లాలించి పాలించే భ్రమరాంబ, తప్పు చేస్తే దండించే దుర్గ,
మహిషాసురులని మర్దించే మహంకాళి
అమ్మలగన్న యమ్మ, మేటి పెద్దమ్మ, ముగ్గురమ్మల మూలపుటమ్మ,
మనందరినీ తన ఒడిలో పెట్టుకు కాపాడాలని
మన కన్నింట్లో విజయాన్ని ప్రసాదించాలని కోరుతూ...
రాష్ట్ర ప్రజలందరికి
విజయదశమి
శుభాకాంక్షలు
AP Jithender Reddy
Member of Parliament (Former)
Special Representative to Government of Telangana at New Delhi &
Advisor to Government (Sports Affairs)

బాల జాగృతి

భక్తాగ్రేసరులు

అక్కమహాదేవి

అక్కమహాదేవి కర్ణాటకలోని షిమోగా సమీపంలోని ఉడుతడి గ్రామంలో సుమతీ నిర్మల దంపతులకు జన్మించారు. చిన్నతనంలోనే గురులింగదు అనే యోగి వద్ద మంత్రోపదేశం పొందారు. నాటి నుంచి చెన్నమల్లికార్జున స్వామిని సర్వస్వంగా భావించారు. ఒకరోజు ఊరేగింపుగా వెళుతున్న కౌశికుడనే రాజు అమెను చూసి మోహించాడు. చెన్నమల్లికార్జుడినే భర్తగా ఊహించుకొనే ఆమె, కన్నవారు రాజాగ్రహం పాలు కావడం ఇష్టంలేక రాజుతో పెళ్లికి ఒప్పుకొన్నారు. అయితే 'ఏ కారణంతోనైనా పెళ్లి రద్దయితే అంతఃపురం వీడతాను' అని షరతు విధించారు. కొన్నాళ్లకు బంధ విముక్తురాలయ్యారు. శరణ సాహిత్యాన్ని మథించిన ఆమె,కన్నడ భాషలో భక్తి సాహిత్యాన్ని సృష్టించారు. ఆమె రచనలు 'అక్కమహాదేవి వచనాలు'గా ప్రసిద్ధి. ఆమె కొంతకాలం దిగంబరంగా సంచరించారట. 'చెన్నమల్లికార్జునుని జ్యోతిని దర్శించేవారికి మానావమానాలెక్కడివి? బట్టలు అలంకారాలా? భగవంతుని స్మరించేటప్పుడు బంధాలెందుకు?' అని ప్రశ్నించే వారట. వీరశైవానికి పుట్టినిల్లు కల్యాణ గ్రామం, శ్రీశైలం సందర్శించిన అక్కమహాదేవి చిన్న వయస్సులోనే శివసాయుజ్యం పొందారు.

కథ | బంగారు నాణెం

సీతారాముడిపేటలో ఉండే బంగార్రాజుకి యుక్త వయసు వచ్చింది. అతడి మిత్రులందరూ తమకు చేతనైన పనులు చేస్తూ జీవితంలో స్థిరపడ్డారు.

బంగార్రాజుకు మాత్రం పనిమీద అంత శ్రద్ధ ఉండేది కాదు. అతడి స్నేహితుల్లో కొందరికి పెళ్లి అయింది. తనకూ పెళ్లి చేయమని తండ్రి ముత్యాలరాజును అడిగాడు బంగార్రాజు.

'నీ కాళ్ల మీద నువ్వు నిలబడితే పెళ్లి చేస్తాను. ఒక పనిచేయి... ఓ బంగారు నాణెం తెచ్చి నాచేతిలో పెట్టు. ఆ తర్వాత నీ పెళ్లి గురించి ఆలోచిస్తాను' అని చెప్పాడు తండ్రి.

'అంతేనా' అనుకుంటూ వెళ్లాడు బంగార్రాజు.

ధనవంతుడైన స్నేహితుడి దగ్గర అప్పుతెచ్చి ఆ మరునాడే ఒక బంగారు నాణెం తండ్రి చేతిలో పెట్టాడు. ఆ నాణెం పనికిరాదంటూ నదిలోకి విసిరేశాడు ముత్యాలరాజు. తండ్రి చర్య బంగార్రాజుకి అర్థంకాలేదు. మళ్లీ కొద్దిరోజులకు తల్లిని అడిగి మరో బంగారు నాణెం తెచ్చి తండ్రి చేతిలోపెట్టాడు. 'ఇది కూడా పనికిరాదు' అంటూ నీట్లోకి విసిరేశాడు. తండ్రి చేసిన దానికి ఏం చేయాలో తెలియక ఏం



పద్యం

నీళ్లలోన మీను నిగిడి దూరముపారు
బైట మూరుడైన బారలేదు
స్థానబల్మిగాని తనబల్మి కాదయా
విశ్వదాభిరామ! వినురవేమ!

భావం : చేప నీటిలో ఎంతదూరమైన వెళుతుంది. నీటి వెలుపల బారెడు దూరం కూడా పాకలేదు. అది స్థానబలమే కానీ తన బలం కాదు. అంటే... స్థానం తప్పితే తన శక్తి ఏ మాత్రం ఉపకరించదని భావం.

శ్లోకం

దేవ ద్విజ గురు ప్రాజ్ఞ
పూజనం శౌచ మార్జవమ్
బ్రహ్మచర్య మహింసా చ
శారీరం తప ఉచ్యతే

భావం : దేవతలను, బ్రహ్మనిష్ఠులను, గురువులను, జ్ఞానులను పూజించడం, బాహ్య ఆంతరంగిక శుచి కలిగి ఉండడం, రుజువర్తనం కలిగి ఉండడం, బ్రహ్మచర్యం అవలంబించడం, అహింసను పాటించ డాన్ని శారీరక తపస్సుగా చెబుతారు.

జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

చిత్తం	నీరు
పథం	విత్తనం
బీజం	శత్రువు
ఉదకం	మార్గం
అరి	మనసు

జవాబులు : చిత్తం-మనసు, పథం-మార్గం, బీజం-విత్తనం, ఉదకం-నీరు, అరి-శత్రువు.

నిర్వహణ : నయనశ్రీ

శాస్త్రవేత్తలు

రాజగోపాల చిదంబరం



భారతదేశానికి చెందిన భౌతిక శాస్త్రవేత్త. పోఖ్రాన్ – I (1975), పోఖ్రాన్ – II (1998) కోసం జరిగిన పరీక్షలలో సమన్వయకర్తగా వ్యవహరించారు. భారత ప్రభుత్వానికి ప్రధాన శాస్త్ర సలహాదారుగా పనిచేశారు. అనంతరం బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డైరెక్టర్‌గానూ పనిచేశారు. భారత ప్రభుత్వ అటామిక్ ఎనర్జీ కమిషన్ చైర్మన్‌గా సేవలందించారు. 1975లో పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు.

జనరల్ నాలెడ్జ్

1. భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం (ఇస్రో) మొదటి ఛైర్మన్ ఎవరు?
2. ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?
3. వర్షపు నీటిలో ఏ విటమిన్ ఉంటుంది?

జవాబులు : 1. విక్రమ్ సారాభాయ్, 2. సెప్టెంబర్ 16, 3. విటమిన్ బి 12.

మాట్లాడకుండా వెళ్లిపోయాడు బంగార్రాజు.

కొద్దిరోజుల తర్వాత మళ్లీ ఓరోజు బంగారునాణెం తెచ్చి తండ్రి చేతిలో పెట్టాడు బంగార్రాజు. ఆ నాణేన్ని చేతిలోకి తీసుకున్న ముత్యాలరాజు దాన్ని అటూ ఇటూ తిప్పుతూ చూసి చివరకు నీట్లోకి విసురుదామని చెయ్యి పైకి ఎత్తాడు. వెంటనే బంగార్రాజు తండ్రి చేయిని పట్టుకుని ‘ఆగండి, విసరకండి. నేను పదిరోజుల పాటు ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బుతో కొన్న నాణెం అది’ అన్నాడు.

ముత్యాలరాజు నవ్వుతూ... ‘ఈ మాట కోసమే నేను ఎదురుచూస్తున్నాను. ఇంతకు ముందు నీళ్లలోకి విసిరిన నాణేలు నువ్వు సంపాదించినవి కాదు కాబట్టి వాటిని పారేసినా నీకేమీ బాధ అనిపించలేదు. ఇప్పుడు నీకు కష్టం అంటే ఏమిటో తెలిసింది. డబ్బు విలువ అర్థమైంది. ఇకపైన నీ కాళ్ల మీద నువ్వు నిలబడగలవు. భార్యాపిల్లల్ని పోషించ గలవు. నీకు పెళ్లి చేస్తాను’ అని చెప్పాడు. ★

మెదడుకు మేత

నామం ఉంటుంది
కానీ పూజారి కాదు.
వాలముంటుంది కాని
కోతి కాదు..
ఏమిటది?

జవాబు : ఉడుత

మంచిమాట

సంతోషం ఎక్కడో ఉండదు..
మన మాటల్లో, చేతల్లో,
ప్రవర్తనలోనే ఉంటుంది

Wish You Happy **DUSSEHRA**

JOSHI'S
UPENDRA Y. JOSHI
Quality & Trust Since 1964
PICKLES • MASALA • PODIES • SWEETS

Magic Wings
International & domestic courier
Send Pickles, Clothes, Sweets, Medicines to USA, UK, AUSTRALIA
Pickle packing for abroad is available here

NALLAKUNTA | Contact : Upendra Joshi : 040-27611072
93691276999, 8688180333, 9985593001 | e-Mail : upendrajoshi333@gmail.com

స్వర్గీయ ఎ. నరేంద్ర
మాజీ కేంద్రమంత్రి వర్యులు
మహిషాసురులని మర్ధించే మహంకాళి
అమ్మలగన్నయమ్మ, మేటి పెద్దమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ
తన ఒడిలో పెట్టుకుని కాపాడి,
మనకు విజయాన్ని ప్రసాదించాలని కోరుతూ...
విజయదశమి
&
దీపావళి
శుభాకాంక్షలు
ఎ. పావని వినయ్ కుమార్, బి.ఎస్‌సి. హార్టికల్చర్
గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్, ముషీరాబాద్ నియోజకవర్గం

యా దేవీ సర్వ భూతేషు శక్తి రూపేణ సంస్థితా।
నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః॥
విజయదశమి
శుభాకాంక్షలు...
YouTube
MONEY MANTAN TV
(BHAGYA LAXMI MEDIA'S HOUSE)
404,6-1-57-61, Mount Nasir Apts, Saifabad, Hyderabad - 500 004
Telangana State, India, E-mail : moneymanthantv@gmail.com
MODI - Model for
Discipline, Dedication, Development
K. HANMANDLOO
B.Com, L.L.B., F.C.A
Ex. Convencer, TS BJP Investors Cell
e-mail: hanmandlook@gmail.com

RAMRAJ
NAGILLA COTTON WORLD
Shadnagar Main Road, Shadnagar, 9848466021
విజయదశమి & సంఘ శతాబ్ది
శుభాకాంక్షలు

M. Raji Reddy
Email:vijayashreerr@gmail.com
విజయదశమి
శుభాకాంక్షలు
Cell : 9959566122
9848586460
9848967694
VIJAYASHREE MARKETING AGENCIES
Taro
విజయశ్రీ మార్కెటింగ్ ఏజెన్సీస్
Authorised Dealer for:
TEXMO INDUSTRIES
AN ISO 9001/14001 COMPANY
Since - 1956
KAILASHGANGA PIPES
STRONG • DURABLE • RELIABLE
JAIN
Jain Irrigation Systems Ltd.
Small Ideas. Big Revolutions.
S.No : 11-183, Mahaveer Complex, SHAMSHABAD - 501 218. Telangana

విందు.. వినోదం... పెండ్లి.. పేరంటం...
అన్నింటా మీ నేస్తం.
క్రేన్
వక్క పలుకులు
వీటికి సాటి మరేవి లేవు
www.craneindia.net
శ్రీ గ్రంధి సుబ్బారావు మరియు శ్రీమతి గ్రంధి లక్ష్మీనరసమ్మ
ఇప్పుడు మీ కోసం
సరికొత్త ప్యాకింగ్‌లో
సరికొత్త రుచులతో
CRANE
BETEL NUT PIECES
CRANE
SWEET BETEL NUT PIECES
CRANE NUT POWDER WORKS GUNTUR
TARA 9044

వారఫలాలు 29 సెప్టెంబర్-05 అక్టోబర్ 2025



సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

నూతన ఉద్యోగావకాశాలు లభించవచ్చు. ఆస్తుల కొనుగోలులో ఆటంకాలు తొలగుతాయి. ఇంటి నిర్మాణయత్నాలు. ఇంతకాలం పడిన కష్టం కొలిక్కి వస్తుంది. తీర్థయాత్రలు చేస్తారు. వ్యాపారులకు మరింత లాభసాటి. ఉద్యోగులకు హోదాలు సంభవం. కళాకారులకు సమస్యల నుంచి విముక్తి. రచయితలు, క్రీడాకారులు ప్రతిభ చాటుకుంటారు. 30,1 తేదీలలో స్నేహితులతో అకారణ విరోధాలు. మానసిక ఆందోళన. శ్రీసూర్యాష్టకం పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

విద్యార్థులకు శ్రమకు ఫలితం కనిపిస్తుంది. ఆస్తి వివాదాలను ఎట్టకేలకు పరిష్కరించుకుంటారు. దేవాలయాలు సందర్శిస్తారు. బంధువుల సలహాలతో కొన్ని నిర్ణయాలు. వ్యాపారస్తులు ఆశించిన లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు హోదాలు పెరుగుతాయి. రాజకీయవేత్తలకు పదవులు రావచ్చు. 29,30 తేదీల్లో అనుకోని ఖర్చులు. కుటుంబ సభ్యులతో విభేదాలు. మేధా దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

కొన్ని వేడుకలకు హాజరవుతారు. ముఖ్యమైన కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారులకు లాభసాటిగా ఉంటుంది. ఉద్యోగాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. పారిశ్రామికవేత్తలకు ఉత్సాహంగా ఉంటుంది. కళాకారులు, పరిశోధకుల యత్నాలలో పురోగతి కనిపిస్తుంది. 2,3 తేదీల్లో బంధువిరోధాలు. ఆస్తి వివాదాలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

చేపట్టిన కార్యక్రమాలు సమయానికి పూర్తి. ఆత్మీయులతో విభేదాలు పరిష్కరించుకుంటారు. ఆస్తుల కొనుగోలులో అవాంతరాలు అధిగమిస్తారు. నిరుద్యోగులకు కీలక సమాచారం అందుతుంది. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులకు మరింత అభివృద్ధి కనిపిస్తుంది. ఉద్యోగులకు విధుల్లో కొత్త అవకాశాలు. రచయితల ఆశలు ఫలిస్తాయి. 4,5 తేదీల్లో అనుకోని ఖర్చులు. స్వల్ప అనారోగ్యం. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

కొత్త నిర్ణయాలు తీసుకుని అందర్నీ ఆశ్చర్య పరుస్తారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. చిన్ననాటి విషయాలు గుర్తుకు వస్తాయి. విద్యార్థులకు శుభవార్తలు. వ్యాపారులు మరింత లాభాలు. ఉద్యోగులకు మరింత సానుకూల పరిస్థితులు. పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానాలు. క్రీడాకారులు, పరిశోధకులకు ఒత్తిడులు తొలగుతాయి. 4,5 తేదీలలో ఆరోగ్య సమస్యలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ముఖ్య విషయాలు చర్చిస్తారు. వ్యాపారులు ఇంతకాలం పడిన శ్రమ ఫలిస్తుంది. ఉద్యోగులకు విధుల్లో వివాదాలు, ఇబ్బందులు తొలగుతాయి. రాజకీయ వేత్తలకు మరింత అనుకూల సమయం. రచయితలు, క్రీడాకారుల యత్నాలు ఫలిస్తాయి. 30,1 తేదీల్లో ఖర్చులు. ఇంట్లో ఒత్తిడులు. అనారోగ్యం. ఆదిత్య హృదయం పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారుల ఆశలు ఫలించి ముందుకు సాగుతారు. ఉద్యోగులకు మరింత అనుకూల పరిస్థితులు ఉంటాయి. పారిశ్రామిక వేత్తలకు అనుకోని శుభవార్తలు అందుతాయి. పరిశోధకులు, కళాకారులకు మంచి గుర్తింపు. 1,2 తేదీల్లో స్నేహితులతో విభేదాలు. మానసిక అశాంతి. మహాలక్ష్మీ అష్టకమ్ పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

చేపట్టిన కార్యక్రమాలు కొంత నిదానంగా కొనసాగుతాయి. గృహ నిర్మాణాల్లో అవాంతరాలు. ఆరోగ్య సమస్యలతో కొంత ఇబ్బందిపడతారు. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. పారిశ్రామికవేత్తలకు కొత్త సమస్యలు. కళాకారులు, పరిశోధకుల ఆశలు ఫలిస్తాయి. 4,5తేదీల్లో ఆకస్మిక ధనలబ్ధి. వాహన యోగం. శుభవార్తలు. ఆంజనేయ దండకం పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

పట్టుదలతో అనుకున్న కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. చాకచక్యంతో కొన్ని సమస్యల నుంచి గట్టెక్కుతారు. వ్యాపారస్తులకు అనుకున్నంత లాభాలు దక్కుతాయి. ఉద్యోగులకు హోదాలు ఉత్సాహాన్నిస్తాయి. కళాకారులకు కొత్త అవకాశాలు. రచయితలు, పారిశ్రామికవేత్తలకు లక్ష్యాలు నెరవేరతాయి. 3,4 తేదీల్లో ఆరోగ్య సమస్యలు. కష్టానికి ఫలితం కనిపించదు. నృసింహస్తోత్రాలు పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

మీ అభిప్రాయాలను బంధువులు గౌరవిస్తారు. వివాహయత్నాలు కలిసివస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారస్తులకు ఉత్సాహవంతంగా ఉంటుంది. ఉద్యోగులకు అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. రాజకీయవేత్తలు పదవులు పొందుతారు. కళాకారులు, రచయితలకు ఆహ్వానాలు అందు తాయి. 1,2 తేదీల్లో వృథా ఖర్చులు. మానసిక ఆందోళన. గణేశాష్టకం పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

విద్యార్థులు, నిరుద్యోగులకు ఆశ్చర్యకరమైన సమాచారం అందుతుంది. వ్యాపారులకు విస్తరణ యత్నాలు సఫలం. ఉద్యోగులు విధుల్లో అవాంతరాలు అధిగమిస్తారు. కళాకారులకు ఊహించని అవకాశాలు రావచ్చు. పారిశ్రామికవేత్తలు, పరిశోధకులకు శుభవార్తలు అందుతాయి. 3,4 తేదీల్లో కుటుంబంలో కొన్ని సమస్యలు. దూరప్రయాణాలు. రాఘవేంద్రస్తుతి మంచిది.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

భూములు, వాహనాలు కొనుగోలు యత్నాలు ముమ్మరం చేస్తారు. ప్రముఖులు పరిచయమవుతారు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. నిరుద్యోగుల ఆశలు ఫలిస్తాయి. వ్యాపారులు సంస్థలను సజావుగా నడిపి లాభాలు అందుకుంటారు. పారిశ్రామికవర్గాలకు ఉత్సాహవంతంగా ఉంటుంది. కళాకారులు, వైద్యులకు అన్ని విధాలా కలిసివచ్చే కాలం. 2,3 తేదీల్లో వృథాఖర్చులు. ఆప్తులతో విభేదాలు. లలితాదేవి స్తుతి పఠించండి.

పదరసం-533



ఆధారాలు

అడ్డం

1. సేతు నిర్మాణంలో సాయపడిన ప్రాణి (3)
3. ముసలితనం (2)
4. ఇంద్రసతి (3)
6. గొప్పతనం, ఉన్నతి (3)
7. కృష్ణుని అష్టభార్యల్లో ఒకరు (2)
8. మాసంలో నాలుగో భాగం (2)
9. జాలి, కనికరం లాంటిది (2)
10. ఇది ఎవరి కోసం ఆగదట (2)
11. మూడు నిలువులో నిప్పు (2)
12. సరే, అట్లాగే (3)
13 దసరానాడు ఈ పిట్టను చూడాలట (2)
14. బంగారు కొండ, మేరువు (3)
16. వాయసం కూత (2)
17. ఊళ్లు మారడం (3)
18. దండ,హారం (2)
19. కుటుంబం (3)
20. కవిత్వం రాసేవాడు (2)
21. బరువు (2)
22. భార్యాభర్తలు (5)
26. మహిళలే.. పర్యాయపదం (4)
28. చిదంబరేశ్వరుడు (4)
29. రోజు (2)
30. గురి తప్పింది (2)

నిలువు

1. పాలు,పెరుగు భద్రపరచే తాడు సాధనం(2)
2. ఒక లోహం (3)
3. పరశురాముడి తండ్రి (4)
4. కనకదుర్గ కొలువుదీరిన కొండ (5)
5. వధూవరుల పాదాలకు పూసేది.. కింద నుంచి (3)
8. తోక (2)
10. ఇది కానివాడు మోక్షగామి కాదట (2)
11. కెరటమే (2)
12. అమావాస్యే...జానపదుల్లో (3)
13. కపోతం (3)
14. సంతోషం, వెన్నెల (2)
15. జగన్మాతకు సరస్వతీ అలంకార నక్షత్రం (2)
16. కొలను, చెరువు (3)
17. అజ్ఞాతవాసంలో భీముడి పేరు 94)
18. మామిడి (2)
19. గౌరవం (4)
20 మూషికవాసం...రంధ్రం (3)
23. వెల్లడం (3)
24. నవ్వు ఇన్ని విధాల చేటా? (3)
25. హరుడిని స్మరిద్దాం (2)
27. మన ప్రధాన ఆహారం పంట (2)

పదరసం - 532 సమాధానాలు

1 అ	2 సా	ధ్యం	■	3 త	టి	■	4 రే	5 వ	తి 6
■	వి	■	7 తే	రు	■	■	8 పు	డ	మి
9 పు	త్రి	10 క	■	11 వా	రు	12 వం	■	■	రం
న్న	■	వి	■	త	■	13 ద	శ	14 మి	■
15 మి	16 డ	త	■	■	17 పె	నం	■	18 ర	19 మ
■	బ్బ	■	20 చి	గు	రు	■	21 ఆ	ప	ద
22 బో	■	23 న	త్త	■	24 గు	25 రు	వు	■	ను
26 జ	ను	లు	■	27 న	■	ణ	■	28 పో	డు
రా	■	29 డు	30 రు	వ	■	31 ము	త్తా	త	■
32 జు	లై	■	33 తై	ల	ము	■	■	34 న	ఖం

హిందూ బంధువులందరికి
విజయదశమి & సంఘ శతాబ్ది
శుభాకాంక్షలు...
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం తన వందేళ్ల తపస్సుతో కోట్లాది సామాజిక సైనికులను తయారు చేసి
భారతమాత పరమవైభవ స్థితికి రాచబాటలు వేసిన శుభవేళ అపూర్వ శతాబ్ది వత్సర శుభాకాంక్షలు
యం.డి.వి. జోగయ్య శర్మ
సీనియర్ న్యాయవాది, కర్నూలు
దక్షిణ మధ్య క్షేత్ర ఆయామ్ ప్రముఖ్, అఖిల భారతీయ అధివక్తా పరిషత్

అందరూ చెడును వదిలి మంచిని గ్రహించి
ప్రతి పనిలో విజయం కలగాలని కోరుకుంటూ...
విజయదశమి & సంఘ శతాబ్ది
శుభాకాంక్షలు
Venu Photo Colour Lab
East Marredpally Secunderabad

MAHAJAN GARMENTS
Multi Brand Mens Wear
Mens Wear | School Uniforms | Hosiery
Aprons | Texttiles | School Shoes | Bags
ONE STOP SOLUTION PROVIDER FOR SCHOOL UNIFORMS
మీకు, మీ కుటుంబ సభ్యులకు
విజయదశమి శుభాకాంక్షలు
WHITE HOUSE
TWILLS
RAMRAJ
VANHEUSEN
JOCKEY
Mafatlal
Plot No. 30, Near Govt. High School, Jyothinagar Colony, Karmanghat, Hyderabad - 500 079. T.S
mahajanuniforms@gmail.com, mahajanuniforms.com, Ph.No: 9731302141, 9441706651

జనరిక్ మందులపై **80%** వరకు గొప్ప తగ్గింపు

\+

డోర్ డెలివరీ **ఉచితం***

ఆన్‌లైన్ ఆర్డర్ చేయండి

WhatsApp - 93905 08903

Tele-Order - 040-48215200

భారత్ వికాస్ జనరిక్ మెడికల్ షాపులు

గత 12 సంవత్సరాలుగా మేము జంటనగరాలలో 14 కు పైగా ఉన్న మా భారత్ వికాస్ జనరిక్ మెడికల్ షాపుల ద్వారా అందిస్తున్న సేవలను షుమారు నెలకు 20,000 మందికి పైగా ప్రజలు వినియోగించుకుంటూ, ప్రతి నెలా కోటి రూపాయల వరకు ఆదా చేసుకుంటున్నారు. మా వద్ద షుగర్, బి.పి., గ్యాస్ ట్రబుల్, గుండె జబ్బు, నరాల బలహీనత, ఎలర్జీ మొదలైన రోగాలకు మరియు కాల్షియం, విటమిన్‌లకు సంబంధించిన షుమారు 600 రకాల జనరిక్ మందులు అందుబాటులో ఉన్నాయి. మేము నాణ్యమైన మందులు మరియు సిప్లా, ఎలంబిక్, ర్యాన్‌బ్యాక్సీ, అబ్బోట్ వంటి ప్రముఖమైన కంపెనీల మందులను మాత్రమే అమ్ముతున్నాము.

Rate Chart of Few Generic Medicines

S.No.	Brand Name	Company Price	Generic Brand Name	Generic Medicine	Prescribed Price	BVP Price
1	Amaryl 2 (10's)	166.64	Glimicut-2mg (10's)	Glimipride 2mg	62	10
2	Rosuvas-10mg (10's)	210	Rosu-HDL (10's)	Rosuvastatin 10mg	185	34
3	Clopitab-75 (10's)	85	Clopizen 75mg (10's)	Clopidogrel 75mg	77.50	18
4	Telma-40 (10's)	96.39	Telmiwock 40mg (10's)	Telmisartan 40mg	72.57	19
5	Shelcal (15's)	131	Sheldeal (15's)	Calcium Carbonate 500mg+D3	90	17
6	Pantop-40mg (10's)	155	Pantosec 40mg (10's)	Pantoprazole 40mg	130.51	26
7	Zincovit (15's)	105	Zincotop (15's)	B Complex with Vitamins	81	47
8	Amlopres-AT (10's)	34.96	Amlip AT (10's)	Amlodipine+Atenolol	72.60	12
9	Augmentin Duo 625 (6's)	126.70	Megamentin 625mg (6's)	Amoxycillin+Potassium Clavulanate	96	71
10	Pregalin-m-75mg (10's)	174	Pregabanyl (10's)	Pregabalin+Mehylcobalamin	130	42
11	Glycomet-gp1 (10's)	100.50	Glymp M1 (10's)	Glimipride+Metformin	96.25	12

* రూ. 500/- ఆపై విలువగల ఆర్డర్‌లకు డోర్ డెలివరీ ఉచితం *

KOTI - 93929 36187 | MOOSAPET - 78936 45599 | PADMARAO NAGAR - 88859 69292 | KPHB ROAD #4 - 93917 99239
MADHURA NAGAR - 93929 36185 | VIVEKANANDA NAGAR COLONY - 93919 07080 | CHANDA NAGAR - 93919 16073
S.R. NAGAR - 93919 04207 | MALKAJGIRI - 040-35490428 | CHIKKADPALLY - 93919 03805 | MUSKIPET - 040-35102572
SANTOSH NAGAR - 72070 57737 | KUKATPALLY - 93914 24994 | SHANTINAGAR - 040-35166998

For any Enquiries & Other Shops Details, Contact Manager: 93905 08904 / 74160 57751

e-mail: agm@bvpgenerics.org, mngr.ops@bvpgenerics.org.

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 49

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు











వెల : ₹.300/- | వెల : ₹.100/- | వెల : ₹.400/- | వెల : ₹.30/- | వెల : ₹.60/-











వెల : ₹.250/- | వెల : ₹.50/- | వెల : ₹.200/- | వెల : ₹.300/- | వెల : ₹.100/-











వెల : ₹.499/- | వెల:₹.499/- | వెల :₹.450/- | వెల : ₹.499/- | వెల : ₹.125/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722.